RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

మంగళవారం 20.02.2024 | సంపుటి : 10 సంచిక : 221 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

తెలంగాణ — Simultaneously Published from Hyderabad & Karimnagar — ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్












అమెరికాలో మరోసారి

## గర్జించిన తుపాకులు

**మిన్నెసోటాలో పోలీసులతో సహా ముగ్గురి కాల్చివేత**

**మిన్నెసోటా(జనంసాక్షి):** అమెరికాలో మరోసారి తుపాకులు గర్జించాయి. గుర్తు తెలియని సాయుధుడొకరు జరిపిన కాల్పుల్లో ఇద్దరు పోలీసు అధికారులు, అగ్నిమాపక సిబ్బంది ఒకరు మృతి చెందారు. మినియాపోలిస్ సబర్బ్ బన్స్‌విల్లెలో

మిగతా 2లో..

## రెండు తెగల మధ్య గొడవ

**పాపువా న్యూ గినియాలో 53 మంది మృతి, పలువురికి గాయాలు**

**పాపువా న్యూ గినియా (జనంసాక్షి):** పాపువా న్యూ గినియాలోని ఉత్తర హైలాండ్స్‌లో గిరిజనుల మధ్య జరిగిన పోరులో దాదాపు 53 మంది మరణించారని స్థానిక పోలీసులు తెలిపారు. అయితే, ఎంగా ప్రావిన్స్‌లో

మిగతా 2లో..

# మూసీని ప్రక్షాళన చేయండి

**శుద్ధి ప్రక్రియ చేపట్టండి**

**నది అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించండి**

**అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం**

**మూసీ ఆధునీకరణ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష**



నానక్‌రామ్‌గూడ హెచ్‌ఎండీఏ కార్యాలయంలో మూసి నదీ ఆధునికీకరణ ప్రాజెక్టుపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్(జనంసాక్షి):** మూసీ నది ప్రక్షాళనను వీలైనంత త్వరగా ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నగరంలోని చారిత్రక కట్టడాలను కలుపుతూ వెళ్లేలా మూ సీ అభివృద్ధికి ప్రణాళిక చేయాలని తెలిపారు. అధికారులు పని విభజన చేసుకొని మూసీ పరీవాహక అభివృద్ధికి చర్యలు వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. నగరంలోని మూసీ నది అభివృద్ధి ప్రక్రియను వీలైనంత త్వరగా ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడి అధికారులను ఆదేశించారు. మూసీలో మురుగు నీటిని ముందుగా శుద్ధి చేయాలని సీఎం సూచించా రు. నగరంలోని చారిత్రక కట్టడాలను కలుపుతూ వెళ్లేలా మూసీ అభివృద్ధికి ప్రణాళిక చేయాలని తెలిపారు. మూసీ ప్రక్షాళన, పరీవా హక అభివృద్ధిపై నానక్‌రాంగూడలోని హెచ్ ఎండీఏ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మూసీ సరిహద్దులు, ఇతర వివరాలతో కూడిన పటాలను అధికా రులు సీఎంకు వివరించారు. అధికారులు పని విభజన చేసుకొని మూసీ పరీవాహక అభివృద్ధికి చర్యలు వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సమీ క్షలో హెచ్‌ఎండీఏ ఉన్నతాధికారులు దానకి శోర్, ఆమ్రపాలి తదితరులు పాల్గొన్నారు. కాగా నగరం మధ్యలోంచి వెళ్లే మూసీ నది సుందరీకరణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. కన్సల్టెంట్ల

మిగతా 2లో..

## మరోసారి ఢిల్లీకి ముఖ్యమంత్రి

**పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై కాంగ్రెస్ అధిష్టానంతో చర్చలు**



**హైదరాబాద్(జనంసాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రుల బృందంతో రెండు రోజులు ఢిల్లీ పర్యటనకు బయల్దేరి వెళ్లారు. సీఎంతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబులు కూడా ఢిల్లీ వెళ్లారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఏఐసీసీ అధికార ప్రతినిధి సుర్జేవాలా కుమారుడి వివాహానికి హాజరు కావడంతో పాటు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ప్రత్యేకంగా సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై కాంగ్రెస్ అధిష్టానంతో

మిగతా 2లో..




## నిరుద్యోగ యువతకు ఖుష్ ఖబర్

**563 పోస్టులతో గ్రూప్ 1 నోటిఫికేషన్ విడుదల**

**2022లో ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేసిన టీఎస్‌పీఎస్సీ**

**హైదరాబాద్(జనంసాక్షి):** నిరుద్యోగులు కోటి ఆశలతో ఎదురుచూస్తున్న గ్రూప్-1పోస్టుల భర్తీకి కొత్త నోటిఫికేషన్ విడుదలైంది. 563 పోస్టులతో టీఎస్‌పీఎస్సీ గ్రూప్-1 నోటిఫికేషన్ జారీచేసింది. అంతకుముందు 2022 ఏప్రిల్ 26 న 503 పోస్టుల భర్తీకి ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేసింది. 2022లో గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల చేసిన టీఎస్‌పీఎస్సీ, ప్రిలిమ్స్ నిర్వహించింది. పేపర్ లీకేజీ కారణంగా ఆ పరీక్షను రద్దు చేసి రెండోసారి ప్రిలిమ్స్ నిర్వహించింది.కానీ పరీక్ష నిర్వహణలో సరైన నియమ నిబంధనలు పాటించలేదని కొందరు అభ్యర్థులు కోర్టుకు వెళ్లగా రెండోసారి పరీక్షను హైకోర్టు రద్దు చేసింది. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో టీఎస్ పీఎస్సీ అప్పీల్ చేసింది. ఈ అప్పీల్‌ని వెనక్కి తీసుకుంటున్నట్టు ఇటీవలే సర్వోన్నత న్యాయస్థానానికి తెలిపింది. ఆ విజ్ఞప్తి మేరకు అప్పీలును వెనక్కి తీసుకునేందుకు సుప్రీంకోర్టు అనుమతి ఇవ్వడంతో గ్రూప్-1

మిగతా 2లో..

## పత్తి కొనుగోళ్లను కొనసాగించాలి

**కాటన్ కార్పొరేషన్‌ను కోరిన మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు**



**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో పత్తి కొనుగోళ్లను కొనసాగించాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్‌ను కోరారు. ఈ వాన కాలంలో తెలంగాణ రాష్ట్రంలో మొత్తము 44.92 లక్షల ఎకరాలలో పత్తి సాగు చేశారని.. 25.02 లక్షల మెట్రిక్

మిగతా 2లో..

## తెలంగాణలో భారీ పెట్టుబడి

**రూ. 6 వేల కోట్లతో రెన్యూసిస్ ముందుకు**

**సోలార్ పీవీ మాడ్యూల్, పీవీ సెల్స్ తయారీ యూనిట్ల ఏర్పాటు**

**రాష్ట్ర ప్రభుత్వంతో అంతర్జాతీయ సంస్థ కీలక ఒప్పందం**




**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో భారీ పెట్టుబడి పెట్టడానికి అంతర్జాతీయ స్థాయి సంస్థ ముందుకొచ్చింది. రూ. 6 వేల కోట్ల వ్యయంతో రాష్ట్రంలో సోలార్ పీవీ మాడ్యూల్, పీవీ సెల్స్ తయా రీ యూనిట్లను నెలకొల్పడానికి దిగ్గజ సంస్థ రెన్యూ సిస్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ రాష్ట్ర ప్రభుత్వంతో సోమవారం ఒప్పందం కుదుర్చుకుంది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలోని ఫ్యాబ్ సిటీలో రాష్ట్ర ఐటీ, పరి శ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ఆ శాఖ కార్యదర్శి జయేశ్ రంజన్ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. కర్నాటక, మహారాష్ట్రలో ఆ సంస్థకు తయారీ యూనిట్లు ఉన్నప్పటికీ అదిపెద్ద తయారీ యూనిట్‌ను హైదరాబాద్‌లో నెలకొల్పాలని ఆ సంస్థ నిర్ణయం సంతోషంగా ఉందన్నారు. పరిశ్రమ ఏర్పాటు చేయడానికి గానూ కావాల్సిన అన్ని సహాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తుందని స్పష్టం చేశారు. ఈ పరిశ్రమ ఏర్పాటు ద్వారా హైద రాబాద్ సోలార్ పరికరాల తయారీకి హబ్‌గా మారుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రానిక్స్ పరికరాల తయారీని ప్రోత్సహిస్తుందని, ఈ రంగంలో మరిన్ని పెట్టుబడులను ఆకర్షిస్తామని తెలిపారు. అందుకోసం సమగ్ర ఇంధన పాలసీని రూపొందిస్తున్నామని ప్రక టించారు. అపోలో మైక్రోసిస్టమ్ సంస్థ యూనిట్ ఏర్పాటుకు భూమి పూజ హైదరాబాద్‌లోని టీఎస్ఐఐసీ ఏరోస్పేస్ పార్కులో అపోలో మైక్రోసిస్టమ్స్ సంస్థ ఏర్పాటు చేస్తున్న వెపన్స్ సిస్టమ్స్ ఇంటిగ్రేషన్ యూనిట్ భూమి పూజ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఈ పరిశ్రమ వల్ల రానున్న మూడేళ్లలో దాదాపు 400 మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు. తెలంగాణలో ఏరోస్పేస్, డిఫెన్స్

మిగతా 10లో..



## అవ్దివ్కా నగరం రష్యా కైవసం

**మరో ఉక్రెయిన్ సిటీని స్వాధీనం చేస్నుకున్న పుతిన్ సేనలు**

**ఇరుదేశాల మధ్య కొనసాగుతున్న యుద్ధం**

**అవ్దివ్కా(జనంసాక్షి):** రష్యా- ఉక్రెయిన్ మధ్య యుద్ధం కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఉక్రెయిన్ నగరమైన అవ్దివ్కాపై మాస్కో పూర్తిగా నియంత్రణ సాధించిందని రష్యా రక్షణ మంత్రి సెర్గీ షోయిగు తెలిపారు. లెఫ్టినెంట్ జనరల్ ఆండ్రీ మోర్ద్విచెవ్ నేతృత్వంలో సైనికులు ఈ విజయాన్ని సాధించారని రక్షణ మంత్రిత్వ శాఖ చెప్పారు. అవ్దివ్కాలో ఉక్రెనియన్ జెండాకు బదులుగా రష్యా జెండాను నిలిపారు. ఇక,

మిగతా 10లో..

## మేడారం జాతరకు సకల సౌకర్యాలు కల్పిస్తాం

**ఎన్ని లక్షల మంది భక్తులు వచ్చినా ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు : మంత్రి పొంగులేటి**



**మేడారం(జనంసాక్షి):** మేడారం జాతరకు సకల సౌకర్యాలు కల్పిస్తామని, ఎన్ని లక్షల మంది భక్తులు వచ్చినా ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు చేపడతామని మంత్రి పొంగులేటి అన్నారు. మేడారం జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది ఉన్నా ఫిర్యాదు చేయవచ్చని మంత్రి సీతక్క తెలిపారు. ఎన్ని లక్షల మంది వచ్చినా సౌకర్యాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. జాతరకు 2 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. సమ్మక్క- సారలమ్మ జాతర ఏర్పాట్లపై మంత్రులు సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మేడారంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. మేడారం జాతర సమీపిస్తుండటంతో సమ్మక్క, సారలమ్మ దర్శనానికి భక్తులు పోటెత్తుతున్నారు. రద్దీ దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ సీతక్క ఏర్పాట్లను పరిశీలించారు. మేడారం జాతరకు ఎన్ని లక్షల మంది వచ్చినా సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. రద్దీ దృష్ట్యా ఎక్కువ బస్సులు ఏర్పాటు చేశామన్నారు. మేడారం జాతరలో పర్యవేక్షణ కోసం ఐఏఎస్, ఐపీఎస్ స్థాయి అధికారులను నియమించినట్లు మంత్రులు పేర్కొన్నారు. ఈ మహాజాతర వివరాలు ఎప్పటికప్పుడు సేకరిస్తూ బడ్జెట్ కేటాయిస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు. ఇంత పెద్ద మొత్తంలో భక్తులు రావడం ఇదే తొలిసారని వెల్లడించారు. రెండు నెలల నుంచి అధికారులు ఇక్కడే ఉండి ఏర్పాట్లు చేశారని పేర్కొన్నారు. భక్తులు

మిగతా 2లో..

## భారత్ అభివృద్ధి గురించి విదేశాల్లో చర్చ

**ఉత్తరప్రదేశ్ పర్యటనలో మోడీ**

**నేడు జమ్మూలో ప్రధాని పర్యటన**

**పలు ప్రాజెక్టులను ప్రారంభించే అవకాశం**



**లక్నో(జనంసాక్షి):** భారత్‌లో జరుగుతున్న అభివృద్ధి గురించి విదేశాల్లో చర్చించుకుంటున్నారని ప్రధాని మోడీ తెలిపారు. ఉత్తర ప్రదేశ్‌లోని లక్నోలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు.. పలు ప్రాజెక్టులను ప్రధాని మోడీ ప్రారంభించారు. అనంతరం ప్రజలనుద్దేశించి మోడీ మాట్లాడారు. ఉత్తరప్రదేశ్‌లో ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయని చెప్పారు. ఒకప్పుడు యూపీ అంటే ఘర్షణలు.. కర్ఫ్యూలే ఉండేవన్నారు. ఇప్పుడు డబుల్ ఇంజన్ సర్కార్ కారణంగా యూపీ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి అనేక కంపెనీలు ముందుకు వస్తున్నాయని.. యూపీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న తనకు ఇంతకు మంచి సంతోషం ఏముంటుంది..?, భారత్‌లో జరుగుతున్న అభివృద్ధిపై విదేశాల్లో కూడా చర్చ జరుగుతోందని

మిగతా 2లో..

# పొడుస్తున్న కొత్త పొత్తులు

## కాంగ్రెస్‌తో కలిసి పొత్తుకు అఖిలేష్ సిద్ధం

**సీట్ల సర్దుబాటు కుదిరితే రాహుల్ వెంట నడుస్తానని వెల్లడి**




**లఖ్‌నవూ(జనంసాక్షి):** సమాజ్‌వాదీ పార్టీ ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు 17 స్థానాలను ఆఫర్ చేసినట్లు ప్రకటించింది. యూపీలో తమ మద్దతు కావాలంటే ఆఫర్‌ను అంగీకరించాలని తెలిపింది తొలుత ఎస్పీ 11 సీటల్నే కేటాయించినా.. కాంగ్రెస్ డి మాండ్‌తో ఆ సంఖ్యను 17కి పెంచిం ది. కాగా.. 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా హస్తం పార్టీ 52 స్థానాలు మాత్రమే గెలుచుకుంది. యూపీలోని అమేఠీ, రాయ్‌బరేలీ స్థానాలు కాంగ్రెస్ కుటుంబానికి కంచుకోటలు. దీంతో ఎస్పీ ఈ రెండు స్థానాలకు దూరంగా ఉంది. అయితే, అమేఠీలో రాహుల్ గాంధీ.. భాజపా నేత స్మృతిఇరానీ చేతిలో ఓటమి పాలైన సంగతి తెలిసిందే.

మిగతా 2లో..

## డీఎంకేతో కమల్‌హాసన్ పొత్తు

**రెండు రోజుల్లో నిర్ణయం ప్రకటిస్తానని వెల్లడి**



**తమిళనాడు(జనంసాక్షి):** లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడులో సరి కొత్త పొత్తు పొడవబోతోంది. అధికార డీఎంకే పార్టీతో కమల్ హాసన్‌కి చెందిన 'మక్కల్ నీది మయ్యం' పొత్తు పెట్టుకోబోతున్నట్లు తెలుస్తోంది. రెండు రోజుల్లో పొత్తుపై ప్రకటన వెలువడుతుం దని సోమవారం కమల్ హాసన్ తెలిపారు. చెన్నై ఎయిర్‌పోర్టులో విలేకరులతో మాట్లాడుతూ.. రెండు రోజుల్లో శుభవార్తతో మిమ్మల్ని కలుస్తానని, పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన పనులు బాగానే జరుగుతున్నాయని, మంచి అవకాశం వస్తుందని, పొత్తుకు సంబంధించి రెండు రోజుల్లో నిర్ణయం ప్రకటిస్తామని తెలిపారు. కమల్ హాసన్ తన అప్

మిగతా 2లో..



## రైతుసంఘాలకు కేంద్రం పలు ప్రతిపాదనలు

**త్వరలో నిర్ణయం తీసుకుంటామన్న రైతునాయకులు**

**రైతుసంఘాలతో నాలుగో దఫా కేంద్రం చర్చలు**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** తమ డిమాండ్ల సాధనకై రైతులు.. ఢిల్లీ చలో పేరిట చేపట్టిన ఆందోళనలు ఉద్రిక్తతలకు దారితీసిన విషయం తెలిసిందే. రైతు సంఘాలతో కేంద్రం జరిపిన చర్చలు మూడుసార్లు విఫలమవ్వగా.. నాలుగో దఫా చర్చలో కేంద్రం రైతుసంఘాలకు కొన్ని ప్రతిపాదనలు పెట్టింది. ఆదివారం రాత్రి 8.15 గంటలకు ప్రారంభమైన ఈ భేటీ.. సోమవారం తెల్లవారుజామున 1 గంట వరకూ కొనసాగింది. ప్రభుత్వం తరపున వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండా, వాణిజ్య మంత్రి పీయూష్ గోయెల్, హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్,

మిగతా 2లో..

# నిరుద్యోగ యువతకు ఖుష్ ఖబర్

**563 పోస్టులతో గ్రూప్ 1 నోటిఫికేషన్ విడుదల**

**2022లో ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేసిన టీఎస్‌పీఎస్సీ**

పాత నోటిఫికేషన్‌ను రద్దు చేస్తున్నట్టు టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది.గ్రూప్-1లో ఇటీవల కొత్తగా 60 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో వాటిని కూడా కలిపి మొత్తం 563 పోస్టులకు కొత్త నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈనెల 23 నుంచి మార్చి 14 వరకు దరఖాస్తులు స్వీకరించనుంది. మే లేదా జూన్‌లో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష, సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో మెయిన్స్ నిర్వహించనుంది. గత నోటిఫికేషన్ రద్దు చేసినందున అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిందేనని టీఎస్?పీఎస్సీ స్పష్టత ఇచ్చింది. గతంలో దరఖాస్తు చేసినా, మళ్లీ చేయాల్సిందేనని తెలిపింది. అయితే గత నోటిఫికేషన్‌లో దరఖాస్తు చేసుకున్న వారికి ఇప్పుడు దరఖాస్తు చేసుకుంటే ఫీజు నుంచి మినహాయింపు ఇస్తామని కమిషన్ ప్రకటించింది.కాగా తెలంగాణలో గ్రూప్-1 ఉద్యోగాల భర్తీ కోసం ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేస్తున్నట్లు టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. ఈ మేరకు సోమవారం వెబ్‌నోట్‌ను విడుదల చేసింది. 2022 ఏప్రిల్‌లో 503 పోస్టులతో గ్రూప్-1 నోటిఫికేషన్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నోటిఫికేషన్‌కు సంబంధించిన పలు సమస్యలపై కమిషన్ చర్చించిందని.. అన్ని పరిస్థితుల్ని పరిగణనలోకి తీసుకున్నాకే ప్రజా ప్రయోజనాల దృష్ట్యా రద్దు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు ఖాఖాఅ కార్యదర్శి డా. నవీన్ నికోలస్ పేర్కొన్నారు.అయితే, పేపర్ లీకేజీ కారణంగా ఒకసారి, నిబంధనలు సరిగా పాటించలేదని ఇంకోసారి గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇటీవల మరో 60 గ్రూప్ -1 పోస్టులకు కొత్త ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. దీంతో గతంలో ఇచ్చిన నోటిఫికేషన్‌ను పూర్తిగా రద్దు చేస్తూ టీఎస్‌పీఎస్సీ నిర్ణయం తీసుకుంది. మొత్తం 563 గ్రూప్ 1 పోస్టులకు త్వరలోనే కొత్త నోటిఫికేషన్ జారీ చేసే అవకాశం ఉంది.

# పొడుస్తున్న కొత్త పొత్తులు

**కాంగ్రెస్‌తో కలిసి కొత్త పొత్తుకు అఖిలేష్ సిద్ధం**

దాంతో ఒక్క రాయ్‌బరేలీని గెలుచుకున్న కాంగ్రెస్.. యూపీలోని 80 ఎంపీ స్థానాలకు గానూ ఒక్క సీటుకే పరిమితమైంది.ఒకవేళ పొత్తు కుదిరినా, ఇతర స్థానాల్లో కాంగ్రెస్ పోటీ చేయలేదని తెలుస్తోంది. ఎస్పీ ఇచ్చిన ఆఫర్‌పై హస్తం పార్టీ స్పందించాల్సి ఉంది. రాహుల్‌గాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'లో ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ పాల్గొనడం ఆ పార్టీ తీసుకునే నిర్ణయంపై ఆధారపడి ఉన్నట్లు తెలుస్తోంది. యాత్రలో అఖిలేశ్ పాల్గొంటారని హస్తం పార్టీ సీనియర్ నాయకుడు జైరాం రమేశ్ ఆశాభావం వ్యక్తంచేశారు.ఇదిలాఉండగా.. కూటమిలో సీట్ల కేటాయింపుపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో పశ్చిమబెంగాల్‌లో టీఎంసీ ఒంటరిగా పోటీ చేస్తానని ప్రకటించింది. దిల్లీలో కాంగ్రెస్‌కు ఆప్ ఒక్క సీటు మాత్రమే ఆఫర్ చేసింది. మరోవైపు జమ్మూకశ్మీర్‌లో ఫరూక్ అబ్దుల్లా.. పంజాబ్‌లో ఆప్ ఒంటరిగానే పోటీ చేస్తామని ఇప్పటికే ప్రకటించారు. కాషాయ పార్టీతో జట్టు కట్టే అవకాశాలున్నట్లు ఆర్ఎల్‌డీ హింట్ ఇచ్చింది

**డీఎంకేతో కమల్ పొత్తు**

కమింగ్ మూవీ 'థగ్ లైఫ్' ప్రిపరేషన్ వర్క్ తర్వాత అమెరికా నుంచి సోమవారం చెన్నై చేరుకున్నారు. గతేడాది సెప్టెంబర్‌లో డీఎంకే నేత, తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్, కమల్ హాసన్ పార్టీలో పొత్తు పెట్టుకుంటామని హింట్ ఇచ్చారు. అయితే, ఎన్నికల సమయంలో పొత్తుపై పార్టీ నేతలు నిర్ణయం తీసుకుంటారని అన్నారు. అదే సమయంలో.. సనాతనధర్మం గురించి మాట్లాడి దేశవ్యాప్తంగా విమర్శలు పాలైన ఉదయనిధి స్టాలిన్ గురించి ఉద్దేశిస్తూ.. చిన్న పిల్లవాడిని(ఉదయనిధి)ని టార్గెట్ చేస్తున్నారని, ఆయనను సమర్థిస్తూ కమల్ మద్దతు తెలిపారు. 2018లో కమల్ హాసన్ 'మక్కల్ నీది మయ్యం'ని స్థాపించారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూశారు. 2022 డిసెంబర్ నెలలో తమిళనాడులో రాహుల్ గాంధీ 'భారత్ జోడో యాత్ర'లో కమల్ హాసన్ కలిసి నడిచారు.

# భారత్ అభివృద్ధి గురించి విదేశాల్లో చర్చ

మోడీ చెప్పుకొచ్చారు. తాను 4-5 రోజుల క్రితం యూఏఈ, ఖతార్‌ను సందర్శించి తిరిగి వచ్చానని.. భారతదేశ అభివృద్ధి గురించి ప్రతి దేశం నమ్మకంగా ఉందన్నారు. ప్రపంచం మొత్తం భారతదేశం మెరుగైన రాబడికి హామీగా ఉందని తెలిపారు.కాగా ప్రధాని నరేంద్ర మోదీ ఫిబ్రవరి 20న జమ్మూకశ్మీర్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఆయన పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ ప్రాజెక్టులన్నింటి ఖర్చు రూ.30,500 కోట్లు. జమ్మూ కాశ్మీర్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా అవతరించిన తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన రెండో పర్యటన ఇది. ప్రధాని ఈ పర్యటనను జాతికి అంకితం చేయనున్నారు. ఈ సమయంలో ప్రధాని మోడీ జమ్మూలో నిర్మించిన ఎయిమ్స్ ను కూడా ప్రారంభించబోతున్నారు. ఈ ఆసుపత్రికి పునాది రాయిని మోడీ 2019 ఫిబ్రవరిలో వేశారు. ఎయిమ్స్ ప్రారంభోత్సవంతో కాశ్మీర్‌తో పాటు లేహ్ లడఖ్, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్ ప్రజలు చికిత్స కోసం అక్కడక్కడ తిరగాల్సిన అవసరం ఉండదు. అంతేకాకుండా 48.1 కి.మీ పొడవైన బనిహాల్-సంగల్దాన్ రైల్వే సెక్షన్‌ను కూడా ప్రధాని మోదీ ప్రారంభించనున్నారు. ఈ రైలు విభాగం కాశ్మీర్‌ను దేశంలోని ఇతర ప్రాంతాలతో కలుపుతూ 272 కి.మీ పొడవైన ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు విభాగంలో ముఖ్యమైన భాగం. రాంబన్ జిల్లా చుట్టుపక్కల గ్రామాల ప్రజలలో ఈ రైల్వే సెక్షన్ పట్ల చాలా ఉత్సాహం ఉంది. దీంతో ప్రతి సీజన్‌లోనూ తక్కువ ఖర్చుతో ఆ ప్రాంత ప్రజలకు నమ్మకమైన రవాణా సౌకర్యం లభిస్తుంది. దేశవ్యాప్తంగా విద్యను ప్రోత్సహించేందుకు పలు విద్యాసంస్థలకు శంకుస్థాపన చేయడమే కాకుండా ఇతర ప్రాంతాల్లో నిర్మించిన సంస్థలను కూడా ఆయన ప్రారంభిస్తారు. ఇందులో దాదాపు రూ.13,375 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులకు ప్రధాని ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేయనున్నారు. దేశంలో మూడు కొత్త ఐఐఎంలు అంటే ఐఐఎం జమ్మూ, ఐఐఎం బోధ్ గయా, ఐఐఎం విశాఖపట్నంలను జమ్మూ నుంచే ప్రారంభించనున్నారు. కేంద్రీయ విద్యాలయానికి సంబంధించి 20 కొత్త భవనాలు, దేశవ్యాప్తంగా 13 కొత్త నవోదయ విద్యాలయ భవనాలను కూడా ఆయన ప్రారంభించనున్నారు. ఇవి కాకుండా, ఇతర సంస్థలు కూడా ప్రారంభించనున్నారు.

# మూసీని ప్రక్షాళన చేయండి



నుంచి ఆసక్తి వ్యక్తీకరణ బిడ్లను సైతం ఆహ్వానించింది. మూసీ సుందరీకరణ నగరం అన్నివైపులా అభివృద్ధికి దోహదం చేస్తుందని విశ్వసిస్తున్నారు. ఇందుకు మూసీ నదీ కారిడార్ వెంట రోడ్ కమ్ మెట్రోరైలు మార్గం నిర్మించాలనేది సర్కారు ఆలోచన. మూసీ నదిలో రోడ్డు, మెట్రో, బోటింగ్ సౌకర్యాలు మెట్రోలో పాతిక కిలోమీటర్ల దాకా భూ మార్గం. ఆహా, వినడానికి ఎంతో బావుందో కదా! అవును నిజమే. హైదరాబాద్ వాసులకు నూతన అనుభూతిని ఇవ్వడానికి కాంగ్రెస్ సర్కారు ఇలాంటి ఆలోచనలే చేస్తోంది. రూ.9 వేల కోట్ల అంచనా వ్యయంతో పనులు చేపట్టనుంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే మూసీ నదిలో ప్రయాణించవచ్చు. హైదరాబాద్ మధ్యలోంచి వెళ్లే మూసీ నది ఆధునీకరణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. కన్సల్టెంట్ల నుంచి ఆసక్తి వ్యక్తీకరణ బిడ్లను సైతం ఆహ్వానించింది. మూసీ ఆధునీకరణతో నగరం నలుమూలలా అభివృద్ధికి దోహదం చేస్తుందని విశ్వసిస్తున్నారు. మూసీ నదిలో రోడ్డు, మెట్రో, బోటింగ్ సౌకర్యాలు మెట్రోలో పాతిక కిలోమీటర్ల దాకా భూ మార్గం. ఆహా, వినడానికి ఎంతో బావుందో కదా! అవును నిజమే. హైదరాబాద్ వాసులకు నూతన అనుభూతిని ఇవ్వడానికి కాంగ్రెస్ సర్కారు ఇలాంటి ఆలోచనలే చేస్తోంది. రూ.9 వేల కోట్ల అంచనా వ్యయంతో పనులు చేపట్టనుంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే మూసీ నదిలో ప్రయాణించవచ్చు. హైదరాబాద్ మధ్యలోంచి వెళ్లే మూసీ నది ఆధునీకరణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. కన్సల్టెంట్ల నుంచి ఆసక్తి వ్యక్తీకరణ బిడ్లను సైతం ఆహ్వానించింది. మూసీ ఆధునీకరణతో నగరం నలుమూలలా అభివృద్ధికి దోహదం చేస్తుందని విశ్వసిస్తున్నారు.మూసీ నదీ కారిడార్ వెంట రోడ్ కమ్ మెట్రోరైలు మార్గం ఏర్పాటుచేయాలనేది సర్కారు ఆలోచన. ఇందులో భాగంగా నది వెంట మెట్రోరైలు నిర్మాణానికి రూ.9వేల కోట్ల వరకు వ్యయమవుతుందని ప్రాథమికంగా మెట్రో రైలు అధికారులు అంచనా వేశారు. 55 కి.మీ. దూరంలో 25 కిలోమీటర్ల వరకు ఎట్ గ్రేడ్(భూ మార్గం)గా వెళ్లేందుకు అవకాశముందని ప్రభుత్వానికి తెలిపారు. అధ్యయనం చేసిన తర్వాతే సాధ్యాసాధ్యాలపై స్పష్టత వస్తుందంటున్నారు. హైదరాబాద్‌లో నార్సింగి వద్ద ఓఆర్ఆర్ నుంచి మొదలు బాపూఘాట్, హైకోర్టు, చాదర్‌ఘాట్, నాగోలు వైపు నుంచి తూర్పు హైదరాబాద్‌లోని ఓఆర్ఆర్ వరకు మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్‌ను ప్రతిపాదిస్తున్నారు. అవుటర్ రింగ్ రోడ్డు ఒకవైపు నుంచి రెండోవైపు రావాలంటే దాదాపు 80 కిలో మీటర్లు ప్రయాణించాల్సి వస్తోంది. అదే పట్టణం లోపలి నుంచి రహదారి ఉంటే రాకపోకల దూరం తగ్గుతుందని కొత్త మార్గాన్ని ప్రతిపాదించారు. మూసీని సుందరీకరించడంతో పాటు రహదారి నిర్మాణం ఉంటుంది. ఈ మేరకు మెట్రో రైలు మార్గం నిర్మించాలనేది సర్కారు ఆలోచన. ఈ మార్గంలో, నాగోల్ తర్వాత కొంత దూరం భూమార్గం మీదుగా మెట్రో తీసుకెళ్లవచ్చు అనే ఆలోచనను హెచ్ఎంఆర్ ప్రభుత్వం ముందుంచింది. ఎత్తుగా ఉన్న చోట ఈ తరహాలో ఏర్పాటు చేయవచ్చు అనే సూచనలు చేసింది. నిర్మాణ వ్యయాన్ని తగ్గించేందుకు అవకాశం ఉన్న మార్గాలను అధ్యయనం చేస్తోంది.మూసీ వెంట రహదారి, మెట్రోతో పాటు నదీ గర్భంలో ఎల్లవేళలా నీరు ఉండేలా చేసి బోటు ప్రయాణం నగరవాసులకు అందుబాటులోకి తీసుకురావాలనే ఆలోచన ఉన్నట్లు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్ ఇటీవల ఒక సమావేశంలో వెల్లడించారు. కృష్ణా, గోదావరి జలాలను జంట జలాశయాలకు తరలించి అక్కడి నుంచి మూసీలోకి నీటిని వదిలి శుభ్రం చేస్తారు. అక్కడక్కడ ఎత్తుపల్లాలు పరిశీలించి అనువైన చోట ఐదు కిలోమీటర్లకు ఒక చెక్‌డ్యామ్ ఏర్పాటుతో ఏడాదంతా నీరుండేలా చూస్తారు. ఇందులో పర్యాటక బోటింగ్‌తో పాటు రవాణాను ప్రోత్సహిస్తారు. ఒక ఒడ్డు నుంచి మరో ఒడ్డుకు బోటులో రాకపోకలు సాగించవచ్చు.

# మరోసారి ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి

చర్చలు జరపనున్నారు. అలాగే నామినేటెడ్ పదవులు, పార్టీలో చేరికలపై చర్చించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే తెలంగాణలో కాంగ్రెస్ లోక్ సభ టిక్కెట్ల కోసం పోటీ పడుతున్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఆశావహుల నుంచి భారీ స్పందన లభించింది. ప్రతి నియోజకవర్గానికి భారీగా పోటీ నెలకొంది. ప్రతి చోట టిక్కెట్ కోసం పోటీ తీవ్రంగా ఉంది. మరోవైపు పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్ నుంచి చాలా మంది బలమైన నేతలు వచ్చారు. వారంతా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయాలన్న యోచనలో ఉన్నారు. దీంతో కాంగ్రెస్ ఎంపీ టికెట్ల కోసం పోటీ మరింత పెరిగింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన ఆసక్తికరంగా మారింది. ఎంపీ అభ్యర్థులపై ఎంపికపై కాంగ్రెస్ అధిష్టానం పెద్దలతో రేవంత్ రెడ్డి చర్చలు జరపనున్నారు. ఈ భేటీలో ఎంపీ అభ్యర్థులపై కొంత వరకు క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.మరోవైపు తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో పదవుల కోసం కూడా పోటీ పెరిగింది. ఎమ్మెల్యే టిక్కెట్ దక్కని కొందరు కీలక నేతలు ఇప్పుడు ఎంపీ టిక్కెట్ రేసులో ఉన్నారు. చాలాకాలం నుంచి పార్టీలో పనిచేస్తున్నా ఎమ్మెల్యే టిక్కెట్ దక్కిని నేతలు నామినేటెడ్ పదవులు ఆశిస్తున్నారు. ఈ అంశాలపైనా ఢిల్లీ పెద్దలతో సీఎం రేవంత్ రెడ్డి చర్చిస్తారని తెలుస్తోంది.

**దిల్లీలో ప్రభుత్వానికి అధికారం లేకుండా చేస్తున్నారు**

**రాజ్యాంగ సంక్షోభం తలెత్తింది:అరవింద్ కేజ్రీవాల్**

**దిల్లీ(జనంసాక్షి):** దేశ రాజధానిలో తీవ్రమైన రాజ్యాంగ సంక్షోభం తలెత్తిందని దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సోమవారం అన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ ఇక్కడి ప్రభుత్వానికి పూర్తిస్థాయి అధికారం లేకుండా పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్రంపై అధికారాన్ని కేంద్ర ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకుందని విమర్శించారు. కాని తమ ప్రభుత్వం తన పనులను ఇతర పార్టీలు చేయాలని ఎప్పటికీ కోరుకోదని వ్యాఖ్యానించారు.నీటి బిల్లులను సరిచేసే వన్‌టైమ్ సెటిల్‌మెంట్ పథకాన్ని కొందరు అధికారులు అడ్డుకుంటున్నారని కేజ్రీవాల్ అన్నారు. భాజపా నుంచి వస్తున్న ఒత్తిడులు, బెదిరింపుల వల్లే వారీవిధంగా ప్రవర్తిస్తున్నారని ముఖ్యమంత్రి ఆరోపించారు. ఈ పథకం క్లియరెన్స్ కోసం అధికారులను ఆదేశించాలని లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా(ఎఐ ూజీలీవనిజీ)కు విజ్ఞప్తి చేశారు. వన్‌టైమ్ సెటిల్‌మెంట్ పథకం వల్ల 10.5 లక్షల కుటుంబాలు ప్రయోజనం పొందుతాయని ఆయన వివరించారు.

# పత్తి కొనుగోళ్ళను కొనసాగించాలి

**కాటన్ కార్పొరేషన్‌ను కోరిన మంత్రి తుమ్మల**

టన్నుల దిగుబడి రాగలదని అంచనా వేసినట్టు చెప్పారు. తదనుగుణంగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో 285 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 8569.13 కోట్లు వెచ్చించి.. 12.31 లక్షల మెట్రిక్ టన్నుల పత్తిని దాదాపు 5,36,292 రైతుల వద్ద నుండి సేకరించినట్లు తెలిపారు. ప్రైవేట్ ట్రేడర్స్ ద్వారా మరో 4.97 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించారన్నారు.అయితే ఇంకా కొన్ని జిల్లాలలో పత్తి మూడవసారి ఏరివేత దశలో ఉండగా.. కొన్ని ప్రాంతాలలో రైతుల వద్ద మొదట మరియు రెండవసారి తీసిన పత్తి మొత్తం కలిపి దాదాపు 71 లక్షల క్వింటాల వరకు ఉంటుందని అంచనా వేశారు. గత 15 రోజులుగా ప్రపంచ మార్కెట్లో కూడ పత్తికి డిమాండ్ పెరిగిన సందర్భాన్ని గుర్తు చేస్తూ.. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కూడా కొనుగోళ్లను నిరాటంకంగా మరియు వేగవంతముగా కొనసాగించాలని మంత్రి కోరారు. సీసీఐ సందర్భములో కొనుగోళ్ల నుంచి తప్పుకుంటే మార్కెట్ లో ధరలు తగ్గే ప్రమాదము ఉందని.. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి మరియు పత్తి రైతులకు ఆహ్వానించదగ్గ పరిణామం కాదని తెలిపారు. ఒకవేళ ఒకటి రెండు సందర్భాలలో పత్తి నాణ్యత ప్రమాణాలకు తగట్టుగా రాని ఎడల సీసీఐ ప్రమాణాల ప్రకారం ధరలు నిర్ణయించి కొనుగోలు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున విజ్ఞప్తి చేశారు.

## రెండు తెగల మధ్య గొడవ

రెండు తెగల మధ్య జరిగిన ఆకస్మిక దాడిలో పురుషులు మరణించినట్లు ఆస్ట్రేలియన్ స్టేట్ బ్రాడ్‌కాస్టర్ తెలిపింది. అయితే, పాపువా న్యూ గినియాలోని అన్ని హైలాండ్స్‌లో జరిగిన దాడిలో ఇదే అతి దారుణమైన ఘటన అని దేశ పోలీసు దళంలో సీనియర్ అధికారి జార్జ్ కాకాస్ చెప్పారు. అయితే, పసిఫిక్ దేశం వందలాది తెగలకు నిలయంగా కొలువై ఉంది.. వీరిలో చాలా మంది ఇప్పటికీ మారుమూల భూభాగంలో నివసిస్తున్నారు. ఇక, గత సంవత్సరం ఎంగా ప్రావిన్స్‌లో 60 మందిని చంపిన ఘర్షణలకు కారణమైన అదే తెగలకు చెందిన తాజా హింసలో పాల్గొన్నారని సమాచారం.ఇక, పాపువా న్యూ గినియా నుంచి వచ్చిన వార్తలు తీవ్రంగా కలవరపెడుతున్నాయి అని ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆంథోనీ అల్బనీస్ ఇవాళ ఒక రేడియో ఇంటర్వ్యూలో అన్నారు. ముఖ్యంగా పోలీసు అధికారులకు శిక్షణ ఇవ్వడంతో పాటు పాపువా న్యూ గినియాలో భద్రత కోసం మేము గణనీయమైన సహాయాన్ని అందిస్తున్నాము అని ఆయన చెప్పుకొచ్చారు.


## అమెరికాలో మరోసారి గర్జించిన తుపాకులు

మిన్నెసోటాలో పోలీసులతో సహా ముగ్గురి కాల్చివేత ఈ ఘటన చోటు చేసుకుంది.షూటర్ కూడా చనిపోయినట్టు అనుమానిస్తున్నారు. ఓ కుటుంబం ప్రమాదంలో చిక్కుకుందని, కుటుంబసభ్యులను దుండగుడు నిర్బంధించాడనే ఫోన్ కాల్ రావడంతో పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకున్నారు. ఆ ఇంట్లో 2-15 ఏళ్ల వయసున్న ఏడుగురు పిల్లలు ఉన్నారని వారు తెలిపారు. లొంగిపోవాలని అధికారులు చెబుతున్నా.. తొలుత దుండగుడే కాల్పులకు తెగబడ్డాడు. దీంతో ఇద్దరు పోలీసు అధికారులు, అగ్నిమాపక సిబ్బంది ఒకరు మరణించారు. మరొక అధికారి గాయపడ్డాడు. దుండగుడి వద్ద పలు ఆయుధాలు, పెద్ద ఎత్తున మందుగుండు సామగ్రి ఉన్నట్టు దర్యాప్తు అధికారులు వెల్లడించారు.

# 'గృహజ్యోతి'కి సిద్ధమవుతున్న మార్గదర్శకాలు

**అర్హులను తేల్చేపనిలో అధికారులు**

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక.. ఇచ్చిన ఆరు హామీలను నెరవేరుస్తామని చెప్పిన రేవంత్ సర్కార్.. చెప్పిన మాట ప్రకారం ఒక్కోహామీని అమలు చేస్తూ వస్తోంది. ఇటీవలే మరో రెండు పథకాల అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలుపగా.. వాటి అమలుకు కార్యాచరణ సిద్ధమవుతోంది. అందులో గృహజ్యోతి అమలుకు మార్గదర్శకాలు సిద్ధమయ్యాయి. 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ పథకం అమలుకు ముహూర్తం ఖరారైంది. అయితే.. నెలకు 200 యూనిట్లకు మించి విద్యుత్ వాడినవారికి ఈ పథకం వర్తించదు. ఇప్పటికి ఈ పథకం కోసం కోటి 9 లక్షల, 1255 దరఖాస్తులు రాగా.. వాటిలో 64 లక్షల 57 వేల 891 మంది తెల్లరేషన్ కార్డుదారులు ఉన్నారు. గృహజ్యోతి అమలుకు ఏటా.. రూ.4,164.29 కోట్ల ఖర్చు ఉంటుందని రాష్ట్ర ఇంధనశాఖ అంచనా వేసింది. అలాగే పథకానికి ఎవరెవరు అర్హులవుతారో తేల్చే అంశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు.మార్చి 1వ తేదీ నుంచి గృహజ్యోతి పథకం అమల్లోకి రానుండగా.. 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ సరఫరా పథకం అమలు విషయంలో కొన్ని షరతులు వర్తిస్తాయి. గత ఆర్థిక సంవత్సరం



2022-23 నెలకు సగటున వాడిన విద్యుత్ కు అదనంగా 10 శాతం విద్యుత్ ను మాత్రమే గృహజ్యోతి పథకం కింద ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయనుంది. 2022-23లో నెలకు సగటున 200 యూనిట్లకు మించి విద్యుత్ ను వాడినట్లైతే ఈ పథకం వర్తించదు. లబ్ధిదారుడి రేషన్ కార్డు ఆధార్ తో అనుసంధానమై ఉండాలి. విద్యుత్ బిల్లుల బకాయిలు ఉండకూడదు. నెలకు 101 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ ను పొందుతున్న ఎస్సీ, ఎస్టీలకు కూడా గృహజ్యోతి వర్తిస్తుంది. 64,57,891 తెల్లరేషన్ కార్డుదారుల్లో.. 34 లక్షల 59 వేల 585 మంది దరఖాస్తుదారులు మాత్రమే గృహ విద్యుత్ కనెక్షన్ ను కలిగి ఉంటారు.

# మేడారం జాతరకు సకల సౌకర్యాలు



క్రమశిక్షణతో రావాలని సూచించారు. వీఐపీలు వాహనాలు ములుగులోనే ఉంచి బస్సుల్లో మేడారానికి రావాలని మంత్రి సీతక్క సూచించారు. భక్తులకు ఇబ్బంది ఉంటే ఫిర్యాదు చేయాలని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాతర విజయవంతానికి సహకరిస్తున్న అందరికి ధన్యవాదాలు తెలిపారు. జాతర కోసం ఖర్చుపెట్టిన ప్రతీ రూపాయి ప్రజల ముందుంచుతామని స్పష్టం చేశారు. తల్లుల చరిత్రను శిలాశాసనం చేసి ఇక్కడ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. మేడారం జాతరకు ఎన్ని లక్షల మంది వచ్చినా సౌకర్యాలు కల్పిస్తాం. ఈ జాతరకు ఎక్కువ బస్సులు ఏర్పాటు చేశాం. ఇప్పటివరకు 17 కోట్ల మంది మహిళలు జీరో టికెట్‌తో బస్సుల్లో ప్రయాణించారు. అదనంగా బస్సులు ఏర్పాటు చేశాం. ఎక్కువ మంది పారిశుద్ధ్య కార్మికులను మేడారంలో ఉంచాం.సమ్మక్క - సారలమ్మ జాతరలో పర్యవేక్షణ కోసం ఐఏఎస్, ఐపీఎస్ స్థాయి అధికారులను నియమించాం. జాతరకు 2 కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నాం. నాలుగు రోజుల్లో 2 కోట్ల మంది భక్తులు మేడారం జాతరకు వస్తారని దీనికి తగిన విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

**ఇందిరమ్మ రాజ్యం మీద బంజారాలకు అత్యంత నమ్మకం, విశ్వాసం : మంత్రి పొంగులేటి**

గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా బంజారాలు కాంగ్రెస్ పక్షాన నిలబడ్డారని, ఇందిరమ్మ రాజ్యం మీద బంజారాలకు నమ్మకం, విశ్వాసం ఉందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండల కేంద్రంలోని బంజారా భవన్ స్థలంలో నిర్వహించిన సంత్ సేవాలాల్ 285వ జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొనడంతో గిరిజనులు, కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండల కేంద్రంలోని బంజారా భవన్ స్థలంలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహరాజ్ 285వ జయంతి ఉత్సవాల్లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఆయనకు గిరిజనులు, కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ హింస, మద్యపానం లాంటి వాటికి దూరంగా ఉండాలని సంత్ సేవాలాల్ సూచించారన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా బంజారాలు కాంగ్రెస్ పక్షాన నిలబడ్డారని, ఇందిరమ్మ రాజ్యం మీద బంజారాలకు నమ్మకం, విశ్వాసం ఉందన్నారు. సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 15న సెలవు ఇచ్చిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి, ఇందిరమ్మ రాజ్యానికి, బంజారాలకు ఉన్న బంధం పెవికల్ లాంటిదని అన్నారు.

# రైతుసంఘాలకు కేంద్రం పలు ప్రతిపాదనలు

పంజాబ్ సీఎం భగవంత్ మాన్ రైతు నేతలతో చర్చలు జరిపారు. సమావేశం అనంతరం.. మంత్రి పీయూష్ గోయెల్ మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. రైతు సంఘాలతో రైతుల డిమాండ్లపై చర్చించామని, రైతులతో ఒప్పందం చేసుకున్న అనంతరం ఐదేళ్లపాటు పప్పుధాన్యాలు, మొక్కజొన్న, పత్తి పంటలను ప్రభుత్వ ఏజెన్సీలు కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తాయని తమ బృందం రైతు సంఘాలకు ప్రతిపాదించినట్లు తెలిపారు. ముఖ్యంగా కందులు, మినుములు, మైసూర్ పప్పు, మొక్కజొన్న పండించే సాగుదారులతో ఎన్సీసీఎఫ్, ఎన్ఏఎఫ్ఈడీ వంటి సహకార సంఘాలు ఒప్పందాలు చేసుకుంటాయని, కొనుగోలు చేసేటపుడు వాటి పరిమాణంపై ఎలాంటి పరిమితి ఉండదని పేర్కొన్నారు. అందుకోసం ప్రత్యేకం గా ఒక పోర్టల్ ను కూడా ప్రారంభిస్తామని మంత్రి పీ యూష్ గోయల్ వెల్లడించారు.రైతు సంఘాలకు తాము చేసిన ప్రతిపాదనలతో పంజాబ్ లో రైతుల వ్యవసా యానికి రక్షణ ఉంటుందన్నారు. అలాగే భూగర్భజలాలు మెరుగయ్యి.. సాగు భూములు నిస్సారంగా మారకుండా ఉంటాయన్నారు. మరోవైపు ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలపై రైతు నేత శర్వాన్ సింగ్ పంథేర్ స్పందించారు. ప్రభుత్వ ప్రతిపాదనల గురించి సోమ, మంగళవారాల్లో తాము తమ సంఘాలతో చర్చించి, నిపుణుల అభిప్రాయాలు కూడా తీసుకుని ఒక నిర్ణ యానికి వస్తామని వివరించారు. అయితే రైతు రుణ మాఫీ వంటి డిమాండ్లు ఇంకా అపరిష్కృతంగానే ఉన్నాయని, దానిపై రెండ్రోజుల్లో స్పష్టత వస్తుందని తెలిపారు. ప్రస్తుతానికి ఢిల్లీ చలో కార్యక్రమానికి తాత్కాలికంగా బ్రేక్ ఇచ్చినట్లు తెలిపారు. మరోవైపు నిరసనలో పాల్గొన్న వృద్ధ రైతు గుండెపోటుతో మరణించాడు. పంజాబ్-హర్యానా సరిహద్దు ప్రాంత మైన శంభులో ఘటన జరిగింది. కనీస మద్దతు ధరతోపాటు పలు డిమాండ్ల సాధన కోసం రైతులు మరోసారి పెద్ద ఎత్తున నిరసన తెలపడానికి ఢిల్లీ బాటపట్టారు. అయితే హర్యానాలోని శంభు సరిహద్దు వద్ద పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ నేప థ్యంలో రైతులు అక్కడ పెద్ద సంఖ్యలో మోహరిం చారు. శుక్రవారం ఉద యం 78 ఏళ్ల రైతుకు గుం డెపోటు వచ్చింది. దీంతో తెల్లవారుజామున 4 గంటలకు రాజ్‌పురాలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పాటియాలాలోని ప్రభుత్వ రాజింద్ర ఆసుపత్రికి అతడ్ని రిఫర్ చేశారు. అక్కడకు తరలించి అత్యవసర విభాగంలో చికిత్స అందిస్తుండగా ఆ వృద్ధ రైతు మరణించాడు. మృతుడ్ని పంజాబ్‌లోని గురుదాస్‌పూర్ జిల్లాకు చెందిన జ్ఞాన్ సింగ్‌గా గుర్తించారు. తొలి విడత నిరసనలో కూడా పలువురు రైతులు చనిపోయారు. మరోవైపు చండీగఢ్‌లో రైతు సంఘాల నేతలతో కేంద్ర మంత్రులు జరిపిన చర్చలు అసంపూర్తిగా ముగిశాయి. ఇప్పటి వరకు మూడు దఫాలుగా చర్చలు జరిపినా ఫలితం లేకపోయింది. హర్యానా ప్రభుత్వం, పోలీసుల చర్యలపై రైతు సంఘాల నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎంఎస్‌పీకి చట్టపరంగా హామీ, ఇతర డిమాండ్లపై చర్చించారు.


**తెలంగాణ ప్రభుత్వము**

**అటవీశాఖ-హనుమకొండ జిల్లా**

**టెండరు మరియు వేలం ప్రకటన**

ఆర్.సి.నెం.3003/2022/ఎస్-3 తేది: ... 02.2024

**"ఏది ఎక్కడ ఎలా ఉందో అదే విధంగా"** ప్రతిపదికన సంపూర్ణంగా స్వాధీనం చేసుకున్న(26) వాహనముల యొక్క విక్రయం కొరకు బిడ్డర్ల నుంచి సీల్డ్ టెండర్లు ఆహ్వానించడమైనది. పైన తెలిపిన(26)వాహనముల మరియు వాటి యొక్క ఇనుప తుక్కు యొక్క విక్రయం కొరకు, ఎస్‌బీఐ శాఖ, హన్మకొండ వద్ద చెల్లుబాటు అయ్యే విధంగా డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్, హనుమకొండ & జనగాం పేరున డీడీ ద్వారా రూ.590 చెల్లింపుపై తేది: 26.02.2024 సా॥ 4గం॥ల వరకు అన్ని పనిదినములలో జిల్లా అటవీ అధికారి, హనుమకొండ & జనగాం జిల్లా గారి కార్యాలయం నుండి టెండరు ఫారాలు, ఇతర వివరాలు, నిబంధనలు మరియు షరతులు పొందవచ్చును.టెండరు ఫారాలు పొందుటకు ఆఖరు తేది: 26.02.2024 సా॥ 4గం॥లకు. సీల్డ్ టెండరు ఫారం స్వీకరణకు ఆఖరు తేది:28.02.2024 మ॥ 1 గం॥లకు. సీల్డ్ టెండరు తెరవబడే తేది: 29.02.2024 సా॥ 3గం॥లకు.


**సం/- జిల్లా అటవీ శాఖాధికారి హనుమకొండ & జనగాం**

DIPR No.2763-DP/CL/ADVT/1/2023-24

# సమ్మక్క జాతర ఏర్పాట్లు అద్భుతం

- వ్యాపారులను వేధించే కాంట్రాక్ట్ దారుల టెండరు రద్దు చేయండి
- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





**రామగుండం, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** అంతర్గం మండలంలోని లోని గోలివాడతోపాటు నియోజకవర్గంలో జరిగే ప్రతి సమ్మక్క. సరళమ్మ జాతరలలో ఏర్పాట్లు అద్భుతంగా ఉన్నాయని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మఖాన్ సింఘ్ అన్నారు. సోమవారం మండలంలోని గోలివాడలోని సమ్మక్క, సారలమ్మ జాతరను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. జాతర కమిటీ సభ్యులను, ఇతర అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జాతరలో కొందరు వ్యాపారులు తైబజారులో అధికరేట్లు పెట్టి చిరు వ్యాపారులను వేధింపులకు గురి చేస్తున్నట్లు తెలిసిందని. వ్యాపారులను వేధించే వారి టెండరు రద్దు చేయాలని అధికారులకు సూచించారు. చిరు వ్యాపారులకు పూర్తి సహకారం అందించాలని అన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలని పోలీస్ అధికారును ఎమ్మెల్యే అదేశించారు.కని వినీ ఎరగని రీతిలో ప్రణాళిక బద్దంగా ఏర్పాట్లు ఉన్నాయని. దీనికి సహరిస్తున్న ఎ న్టీపీసీ అధికారులకు. కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నాన్నరు. గోలివాడ సమ్మక్క జాతర సమీపంలో భవిష్యత్తులో పర్యాటక ప్రాంతం చేస్తానని తెలిపారు. భవిష్యత్తులో జరిగిబోయే అభివృద్ధి లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ చైర్మన్ పెంద్రు హనుమాన్ రెడ్డి.వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మి మహేందర్ రెడ్డి ఈ ఓ రాజకుమార్. ఆవుల గోపాల్ యాదవ్. కోలా రామ్మూర్తి గౌడ్. తహసీల్దార్ రామ్మోహన్ రావు తదితరులు ఉన్నారు.

### ప్రభుత్వ ఆసుపత్రిలో రూ. 16.73 కోట్లతో క్రిటికల్ కేర్ భవనానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

**గోదావరిఖని, ఫిబ్రవరి 19, (జనం సాక్షి):** పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి లో క్రిటికల్ కేర్ భవనానికి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ సోమవారం శంకుస్థాపన చేసారు. గోదావరిఖని సింగరేణి మెడికల్ కాలేజీకి అనుసంధానంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో 16. కోట్ల 20 లక్షల తో క్రిటికల్ కేర్ భవనానికి శంకుస్థాపన. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ సామాన్యుడికి మెరుగైన వైద్యం అందించాలని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అన్నారు. రానున్న రోజుల్లో సింగరేణి, రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో మరో 50 పడకలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అంతే కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో రాష్ట్రంలోనే రామగుండానికి మంచి పేరు వచ్చేలా చేస్తామని అన్నారు, ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్,నాయకులు, కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖకు డెంగ్యూ జ్వరం



**హైదరాబాద్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో పాల్గొంటున్న సమయంలో జ్వరం బారిన పడి, తన మంత్రిత్వశాఖల పరిధిలోని కార్యక్రమాలను ఇంటి నుంచే పర్యవేక్షిస్తూ వస్తున్నారు. ఐదు రోజులుగా జ్వరం తగ్గకపోవడంతో వైద్యులు పలు వైద్య పరీక్షలు చేసి డెంగ్యూ పాజిటివ్ గా నిర్ధారించారు. ప్రస్తుతం హైదరాబాద్ లోని తన నివాసంలో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స తీసుకుంటూ రోజువారి కార్యక్రమాలను మంత్రి పర్యవేక్షిస్తున్నారు. మేడారం జాతర పనుల పురోగతిని, ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకుంటూ అవసరమైన సూచనలు చేస్తున్నారు. మరో రెండు మూడు రోజుల్లో కోలుకొని, పునరుత్తేజంతో మేడారం సమ్మక్క సారక్క జాతరలో మంత్రి పాల్గొననున్నారు.

## మామునూర్ కృషి విజ్ఞాన కేంద్రం సందర్శన

**వరంగల్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** మామునూరులోని కృషి విజ్ఞాన కేంద్రాన్ని ఎస్ఆర్ యూనివర్సిటీ అనుబంధ వ్యవసాయ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు సోమవారం సందర్శించారు. కెవికె ప్రధాన శాస్త్రవేత్త మరియు అధిపతి డాక్టర్ రాజన్న విద్యార్థులకు కెవికె ఆవశ్యకత, ప్రధాన కార్యకలాపాలు, కృషి విజ్ఞాన కేంద్రం మామునూర్ వరంగల్‌లో ఉన్న ప్రదర్శన క్షేత్రాలను గురించి వివరించారు. ఆ తర్వాత డాక్టర్ సాయికిరణ్, డాక్టర్ శశాంక్ వివిధ పశుగ్రాసాలు సూపర్ నేపియర్, రెడ్ నేపియర్, ఏపీ బీఎన్ 1, స్వీట్ పొటాటో, హెడ్జ్ లూసర్న్, అజోల్లా మదర్ యూనిట్, పెరటికోళ్ల పెంపకం, పశువుల పెంపకం గురించి వివరించారు. వర్మీకంపోస్టు ఎరువు తయారీ విధానం, వినియోగ పద్దతుల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవికె ప్రధాన శాస్త్రవేత్త మరియు ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ రాజన్న, డాక్టర్ శశాంక్, డాక్టర్ సాయికిరణ్, ఎస్ఆర్ డీమ్డ్ యూనివర్సిటీ అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్యామ్ బాబు, దివ్య, శ్రావ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి మతోన్మాద, ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ప్రజాఉద్యమాలు ఉధృతం చేయాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్



**పాలకుర్తి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతోన్మాదం ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు ఉధృతం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి అబ్బాస్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజులు అన్నారు. ఆదివారం మండలంలోని గూడూరు గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ జ్యోతి (సంఘం) సోమయ్య సంస్కరణ సభ నిర్వహించారు. సంస్కరణ సభకు సిపిఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అధ్యక్షత వహించగా వారు పాల్గొని మాట్లాడుతూ కమ్యూనిస్టు (సిపిఎం) లో జ్యోతి సోమయ్య రైతాంగం కార్మికులు అట్టడుగు వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పనిచేసిన నాయకులని, రాజకీయాల్లో వివిధ మార్పులు వచ్చిన నచ్చిన సిద్ధాంతం కోసం వారు మరణించేంత వరకు పని చేసిన వ్యక్తి అని అన్నారు. ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల జీవితాల్లో మార్పు కోసం సోమయ్య పని చేశారని వారి పోరాట స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా వారి కుటుంబానికి సిపిఎం పార్టీ నుండి సానుభూతిని తెలిపారు. భూమికోసం భుక్తి కోసం. పీడిత ప్రజల విముక్తి కోసం ఎర్రజెండా నేతృత్వంలో తెలంగాణ రైతాంగ సాయుధపోరాట కాలం నుండి నేటి వరకు గ్రామాల్లో ప్రజలు పడుతున్న అనేక సమస్యల పైన స్పందించి, పోరాడే పార్టీ సిపిఎం మనీ. రైతాంగ సాయుధ పోరాటానికి నాంది పలికిన గడ్డ పాలకుర్తి ప్రాంతమని వారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు నల్లధనం బయటికి తీసి ప్రతి ఒక్కరి అకౌంట్లో 15 లక్షలు వేస్తామన్న మాటలు నీటి మూట లాగానే మిగిలాయని. ధరల పెరుగుదలను అరికట్టాలని, ఆహార వస్తువుల నిత్యవసర సరుకుల ధరలపై జివిస్టిని ఉపసంహ రించుకోవాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో రైతులు చేస్తున్న ఉద్యమంపై దౌర్జన్యం ఆపాలని హెచ్చరించారు. కేంద్ర బిజెపి కార్పొరేట్, మతోన్మాద విధానాలపై ప్రజలు తిరగబడతారని ధ్వజమెత్తారు. బిజెపి ప్రజానుకూల విధానాలు అనుసరించాలని ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల న్నింటినీ నెరవేర్చాలని లేనియెడల ప్రజలు సరైన సమయంలో తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, ఎండి షబానా, మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరి మదర్, మేడ్చల్ జిల్లా కార్యదర్శి జ్యోతి ఉపేందర్, బెల్లి సంపత్ ,గుండెబోయిన రాజు, నక్క యాకయ్య, వడ్లకొండ సుధాకర్, ముక్కెర రాజు, పనికిరా రాజు, పనికిరా భాస్కర్, ఎల్లయ్య ,తోటరాజు, తదితరులు పాల్గొన్నారు

## ఒకేసారి నాలుగు ఉద్యోగాలు సాధించిన రమేష్



**రాయపర్తి,ఫిబ్రవరి 19(జనం సాక్షి):** రాయపర్తి మండలం సన్నూరు గ్రామానికి చెందిన భూక్య రమేష్ ఒకేసారి నాలుగు ఉద్యోగాలకు అర్హత సాధించాడు.ప్రస్తుతం హన్మకొండలోని వికాస్ నగర్ లో ఉంటున్న ఆయన లైబ్రరీ సైన్స్ కోర్స్ పూర్తి చేశాడు.గత ఏడాది గురుకుల ఉద్యోగ అర్హత పరీక్ష రాసాడు.ఇటీవల విడుదల అయిన రిజల్ట్స్ లో డిగ్రీ,జూనియర్ కళాశాల,పాఠశాల లతో పాటు జనరల్ జూనియర్ కళాశాలలో లైబ్రరీ సైన్స్ ఉద్యోగం సాధించాడు.ఒకేసారి నాలుగు ఉద్యోగాలకు అర్హత సాధించడం ఎనలేని ఆనందాన్ని మిగిల్చిందని సంతోషం వ్యక్తం చేస్తున్నాడు. కష్టపడి ప్రయత్నం చేస్తే ఏదైనా సాధించవచ్చు అనే దానికి నిదర్శనంగా నిలిచిన ఆయనను పలువురు అభినందిస్తున్నారు.

## ఇసుక రీచ్ నిలిపి వేయాలని ఆందోళన



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 19, (జనంసాక్షి) :** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం ఖర్జీ గ్రామంలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ నిలిపి వేయాలని సోమవారం ఖర్జీ, జంగాల్ పేట గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ఇసుక రీచ్ వల్ల తమ గ్రామంలో భూగర్భ జలాలు తగ్గిపోయి నీటి ఎద్దడి ఎదురయ్యే పరిస్థితులు నెలకొన్నాయని ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్నారు. తమ గ్రామం నుంచి ఒక్క ఇసుక ట్రాక్టర్ కూడా కదలనివ్వబోమని భీష్మించుకు కూర్చున్నారు. విషయం తెలుసుకున్న బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలొద్దీన్, ఎస్సై శ్యామ్ పటేల్ సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్థులను సముదాయించారు. జిల్లా ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు ఇసుక రీచ్ ఏర్పడిందని, అడ్డుకోవడం సరికాదని, ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారమే ఇసుక రీచ్ ఏర్పడిందని, మీ సమస్య ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకోవాలని సూచించడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.

## జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు వెళ్లిన సిఓఈ విద్యార్థి

- అభినందించిన సంక్షేమ గురుకులాల స్పోర్ట్స్ ఆఫీసర్ రాంలక్ష్మణ్, ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 19, (జనంసాక్షి) :** జాతీయస్థాయి సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జూనియర్ మీట్ కు తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ (సిఓఈ), బెల్లంపల్లి విద్యార్థి జంగంపల్లి ప్రణయ్ చరణ్ (10వ తరగతి) సోమవారం తెలంగాణ రాష్ట్ర జట్టుతో కలిసి వెళ్ళినట్లు ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు. పాట్నా (బీహార్) లో ఈనెల 21నుండి 23వరకు జరగనున్న జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో పాల్గొననున్న తెలంగాణ జట్టులో ప్రణయ్ ఆడనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాలలో ప్రణయ్ ను తల్లిదండ్రులు వెంకటమ్మ – రాజేందర్ల సమక్షంలో పుష్పగుచ్ఛాలతో ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు అభినందించారు. అదేవిధంగా సంక్షేమ గురుకులాల స్పోర్ట్స్ ఆఫీసర్ రాంలక్ష్మణ్, సంక్షేమ గురుకులాల రీజినల్ సమన్వయాధికారి (ఆర్సీఓ) కొప్పుల స్వరూపరాణి ఫోన్ ద్వారా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అల్లురి వామన్, నడిగొట్టి రాకేష్ కుమార్, సాఫ్ట్ బాల్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోట పోచన్న, బి కిరణ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ బి వేణుగోపాల్, జెవిపి పొన్నం శ్రీనివాస్, ఉపాధ్యాయులు షిండే దత్తప్రసాద్, కొక్కుల రాజేశ్వర్, కోట్రంగి గణపతి, శ్యాంసుందర్ రాజు, వరమని పరమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఫేక్ ప్రచారాలు నమ్మొద్దు!

**సింగరేణి సీఎండీ బలరాం**

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)

సింగరేణిలో మూడేండ్ల కాంట్రాక్టు ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ విడుదలైనట్లు ఒక ఫేక్ నోటిఫికేషన్ సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతోందని, అదంతా ఫేక్ అని సింగరేణి సీఎండీ బలరాం తెలిపారు. ఇలాంటివి కార్మికులు నమ్మవద్దని, ఎంక్వయిరీ చేసుకున్నాక నిజమని తెలిస్తేనే నమ్మాలని సూచించారు. మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని సూచించారు.

Singareni Collieries Company Limited (SCCL)
(Singareni Contract Posts)
**(1)Post:Senior Engineer**
(Qualification:B.Tech (Mechanical-46), (Civil-35), (EEE-12)
Salary & Allowances:58k
((Minimum 3 years experience must)
**(2)Post:Senior Executive Engineer**
Qualification:Any B.Tech
(Minimum 3 years experience must)
Vacancies-38
Salary & Allowances:58k
**(3)Post:Junior Engineer**
Qualification:Diploma or B.Tech (Mechanical-34), (Civil-25), (EEE-8)
Salary & Allowances:31k
**(4)Post:Junior Executive Engineer**
Qualification:Any Diploma or Any B.Tech
Vacancies-12
Salary & Allowances: 31k
**(5)Post:Microbiologist**
Qualification:B.Sc or M.Sc (Microbiology/Biotechnology); B.Tech (Biotechnology)
Vacancies-10
Salary & Allowances:31k
**(6)Post:Motor Mechanic Trainee/ Turner Mechanist Trainee**
Qualification:ITI or Diploma (Moter Mechanic-10), (Turner Mechanist-8)
Salary & Allowances:31k
**(7)Post:Ward Assistant Trainee**
Qualification:SSC
(One year certificate medical assistant program)
Vacancies-8
Salary & Allowances:31k
**(8)Post:Technicians (Electrician/ Plumber/Welder)**
Qualification:ITI (Electrical-30), (Plumber-25), (Welder-30)
Salary & Allowances:28k
**(9)Post:Overmen**
Qualification:Inter or Any Degree
Vacancies-30
Salary & Allowances:28k
**(10)Post:Truck Drivers**
Qualification:SSC
(Heavy driving license must)
Vacancies-50
Salary & Allowances:28k
**(11)Post:Security Guard**
Qualification:SSC
(Minimum 5.6 height must)
Vacancies-60
Salary & Allowances: 26k
**(12)Post:Helpers/Labours/Badili Workers**
Qualification:Nil (Helpers-90), (Labours-100), (Badili Workers-110)
Salary & Allowances:21k
**Location:Singareni Under Ground Mine, Kothagudem**
Total Vacancies-771
**March 1st week or 2nd week joining**

## ఉద్యోగుల పర్సనల్ ఫైల్స్ డిజిటలైజేషన్‌పై సమీక్షా సమావేశం



**రామగిరి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న సింగరేణి ఉద్యోగుల పర్సనల్ ఫైల్స్‌లోని వివిధ రికార్డులను డిజిటలైజేషన్ చేయుట కొరకు ఉత్తర్వులు జారీ అయిన నేపథ్యంలో సోమవారం జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఏరియాలోని వివిధ గనుల, విభాగాల పర్సనల్ అధికారులు, గనుల సంక్షేమాధికారులు, సంబంధిత క్లరికల్ సిబ్బందితో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల పర్సనల్ ఫైల్ లో గల వివిధ రికార్డులను డిజిటలైజేషన్ చేసేందుకు తగిన ప్రణాళికలను రూపొందించుకొని ఇచ్చిన గడువులోపు పూర్తి చేయవలసిందిగా కోరారు. ఈ సమావేశంలో భాగంగా డిజిటలైజేషన్‌పై డెమో సెషన్ ఏర్పాటు చేసి డాక్యుమెంట్ స్కానింగ్‌లో అనుసరించాల్సిన విధానాన్ని తెలియజేశారు. తదుపరి దీనికి సంబంధించి అధికారులు, సిబ్బందికి ఉన్నటువంటి సందేహాలపై వివరణను ఇచ్చారు. ఈ సమావేశంలో డివై పీ.ఎం.లు గుర్రం శ్రీహరి, హరీష్, సీనియర్ పర్సనల్ మేనేజర్ ఎల్.రవిచంద్ర, సంక్షేమ అధికారి సాయికృష్ణ, పర్సనల్ విభాగం క్లర్క్ చిరంజీవిలతో పాటు వివిధ గనుల, విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## తుర్కయంజాల్ మున్సిపాలిటీలో 4 కోట్ల 64 లక్షలతో అభివృద్ధి



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి19 (జనంసాక్షి) :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులను త్వరితగతిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం పుర పరిధిలోని 19, 21, 22 వార్డులలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను కౌన్సిలర్లతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి రూ .4 కోట్ల 64 లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సత్యనారాయణ రెడ్డి, చైర్పర్సన్ అనురాధ రామిరెడ్డి, వైస్ చైర్పర్సన్ హరిత ధనరాజ్ గౌడ్, మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, ఫ్లోర్ లీడర్ కొషిక ఐలయ్య, కౌన్సిలర్ లు కుంట ఉదయ శ్రీ గోపాల్ రెడ్డి, కవితా శేఖర్ గౌడ్, హరిత యాదగిరి, అనురాధ దర్శన్, భాగ్యమ్మ ధనరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సామ భీమ్ రెడ్డి, తాడి చెట్టు అశోక్ గౌడ్,గుడ్ల అర్జున్, కొత్త కురుమ కుమార్, వెంకట్ రావు, మున్సిపల్ అధికారులు సానిటేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ , హరీష్ , శివ శంకర్ ,చెక్క శివ, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలి

- నగర పాలక కమిషనర్ శ్రీకాంత్



**గోదావరిఖని, ఫిబ్రవరి 19, (జనంసాక్షి) :** నగరంలో పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ మున్సిపల్ పారిశుధ్య విభాగం అధికారులను ఆదేశించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం పారిశుధ్య విభాగం సూపర్ వైజరీ సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ లోపాలు సరిదిద్దుకుంటూ నగరంలో పారిశుధ్య నిర్వహణ మెరుగుపరచాలని అన్నారు. పారిశుధ్య వాహనాలన్నీ పని చేసేలా చూడాలని అన్నారు. సమస్య దృష్టికి వచ్చిన వెంటనే జాప్యం చేయకుండా పరిష్కరించాలని అన్నారు. ప్రతి ఇంటి నుండి తడి చెత్త , పొడి చెత్త వేర్వేరుగా స్వీకరించాలని అన్నారు. చెత్త బయట పడ వేసిన వారికి జరిమానా విధించాలని ఆదేశించారు. నగరాన్ని చెత్త రహిత ప్రాంతంగా తీర్చిదిద్దడానికి సహకరించాలని ప్రజలను చైతన్యవంతం చేయాలని అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతర కు వేలాది భక్తులు విచ్చేస్తునందున ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌళిక వసతులు కల్పించాలని అన్నారు. అదనపు పారిశుధ్య సిబ్బంది సేవలను షిఫ్ట్ ల వారీ గా ఉపయోగించుకొని జాతర పరిసరాలు , ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని అన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు , సెక్రెటరీ జి. రాజు , సానిటరీ ఇన్స్పెక్టర్లు శ్యామ్ సుందర్ , సునీల్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , సానిటరీ సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఫెయిల్డ్ 'ఆపరేషన్ లోటస్'

*అనునిత్యం సత్యం, న్యాయం, ధర్మం అని సమతా ప్రవచనాలు వల్లించే భారతీయ జనతా పార్టీ అందుకు విరుద్ధంగా దేశంలోని అనేక రాష్ట్రాలలోని తనకు అనుకూలంగా లేని ఆయా ప్రభుత్వాలను అస్థిరపరచడంలో అత్యుత్సాహాన్నీ ప్రదర్శించడం అప్రజాస్వామ్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. 'కేంద్ర ప్రభుత్వం కావాలి అని దేశంలోని అనేక నేతలపై దర్యాప్తు సంస్థలను ప్రయోగించడాన్ని విజ్ఞులైన ప్రజలు సునిశితంగా పరిశీలిస్తున్నారు' అనే విషయం జగమెరిగిన నగ్నసత్యం. ప్రస్తుత ప్రతిపక్ష సభ్యులలో అత్యధిక శాతం మంది సభ్యులు ఏదో ఒక కేంద్ర దర్యాప్తు సంస్థ నిఘానీడలో ఉండడం 'ప్రజాస్వామ్యానికి కళంకం'గా అభివర్ణించవచ్చు. కేంద్ర ప్రభుత్వం నిధులు తొక్కిపెట్టడం, మంత్రులను జైలులో పెట్టడం, ముఖ్యమంత్రులకు సమన్లు పంపడం, గవర్నర్ల ద్వారా మితిమీరి జోక్యం చేసుకోవడం, ప్రజాప్రతినిధుల కొనుగోళ్ళకు కుట్రలు పన్నడం, పరోక్షంగా తమ పార్టీలోనే చేరాలి అంటూ రకరకాల వత్తిళ్ళకు పాల్పడడం, పార్టీలను చీల్చడం, ఏకంగా ముఖ్యమంత్రులను మార్చడం, కీలుబొమ్మ ప్రభుత్వాలను ఏర్పరచడంలో అత్యుత్సాహాన్ని ప్రదర్శించడం ఇలా రకరకాలుగా అప్రజాస్వామికంగా వ్యవహరిస్తూ కపట నాటకాలు ఆడదాన్ని ప్రజాస్వామిక పౌర సమాజం ఏమాత్రం అంగీకరించదు.*



ఇటీవల జార్ఖండ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిరం చేయడానికి భారతీయ జనతా పార్టీ (బిజెపి) పన్నిన కుట్ర మాత్రం ఘోరంగా విఫలం కాబడి చతికిలపడడం కళ్ళ ముందు చాలా స్పష్టంగా కనబడడాన్ని గమనించవచ్చు. అలాగే మరో కొత్త తరహాలో చండిఘడ్ మేయర్ ఎన్నికల అనంతరం ప్రిసైడింగ్ అధికారి అనిల్ మాసీ భారతీయ జనతా పార్టీ అభ్యర్థికి విజయం చేకూరేలా ఏకంగా బ్యాలెట్ పత్రాలను తారుమారు చేసి కెమెరాలకు అడ్డంగా దొరికిపోవడాన్ని సైతం గమనించవచ్చు. ఈ రెండు ఘటనలు మరువక ముందే తాజాగా భారతీయ జనతా పార్టీ (బిజెపి) దేశ రాజధాని ఢిల్లీలో ప్రజాస్వామ్యబద్ధంగా కొనసాగుతున్న ఆమ్ ఆద్మీ పార్టీ ( ఆప్ ) ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు విఫలయత్నం చేసి చివరకు చతికిలపడడం అప్రజాస్వామిక కుట్రాజకీయాలకు నిదర్శనంగా నిలుస్తుంది అని చెప్పవచ్చు. ఆప్ ప్రభుత్వానికి సభలో మెజారిటీ ఉన్ననూ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ఆప్ శాసనసభ్యులను భారతీయ జనతా పార్టీ ప్రలోభాలకు గురి చేయడం ఏమాత్రం సహేతుకం కానే కాదు. ఇలా అప్రజాస్వామిక కుట్రాజకీయాలకు భారతీయ జనతా పార్టీ పాల్పడడం మూలంగానే ఢిల్లీ మద్యం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తనను అరెస్ట్ చేయవచ్చు అనే వార్తల మధ్య ముందుగానే విశ్వాస పరీక్షను నిర్వహించాల్సిన విషమ పరిస్థితి తలెత్తడం విచారకరం. 'ఢిల్లీ మద్యం పాలసీ కేసు అబద్ధమని, కేవలం ఆప్ ప్రభుత్వాన్ని పడగొట్టడమే ఏకైక లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ కుట్రాజకీయాలకు పాల్పడింది' అని అని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ స్పష్టంగా ఆరోపించడం గమనార్హం. ఆప్ ప్రభుత్వం అతి పెద్ద సవాలుగా ఉండటం వల్లే ఆ పార్టీపై అన్ని వైపుల నుంచి దాడి జరుపుతూ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ని అరెస్టు చేయాలని భారతీయ జనతా పార్టీ కుట్రాజకీయాలకు పాల్పడడం నిజంగా ప్రజాస్వామ్యానికి మాయనిమచ్చగా నిలుస్తుంది.

ఆప్ పార్టీకి చెందిన శాసన సభ్యులను భారతీయ జనతా పార్టీ సభ్యులు సంప్రదించి ఒక్కొక్కరికి రూపాయలు 25 కోట్లు ఇస్తామని ఆఫర్ చేసిననూ వారు అంగీకరించకపోవడాన్ని స్పష్టంగా గమనించవచ్చు. భారతీయ జనతా పార్టీ సభ్యులు ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్టు చేసి ప్రభుత్వాన్ని పడగొడతామని, త్వరలో ఢిల్లీ ముఖ్యమంత్రిని అరెస్ట్ చేయనున్నట్లుగా స్పష్టమైన సంకేతాలు వెల్లడి అయినట్లుగా ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పేర్కొనడం తద్వారా భారతీయ జనతా పార్టీ అనుసరిస్తున్న అసహేతుక అప్రజాస్వామిక విధానాలకు అద్దం పడుతుంది అని చాలా స్పష్టంగా చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. 'కొందరు ఆప్ శాసన సభ్యులు పార్టీని వీడేందుకు నిరాకరించిననూ వారు అంగీకరించారు అని, మరికొందరితో సంప్రదింపులు జరుపుతున్నామని భారతీయ జనతా పార్టీ సభ్యులు అంతర్గతంగా పేర్కొన్నట్లుగా వార్తలు వెలువడడాన్ని నిశితంగా పరిశీలిస్తే ప్రజాస్వామ్యం పెను ప్రమాదంలో చిక్కుకుంది' అని స్పష్టంగా బోధపడుతుంది. 'తనను అరెస్టు చేయడం ద్వారా ఆప్ పార్టీని అంతమొందించవచ్చు అని భారతీయ జనతా పార్టీ కలలు కంటుంది అని, ఆ కలలు కల్లలు గానే మిగిలిపోక తప్పదు' అని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఎద్దేవా చేయడాన్ని సునిశితంగా గమనించవచ్చు. 'ఒకవేళ నన్ను అరెస్టు చేసిననూ నా ఆలోచనలను అంతం చేయలేరు' అని ఆయన చాలా స్పష్టంగా పేర్కొనడం గమనార్హం.

గత శుక్రవారం అసెంబ్లీలో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ విశ్వాస పరీక్షకు సంబంధించిన తీర్మానాన్ని ప్రవేశపెట్టగా అది శనివారం సభలో చర్చకు వచ్చింది. ఆప్ పార్టీ సభ్యులకు శాసనసభలో పూర్తి మెజారిటీ ఉన్నప్పటికిని భారతీయ జనతా పార్టీ అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాల కారణంగా ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ విశ్వాస పరీక్షను కోరడం ఇది రెండోసారి కావడం గమనార్హం. 70 మంది సభ్యుల అసెంబ్లీలో ఆమ్ ఆద్మీ పార్టీకి 62 మంది, బిజెపికి ఎనిమిదిమంది ఎమ్మెల్యేలు ఉన్నారు. మొత్తం 54 మంది ఆప్ శాసన సభ్యులు హాజరై తీర్మానానికి మద్దతు తెలుపగా 'ఈ తీర్మానం ఆమోదం పొంది ప్రజాస్వామ్యానికి ఊపిరి పోసింది' అని పేర్కొనవచ్చు. మొత్తంగా ఆప్ శాసన సభ్యులు తమ పార్టీకి అండగా ఉండడాన్ని స్పష్టంగా గమనించవచ్చు. ఫలితంగా 'ఆప్ ప్రభుత్వం విశ్వాస పరీక్షలో మరోసారి విజయం సాధించి అప్రజాస్వామిక కుట్రాజకీయాలకు ఏమాత్రం స్థానం లేదు' అని తేల్చి చెప్పడాన్ని సునిశితంగా గమనించవచ్చు. ప్రతిపక్ష భారతీయ జనతా పార్టీకి చెందిన ఏడుగురు ఎమ్మెల్యేలు సస్పెన్షన్‌లో ఉన్నారు. సభలో లేని వారిలో కొందరు సభ్యులు జైలులో, ఇద్దరు అనారోగ్యంగా, మరో ఇద్దరు ప్రయాణంలో ఉండడం గమనార్హం. ఏది ఏమైననూ అంతిమంగా 'ఆపరేషన్ లోటస్' ఫెయిల్డ్ కావడం మూలంగా ప్రజాస్వామ్యం పరిరక్షింపబడింది' అని ఘంటాపథంగా చెప్పవచ్చు. ఇకనైననూ భారతీయ జనతా పార్టీ అప్రజాస్వామిక విధానాలను విడనాడి ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



**జేజేసీపీ బాబూరావు**
రీసెర్చ్ స్కాలర్,
9493319690

# పేదోడిని పట్టించుకోని రాజకీయం!

*దేశంలో రాజకీయం పేదోడి పక్షంలో లేదు, అనేది తేలిపోయింది. దేశం లో రాజకీయ స్వార్ధం మాదిరి పేదరికం తో మగ్గుతున్న వారి సంఖ్య పెరుగుతున్నది.. పేదరిక నిర్మూలన అంటే రేషన్ ఉచితంగా ఇచ్చుడేనా?..పేదలు మన దేశంలో 80కోట్లు ఉన్నట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి.రేషన్ ఉచితంగా ఇవ్వడమే దీనికి కొలబద్ద.పేదరికం కు మించిన సమస్య..శాపం ప్రపంచంలో అత్యంత విషాదం వేరేది లేదు.*



యుద్ధం వచ్చినా, కరువు వచ్చినా, వరదలు వచ్చినా కరోనా, లేదా ఇతర ఏ విపత్తు వచ్చినా ముందు పేదల జీవితాల్లో నే కల్లోలం భారం పడుతుంది.ఆ కుటుంబాల్లో మధ్యతరగతి వచ్చి చేరి పరిస్థితి మరింత దీనంగా మారుతుంది. ప్రతి సంవత్సరం పేదరికం వల్ల తిండి సరిగా దొరకక మరణిస్తున్న వారి సంఖ్య లక్షల్లోనే ఉంది. కరోనా వ్యాప్తి వేగంగా జరిగినపుడు కోట్లాది మంది అన్నం కోసం అన్న దానం చేసిన వాహనాల వైపుకు అన్నం కోసం దేశ రాజధాని అయిన ఢిల్లీ నగరంలో పేద వలస అసంఘటిత కార్మికులు పరుగులు తీసిన దృశ్యాలు చూసాము.. అంతకు ముందు భారీగా పార్టీ లలో మిగిలిన అన్నాన్ని వృధాగా చెత్త మాదిరి పారవేయడం చూసాము. ఇంకా చూస్తూనే ఉన్నాం.. తిండిలేక దొరకక సోమాలియా లాంటి దేశంలో ప్రజలు పడిన విషాద భరిత దృశ్యాలు కంట తడి పెట్టించాయి. నేటికీ మన దేశంలోని ఆదివాసీ ఏజెన్సీ ప్రాంతాల్లో అలాంటి దృశ్యాలు కనిపిస్తాయి.. పిల్లలు బక్క చిక్కి కండ్లు జీరబోయి.. పొట్ట ఉబ్బి చాలా అనారోగ్యంగా కనిపిస్తారు. వీరికి మరాస్మాస్ ..క్వషియార్కర్ లాంటి ఆహార లోపం లాంటి వ్యాధుల బారిన పడుతున్నారు.. కరోనా మొదటి.. రెండవ వేవ్ లో వలస కూలీల ఆకలికేకలు.. చావులు చూసాము.. దేశం ఇంకా ఆదృశ్యాలను మరచి పోలేదు.. భారత దేశంలో పేదరికం ఆకలి కారణంగా పోషకాల లోపం తో పిల్లలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.

## ఎదుగుదల లేని పిల్లలు

37.50కోట్ల మంది పిల్లలు పోషకఆహారం లభించక ఎదుగుదల బలంలేక ఆందోళన చెందుతున్నారు. బరువు కూడా అతి తక్కువ ఉంది. పోషక విలువలు గల ఆహారాన్ని వీరికి అందించడానికి వివిధ కార్యక్రమాలను చేపట్టినప్పటికి అవి లబ్ది దారులకు అందడంలేదు..14కోట్ల మంది బడికి వెళ్లే నిరు పేద పిల్లలకు మధ్యాన్నం ప్రభుత్వం ఇచ్చే భోజనం కరోనా కాలంలో బడులు బంద్ ఉన్నకారణంగా17నెలలు దూరమైంది.ఆ ప్రభావం ఇంకా కనిపిస్తుంది.పేదరికం కారణంగా ఇంటిలో అలాంటి భోజనం లభించ లేదు. గర్భిణీ స్త్రీలు కూడా పోషకాలు లభించక రక్త హీనతను కరోనా కాలంలో మాదిరి పరిస్థితి ని ఇప్పుడు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. లక్షల్లో పిల్లలు సహా పెద్దలు రక్తహీనతతో మరణించే పరిస్థితి ఏర్పడింది.మనిషి తన స్వార్థంతో సృష్టించిన వాతావరణ కాలుష్యం పెరిగిపోతుంది. అడవి చెట్ల నరికివేత గుట్టల కూల్చి వేత ఆధునీకరణ పేరిట విధ్వంసం చివరికి తిండి సంగతి పక్కన పెడితే తాగడానికి మంచి నీరు కూడా స్వచ్ఛముగా లభించని పరిస్థితి నెలకొంది.

## 115 జిల్లాల్లో పేదరికం

దేశంలోని మొత్తం115జిల్లాల్లో పేదరికం ఈరోజు అతి సమస్యాత్మకము అయిపోయింది. వారి పట్ల కనీసం వారి ఓట్లతో గెలిచిన ఎంపీ లు.. ఎమ్మెల్యేలు కూడా పట్టించుకోకుండా ఉన్నారు. నీటి రిసోర్స్ కూడా లేని పరిస్థితి నెలకొంది. భారీగా ప్రకృతి ఇచ్చిన ఖనిజాల కోసం,పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని అమ్ముకుని పారిశ్రామికవేత్తలు, ఆ ముసుగులో రాజకీయ నాయకులు వేల లక్షల కోట్ల రూపాయలు సంపాదించుకున్న దాఖలాలు ఉన్నాయి. ప్రజల జీవితాలు మాత్రం మారలేదు. పైగా ఆయా జిల్లాల్లో పెద్ద ఎత్తున పర్యావరణ విధ్వంసం జరిగి భారీ ఎత్తున ప్రాణ నష్టం జరిగింది. ఇది ఎక్కువ ఆదివాసీ ఏజెన్సీ ప్రాంతాల్లో ఎక్కువ జరిగింది. ఇంకా జరుగుతున్నది. ఆంద్రప్రదేశ్ లో3..గుజరాత్ లో2..జార?ండ్ లో 7..కర్ణాటకలో2.. మధ్యప్రదేశ్ లో8..మహారాష్ట్ర లో5..ఒడిశా లో5.పంజాబ్ లో2..రాజస్తాన్ లో5..యూపీ లో2..బెంగాల్ లో8..అస్సాం లో13 అరుణాచల్ ప్రదేశ్ లో5..బీహార్ లో4జిల్లాల్లో పేదరికం ఉంది. తీవ్ర నిరాశతో ప్రజలు ఉన్నారు.. మంచి నీరు.. సాగు నీరు..విద్య.. వైద్యం లాంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి.ఒక రకంగా చెప్పాలంటే ఇవన్నీ పేదరికం ఎక్కువగా ఉన్న జిల్లాలు అన్నమాట..అసమానతలు ఉన్న ప్రాంతాల్లో నంబర్ వన్ అన్న మాట.. యువతకు ఉపాధి అవకాశాలు దక్కటానికి నైపుణ్యం అభివృద్ధికి స్కిల్ డవలప్మెంట్ ప్రోగ్రామ్స్ కంటి తుడుపుగా చేస్తున్నారు..నిరుద్యోగం అనేది ఇప్పుడు విద్వేష రాజకీయాల యావలో పడిపోయింది! ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల పీఎం నరేంద్ర మోడీ హామీ వట్టిదే, అని తెలీనా, ప్రశ్నించే గొంతు లేదు!..ఖాళీ లు బోలెడు, కాని నోటిఫికేషన్లు లేవు!

## అన్నీ జిల్లాల్లో సమస్యలు

వాస్తవానికి అరకొర తప్ప దేశం లోని అన్ని జిల్లాల్లో అన్ని సమస్యలు ఉన్నాయి. గ్రామీణ భారతం గ్రౌండ్ రియాలిటీ ని ఒక్కసారి నేల మీద కు వచ్చి రాజకీయ నాయకులు, పార్టీలు, మనసు పెట్టి పరిశీలిస్తే పరిస్థితి తెలుస్తుంది. ఏది ఎలా ఉన్నా ముందు పిల్లలకు పోషక విలువలు గల పౌష్టిక ఆహారం అందించే సేవలు ముమ్మరం చేయాలి.భావి భారత పౌరులను రక్షించుకుందాం...వట్టి మాటలను కట్టి పెట్టి ముందు ఆ పిల్లలను కాపాడుకోలేమా?.. ఇందుకోసం ప్రోటోకాల్ లు అవసరమా.. పదవులు ఉంటేనే సాధ్యమా?



**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

# మహాకుంభమేళా సమ్మక్క సారలమ్మ మహాజాతర!

*సమ్మక్క సారలమ్మ జాతర రెండేళ్లకోసారి మాఘమాసంలో నాలుగు రోజులపాటు నిర్వహించే ఈ వేడుకల్లో పాల్గొనేందుకు భారతదేశంతో పాటు, ప్రపంచవ్యాప్తంగా కోటి మందికి పైగా భక్తులు తరలి వస్తారు. కుంభమేళ తర్వాత అతిపెద్ద జాతరగా ప్రసిద్ధి పొందిన ఈ సంబరం తెలంగాణ ములుగు జిల్లా తాడువాయి మండలంలో మేడారం గ్రామంలో నిర్వహించబడుతుంది.సమ్మక్క సారలమ్మ జాతర భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే హిందూ గిరిజన దేవతలను గౌరవించే పండుగ. ఈ జాతర ప్రపంచంలోనే అతిపెద్ద జనసమూహాల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందింది. ప్రజలు బెల్లం (బెల్లం) (స్థానికంగా బంగారం అని పిలుస్తారు) : ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం వద్ద జాతర ప్రారంభమవుతుంది . దేవతలకు సంబంధించిన ఆచారాలు పూర్తిగా కోయ ఆచారాలు మరియు సంప్రదాయాలకు అనుగుణంగా కోయ తెగ పూజారులచే నిర్వహించబడతాయి.*



సమ్మక్క సారలమ్మ జాతర,సమ్మక్క సారలమ్మ జాతర అధికారిక పేరు,సమ్మక్క సారలమ్మ జాతర అని కూడా పిలవబడుతుంది.సమ్మక్క సారక్క జాతర మేడారం.జాతర,ద్వారా,ఆచారాలు సమ్మక్క , సారలమ్మ దేవతలకు నైవేద్యం బంగారం( బెల్లం) సమర్పించడం ఆనవాయితీ. ప్రతి 2 సంవత్సరాలకు,1955 వరకు, దాదాపు 2,000 మంది ప్రజలు మేడారాన్ని సందర్శించేవారు, అందులో అత్యధికంగా 1,500 మంది కోయ తెగకు చెందినవారు .కానీ ఇప్పుడు పెద్ద సంఖ్యలో కోయయేతరులు (1.3 కోట్లు) మేడారాన్ని సందర్శిస్తున్నారు , కోయ ప్రజలు మొత్తం భక్తులలో 2% మాత్రమే ఉన్నారు. మేడారం ఏటూరునాగారం వన్యప్రాణుల అభయారణ్యంలోని ఒక మారుమూల ప్రాంతం , దండకారణ్యలో ఒక భాగం , ఇది దక్కన్‌లోని అతిపెద్ద అటవీ ప్రాంతం .జాతీయ పండుగగా ప్రకటించబడిన తర్వాత, జాతరను యునెస్కో యొక్క 'మానవత్వం యొక్క అసంపూర్ణ సాంస్కృతిక వారసత్వం ' ట్యాగ్‌గా పరిగణించవచ్చు . గిరిజనుల దేవతలు (సమ్మక్క సారలమ్మ) వారిని దర్శించుకునే సమయంలో జాతర జరుపుకుంటారు. కుంభమేళా తర్వాత సమ్మక్క సారలమ్మ జాతర దేశంలోనే అత్యధిక సంఖ్యలో భక్తులను ఆకర్షిస్తుందని నమ్ముతారు .

1.సమ్మక్క సారలమ్మ జాతర లేదా మేడారం జాతర భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే దేవతలను గౌరవించే గిరిజన పండుగ. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం వద్ద జాతర ప్రారంభమవుతుంది. ఇది అన్యాయమైన చట్టానికి వ్యతిరేకంగా పాలించిన పాలకులతో తల్లి మరియు కుమార్తె, సమ్మక్క , సారలమ్మల పోరాటాన్ని గుర్తు చేస్తుంది. కుంభమేళా తర్వాత మేడారం జాతరకు దేశంలోనే అత్యధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారని ప్రతీతి. 2012లో 10 మిలియన్ల మంది ప్రజలు గుమిగూడారని అంచనా. గిరిజనుల దేవతలు వారిని దర్శించుకుంటారని నమ్మే సమయంలో మేడారంలో జరుపుకుంటారు. ములుగులో మనుగడలో ఉన్న అతిపెద్ద అటవీ ప్రాంతం అయిన దండకారణ్యంలో భాగమైన ఏటూరునాగారం వన్యప్రాణుల అభయారణ్యంలోని మారుమూల ప్రాంతం మేడారం. సమ్మక్క అద్భుత శక్తుల గురించి అనేక ఇతిహాసాలు ఉన్నాయి. ఒక గిరిజన కథ ప్రకారం, సుమారు 6-7 శతాబ్దాల క్రితం, అంటే 13వ శతాబ్దంలో, వేటకు వెళ్లిన కొంతమంది గిరిజన నాయకులు పులుల మధ్య అపారమైన కాంతిని వెదజల్లుతున్న నవజాత బాలిక (సమ్మక్క)ను కనుగొన్నారు. ఆమెను వారి నివాసానికి తీసుకెళ్లారు. తెగ అధిపతి ఆమెను దత్తత తీసుకుని, పెద్దపెద్దగా పెరిగాడు (తరువాత ఆమె ఈ ప్రాంతంలోని గిరిజనులకు రక్షకురాలిగా మారింది) ఆమె కాకతీయుల సామంత గిరిజన అధిపతి అయిన పగిడిద్ద రాజును వివాహం చేసుకుంది (ఆంధ్రా దేశాన్ని ఈ మధ్య వరంగల్ నగరం నుండి పాలించింది. 1000 ఏడీ, 1380 ఏడీ) .ఆమెకు వరుసగా సారక్క, నాగులమ్మ ,జంపన్న అనే ఇద్దరు కుమార్తెలు , ఒక కుమారుడు ఉన్నారు.జంపన్న వాగు గోదావరి నదికి ఉపనది. చరిత్ర ప్రకారం, జంపన్న గిరిజన యోధుడు గిరిజన దేవత సమ్మక్క కుమారుడు. ఆ ప్రవాహంలో కాకతీయ సైన్యంతో జరిగిన యుద్ధంలో మరణించినందున జంపన్న వాగు అతని పేరును పొందింది. జంపన్న వాగు ఇప్పటికీ ఎరుపు రంగులో జంపన్న రక్తంతో గుర్తించబడింది (శాస్త్రీయంగా నీటి ఎరుపు రంగు నేల కూర్పుకు ఆపాదించబడింది). జంపన్న వాగులోని ఎర్రటి నీటిలో పవిత్ర స్నానం చేయడం వల్ల తమను రక్షించే వారి దేవతల త్యాగం గుర్తుకు వస్తుందని వారి ఆత్మలలో ధైర్యాన్ని నింపుతుందని గిరిజనుల నమ్మకం. జంపన్న వాగు పైభాగంలో నిర్మించిన వంతెనను జంపన్న వాగు వంతెన అని పిలుస్తారు.!

**చరిత్ర:** సమ్మక్క అద్భుత శక్తుల గురించి అనేక పురాణాలు ఉన్నాయి. 13వ శతాబ్దపు గిరిజన పురాణం ప్రకారం, వేటలో ఉన్న కొంతమంది గిరిజన నాయకులు పులుల మధ్య తేలికగా ఆడుకుంటున్న నవజాత బాలిక (సమ్మక్క)ను కనుగొన్నారు. వారు ఆమెను గిరిజన అధిపతి వద్దకు తీసుకెళ్లారు, అతను ఆమెను నాయకుడిగా దత్తత తీసుకుని పెంచాడు. ఆ తర్వాత ఈ ప్రాంత గిరిజనుల రక్షకురాలిగా మారింది. ఆమె కోయల గిరిజన నాయకుడు పగిడిద్ద రాజుతో వివాహం జరిగింది. మేడారంను కాకతీయులు పరిపాలించారు ( క్రీ.శ. 1000 మరియు క్రీ.శ. 1323 మధ్య వరంగల్ నగరంలో ప్రధాన కార్యాలయంతో ఈ ప్రాంతాన్ని పాలించారు ). సమ్మక్కకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సారక్క అలియాస్ సారలమ్మ, నాగులమ్మ, జంపన్న ఉన్నారు. కాకతీయుల రాజు ప్రతాపరుద్రుడు కోయ తెగపై పన్నులు విధించాడు, వారు చెల్లించలేరు. ఫలితంగా, ప్రతాపరుద్ర రాజు కోయ తెగపై యుద్ధం ప్రకటించాడు. దుఃఖంలో ఉన్న సమ్మక్క తన కుమార్తె సారలమ్మ, ఆమె కుమారుడు జంపన్న , ఆమె అల్లుడు గోవిందరాజుతో జరిగిన పోరాటాన్ని ఎంచుకునేందుకు బలవంతంగా జరిగిన యుద్ధంలో పగిడిద్ద రాజు మరణించాడు. సారలమ్మ యుద్ధంలో మరణించినప్పుడు సమ్మక్క దాదాపు గెలిచింది. జంపన్న తీవ్రంగా గాయపడి రక్తస్రావంతో సంపంగి వాగులో పడిపోయాడు. పురాణాల ప్రకారం, రక్తం నుండి ప్రవాహం ఎర్రగా మారిందని, జంపన్న త్యాగానికి గౌరవసూచకంగా ఆ ప్రవాహానికి "జంపన్న వాగు" అని పేరు పెట్టారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న సమ్మక్క చిలకల గుట్ట అనే కొండపైకి వెళ్లి కుంకుమ పొడితో నిండిన కూజాగా మారిపోయింది . యుద్ధం తర్వాత సమ్మక్క మరియు సారలమ్మలను ప్రతిష్టించి, ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి ఆమె గౌరవార్థం ఉత్సవం నిర్వహించబడుతుంది. నేటికీ, కోయ తెగ మరియు భక్తులు సమ్మక్క మరియు సారలమ్మలను రక్షించడానికి పంపిన ఆది పరాశక్తి యొక్క స్వరూపులుగా నమ్ముతారు.ఈ త్యాగాన్ని పురస్కరించుకుని జరుపుకునే ఉత్సవం జాతర. వెర్మిలియన్ జాడీని మేడారం వద్దకు తీసుకువచ్చి, ప్రజలు జంపన్న వాగులో కడుగుతారు, తరువాత సమ్మక్క సారలమ్మలకు బెల్లం నైవేద్యంగా పెడతారు.

2. సమ్మక్క, సారలమ్మ వీరవనితలుగా చరిత్రకెక్కినారు. ఈ మహా కుంభమేళా గిరిజన జాతర ఫిబ్రవరి 21, 2024 నుండి 24వ తేదీ వరకు జరగనున్న ఈ జాతరకు వచ్చే భక్తులు మొదట ఊరి పొలిమేరలో జంపన్న వాగులో స్నానం చేసిన తర్వాత దర్శనానికి వెళ్తారు. ఈ వేడుకల్లో వేదురు కర్ర, కుంకుమ భరణి ఉత్సవ మూర్తులుగా కొలుస్తారు. మొదట రోజు సారలమ్మ ఆమె భర్త గోవిందరాజులు తండ్రి పగిడిద రాజులు గద్దల పైకి చేరుకుంటారు. కన్నెపల్లి నుంచి సారలమ్మను పూజారులు తీసుకొస్తే కొత్తగూడెం మండలం పోనుగుండ్లలోని మరో పూజారి బృందం పగిడిద రాజుతో బయలుదేరుతుంది. గోవిందరాజులను ఏటూరు నాగారం ప్రాంతంలోని కొండాయి గ్రామాల నుంచి తీసుకొస్తారు. చివరగా సమ్మక్క కుంకుమ పరిని రూపంలో చిలకల గట్టుకు చెందిన కొక్కెర వంశస్థులు తెచ్చి గద్దె పైన ప్రతిష్టిస్తారు. రోజున భక్తులు బంగారం( బెల్లం) ఇతర కానుకలను సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. నాలుగో రోజున దేవతలు వన ప్రవేశం చేయడంతో ఈ జాతర ముగుస్తుంది. వచ్చే భక్తులు వరంగల్ వరకు రైలు లేదా బస్సులో చేరుకుంటే అక్కడ నుంచి మేడారానికి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. నుండి కాజీపేట కు, వరంగల్ రైల్వే స్టేషన్ కు చేరుకున్న అక్కడినుండి మేడారానికి ప్రత్యేకమైన బస్సులు ఏర్పాటు చేశారు. బస్సుల ప్రయాణమే కాకుండా హెలికాప్టర్ వసతిని కూడా కాజీపేట సెంటిగ్రేబ్రియల్ స్కూల్ మైదానం నుండి ఏర్పాటు చేయడం జరిగింది. దేశం నలుమూలల నుండి భారీ సంఖ్యలో భక్తులు ఈ గిరిజన మహాకుంభమేళకు హాజరవుతున్నారు. ఇప్పటికే గత రెండు మూడు నెలలుగా భక్తులు తండోపతండాలుగా వచ్చి రోజుకు రెండు లక్షల మంది సమ్మక్క సారలమ్మను దర్శించుకుంటున్నారు. ఈసారి గతంలో కంటే ప్రభుత్వం విస్తృతమైన ఏర్పాట్లు చేసింది. సుమారు 6 వేల బస్సులను ఏర్పాటు చేసినట్లు అధికారిక వర్గాలు తెలియజేస్తున్నారు. అంతేకాకుండా మేడారానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ఆరోగ్యశాఖ ప్రత్యేకమైన దవఖానను కూడా ఏర్పాటు చేసింది. పోలీస్ యంత్రాంగం, ఎండోమెంట్ విభాగం విస్తృతమైన ఏర్పాట్లను ఏర్పాటు చేశారు. ఇది ఏమైనా మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఒక్కసారి చూసి తరించాల్సిందే.



**డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి**
ప్రజాసంబంధాల అధికారి (పీఆర్వో)
కాకతీయ విశ్వవిద్యాలయం

## కలల దారి

ప్రయాణం
సుదూరం
చివరకు విరామం...
గమ్యం చేరాలి
కలల తలపులతో
గుమ్మంలో వాలాలి...
సరిగమలు
గరిసమలుగా
తాళం తప్పితే
పాతాళపు అంచులు
కన్నీటి కథలు...
కిటికి అంచున కొండగాలి
రాగాలు పోతున్నపుడు
మనసు వెన్నెల గీతమై
ప్రశాంత శాంతంలో
నిమగ్నమై
కలల లాహిరిలో సాగుతుంది

**రేడియమ్**
**9291527757**

## బ్యాంకుల(ల్లో) పరిస్థితి

డిపాజిట్ల పాట్లు
అప్పుల అగచాట్లు
నిరర్థక ఆస్తుల సిగపట్లు!
చాలవన్నట్లుజి
' భీమా ' ల భయాలు
అసలుకన్న కొసరెక్కువన్నట్లు!
డిపాజిట్ల లక్ష్యాలు చుక్కల్లో
వడ్డీరేట్లు నేలచూపులు
లక్ష్యసాధనలో సిబ్బంది
బిత్తరచూపులు!
అర్థపర్థం లేని ఆర్థిక వితరణ
ఇంటివద్దకు పోయి అప్పులు
వసూళ్లకూ ఇంటివద్దే
పడిగాడ్పులు!
ఖాతాదారులతో తగ్గిన
బంధాలు
కంప్యూటర్లతో పెరిగిన
అనుబంధాలు
పెరుగుతున్న అప్పుల
బకాయిలు!
ఆదరపాలన లేని
యాజమాన్యం
మరచిపోయిన మానవ
సంబంధాలు
స్ఫూర్తినివ్వని సమావేశాలు!
ఊసుకే ఉద్యోగ సంఘాలు
ఉనికికై ఆరాటాలు
అటుకెక్కిన పోరాటాలు!
ఇబ్బందిలో ఉన్న సిబ్బంది
జీవితాలు బ్యాంకుకు తాకట్లు
జీతభత్యాలకై అగచాట్లు!
పెరుగుతున్న స్వచ్ఛంద
విరమణలు
గురువులు లేని
మార్గదర్శకత్వం
గూగుల్ వైపు చూపులు!
మంచు ఫలం లో మంచు
కరిగి
పుల్ల మిగిలే పరిస్థితి!
ఈరోజు బ్యాంకుల పరిస్థితి!!

**జగ్గయ్య.జి**
**9849525802**

## చెదరనికల

మార్పు కోరుకున్నాం
పార్టీని మార్చేశాం
మేని పెస్టో నచ్చిన పార్టీ
వైపు మొగ్గు చూపాం
అధికార మధానికి బుద్ధి చెప్పాం
నచ్చిన పార్టీని అందల మెక్కిచ్చాం
చేసిన వాగ్దానాలు అమలు చేయాలి
ప్రజల మెప్పు పొందితీరాలి
ప్రజారంజకంగా పాలించాలి
అందరి మన్నలు చూరగొనాలి
కలలు కన్న స్వరాజ్యం కావలి
చెదరని కల అవ్వాలి

**గాదిరాజు రంగరాజు**
**న్యూజెర్సీ, అమెరికా**

## కార్పొరేషన్‌లో నెగ్గిన అవిశ్వాస బలనిరూపణ

- 20 మంది కార్పొరేటర్లు అవిశ్వాసానికి ఓటేశారు
- తీవ్ర ఉత్కంఠకు... ఊపిరిపీల్చుకున్న జవహర్ నగర్ ప్రజలు
- భారీ బందోబస్తు మధ్య బస్సులో వచ్చిన కార్పొరేటర్లు





**జవహర్‌నగర్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** జవహర్ నగర్ కార్పొరేషన్ లో మేయర్ కావ్యపై పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. భారీ బందోబస్తు నడుమ కార్పొరేటర్లు బస్సులో వచ్చి నేరుగా కార్పొరేషన్ కార్యాలయంలోకి వెళ్ళి అవిశ్వాస ప్రక్రియలో పాల్గొన్నారు. సోమవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి వెంకట ఉపేందర్ రెడ్డి సమక్షంలో అవిశ్వాస కార్యక్రమం నిర్వహించారు. 20 మంది కార్పొరేటర్లు మేయర్ కావ్యకు వ్యతిరేకంగా చేతులెత్తి బలనిరూపణ చేశారు. మేయర్ కావ్యకు అనుకూలంగా ఉన్న 7మంది కార్పొరేటర్లు అవిశ్వాసంలో పాల్గొనకుండ బయటకు వచ్చారు. దీనికి ఆమోదం తెలిపిన అధికారి ఎన్నిక ప్రక్రియనంతటిని కలెక్టర్కు విన్నవిస్తానని తెలిపారు. అవిశ్వాసం అనంతరం కార్పొరేటర్లు అదే బస్సులో బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి , కాప్రా తహశీల్దార్ సుచరిత, ఆర్వో ప్రభాకర్ యాదవ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, జవహర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారాం, ఎస్సైలు అనిల్ కుమార్ యాదవ్ , అనిల్ కుమార్ రెడ్డి , లక్ష్మణ్, మున్సిపల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


## సామాజిక బాధ్యతతో శిథిలావస్థలో ఉన్న విద్యాలయాలను
# ప్రైవేటుకు దీటుగా నిర్మిద్దాం

- మరో పాఠశాల ప్రారంభానికి వస్తా
- బాలీవుడ్ నటుడు సోను సూద్
- 80 లక్షల రూపాయలను వెచ్చించి పాఠశాల భవనాన్ని నిర్మించిన సిద్దిరెడ్డికి కృతజ్ఞతలు



**శంషాబాద్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** సామాజిక బాధ్యతతో శిధిలావస్థలో ఉన్న విద్యాలయాలను ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను నిర్మిద్దాం, విద్యార్థులకు ఉన్నతకి సహకరిద్దాం, అంటూ బాలీవుడ్ నటుడు సోను సూద్ పిలుపునిచ్చారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధాంతిలో శిధిల అవస్తలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను ప్రముఖ సామాజిక సంఘ సేవకుడు సిద్ది రెడ్డి కి ప్రభుత్వ పాఠశాల శిధిల అవస్థలో ఉన్న సమాచారాన్ని తెలిపారు. సిద్ది రెడ్డి వెంటనే విద్యార్థులు పడుతున్న అవస్థలను చూసి ఒకే గదిలో ఐదు క్లాసులు బోధించడానికి గమనించి, ఏదో తన వంతు సాయం చేయాలని నిశ్చయించుకున్నాడు. మండల ఎంఈఓ రామిరెడ్డి, స్థానిక కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ తో చర్చించి శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను తొలగించి నూతనంగా కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేశారు. స్థానిక కౌన్సిలర్ వెంకటేష్ ముదిరాజ్ సహకరించడంతో పని సాఫీగా సాగిపోయింది, పాఠశాల ప్రారంభోత్సవానికి మంచి మనసున్న దేశాన్ని సమాజాన్ని ప్రేమించి వ్యక్తితో ప్రారంభించాలని నిశ్చయించుకున్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధంతిలో సోమవారం ప్రభుత్వ పాఠశాలను సిద్ది రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ఎంపీ రంజిత్ రెడ్డి తో కలిసి ప్రముఖ బాలీవుడ్ నటుడు సోనూసూద్ ప్రారంభించారు. సోను సూద్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో ప్రభుత్వ పాఠశాలలు శిధిల అవస్థలో ఉన్న వాటికి ప్రజల సహకారంతో కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు నిర్మిద్దాం, విద్యార్థి విద్యార్థులకు కావలసిన అన్ని సదుపాయాలను సమకూర్చుకుందామన్నారు. సిద్ది రెడ్డి 80 లక్షల రూపాయలతో పాఠశాలలో చదువుకునే వారందరికీ ప్రేరణగా నిలిచారన్నారు. సమాజంలో విద్యావంతులుగా తీర్చిదిద్దే విద్యాలయాలను ప్రోత్సహిద్దాం కావాల్సిన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేద్దామన్నారు. సిద్ది రెడ్డి సోను సుద్ కుటుంబంలో సభ్యులయ్యారు. ఇకనుంచి సామాజిక బాధ్యతగా సిద్ది రెడ్డితో ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను నిర్మించడానికి కలిసి పనిచేస్తామన్నారు. ప్రముఖ ఎన్నారై విప్తకర్ షరీఫ్ సిద్ది రెడ్డి మనసున్న మారాజు అని కొనియాడారు, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేయడం హర్షినియమన్నారు. కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ సుష్మా రెడ్డి, వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్, ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్, జడ్పిటిసి నిరటి తన్విరాజ్ ,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గణేష్ గుప్తా, సినిమా ఆర్టిస్టులు ఇంద్రసేన, లక్ష్మణ్, శివ జ్యోతి, దీప్తి, బిఆర్ఎస్ నాయకులు మహేందర్ రెడ్డి, నిరటి రాజు, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ ఆశయాలను అనుసరించి ముందుకు సాగాలి



- రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్ రూరల్, ఫిబ్రవరి 19 (జనం సాక్షి) :** సద్గురు సేవాలాల్ మహారాజ్ భావాలను, ఆశయాలను అనుసరించి ప్రజలు ముందుకు సాగాలని రాష్ట్ర శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పిలుపునిచ్చారు సోమవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని సత్యభారతి ఫంక్షన్ హాల్‌లో శ్రీశ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. జయంతి ఉత్సవాల కార్యక్రమానికి రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ముందుగా జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి లతో కలిసి భోగ్ బండార్ పూజా కార్యక్రమంలో శాసన సభాపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. మహా పురుషుల బాటలో నడిచినట్లైతే తమ జీవన విధానంలో మార్పులు వస్తాయని ఆయన తెలిపారు. జిల్లాలో పరిశ్రమలను స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... బంజారా కుటుంబాల్లో వెలుగు నింపిన సంత్ సేవాలాల్ చిరస్మరణీయులని కొనియాడారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ చదువుని ఆయుధంగా మార్చుకొని సమాజంలో అన్నిరంగాల్లో బంజారా యువత రాణించాలని సూచించారు. జయంతి ఉత్సవాల్లో ఆర్డీవో విజయ్ కుమారి, గిరిజన అభివృద్ధి శాఖ అధికారి కోటాజి, తాసిల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో వినయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, సద్గురు సేవాలాల్ మహారాజ్ సంఘం కమిటీ సభ్యులు కిషన్ నాయక్, పాండు నాయక్, పరుశురాం నాయక్, రెడ్యా నాయక్, రాఘవ నాయక్ , రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ల్యాండ్ గ్రాబర్‌కు మేయర్ పీఠమిస్తే
# ప్రభుత్వ భూములు కనిపించవ్

- కార్పొరేటర్లు కాసుల కోసమే క్యాంపుల అవతారం ఎత్తారు
- క్రిమినల్ కేసులున్న డిప్యూటీ మేయర్పై పీడీయాక్ట్ పెట్టాలి : మేయర్ కావ్య



**జవహర్‌నగర్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** మేక తోలు కప్పుకుని పులి గాంభీర్యం చూపిస్తే పోరపాటేనని, జవహర్‌నగర్ కార్పొరేషన్ కార్పొరేటర్ల వ్యవహారశైలి కూడా అలానే ఉందని మేయర్ కావ్య అన్నారు. ల్యాండ్ గ్రాబర్లకు మేయర్ పదవి అప్పజెబితే ప్రభుత్వ భూముల్ని మింగేస్తారని మండిపడ్డారు. పూరిగుడిసెలో నివసించే కార్పొరేటర్లు ప్రభుత్వ భూములు అమ్ముకుని పెద్ద భవంతులు ఎలా నిర్మించుకున్నారని, ప్రజా సమస్యలను గాలికి వదిలి.. కాసుల కోసమే కక్కుర్తిపడి అవిశ్వాసానికి తెరలేపిన కార్పొరేటర్లను డివిజన్లల్లో ప్రజలు తిరగనివ్వరని, ఎలాంటి అవినీతికి పాల్పడ్డామని తనపై అవిశ్వాసం పెట్టడంపై సిగ్గుచేటని మండిపడ్డారు. జవహర్‌నగర్‌లో తాను మేయర్ కాకముందు తమ కుటుంబం ఎలా ఉందో ఇప్పుడు అలానే ఉన్నామని అన్నారు. క్రిమినల్ కేసులు ఉన్న కార్పొరేటర్లు అవిశ్వాసంలో ఎలా పాల్గొంటారని సోమవారం కార్పొరేషన్ కార్యాలయం ఎదుట మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ కావ్య మట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో కార్పొరేటర్లను అడుగుపెట్టనిస్తలేననే, భూములు రక్షిస్తున్నాని తనపై కక్షకట్టి బీసీ బిడ్డనని ఓర్చుకోలేకపోయి అవిశ్వాసం పెట్టారని, పదవులు ఉన్నా లేకున్నా తానెప్పుడు ప్రజల్లోనే ఉంటానని అన్నారు. పోలీసులు ఎంక్వైరీ చేసి క్రిమినల్ కేసులు ఉన్న కార్పొరేటర్లపై పీడీయాక్టులు తెరవాలని విజ్ఞప్తి చేశారు. పదవులు కాపాడుకోవడం, ప్రభుత్వ భూములు కొల్లగొట్టడం, తనపై ఉన్న కేసులను కప్పిపుచ్చుకునేందుకే డిప్యూటీ మేయర్ కొత్త నాటకాలు ఆడుతూ అవిశ్వాసానికి తెరలేపారని, ప్రభుత్వం కూడా ఇలాంటి వారికి పార్టీలోకి తీసుకుంటే చెడ్డపేరు వస్తుందని, ఇకపై వారి చిట్టాలను విప్పుతామని పేర్కొన్నారు. క్రిమినల్ కేసులు ఉన్న కార్పొరేటర్లు అవిశ్వాసంలో ఎలా పాల్గొంటారని ప్రశ్నించారు. దీనిపై కలెక్టర్కు విన్నవించి న్యాయపోరాటం చేస్తామని తెలిపారు. ల్యాండ్ గ్రాబర్కు మేయర్ పీఠం ఇస్తే జవహర్ నగర్ సర్వనాశనమే అవుతుందని, ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఏకే మురుగేష్, జిట్టా శ్రీవాణిశ్రీనివాస్ రెడ్డి, మెట్టు ఆశాకుమారి, సంగీతారాజశేఖర్, శ్రీకాంత్, సతీష్ కుమార్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ చికిత్సలో జుట్టు రాలడంపై పరిష్కారం

- ఐఐఎమ్ రాంచీ పూర్వ విద్యార్థి రఘువీర్ సురూప



**ఖైరతాబాద్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** క్యాన్సర్ చికిత్స కీమోథెరపీతో జుట్టు రాలడం సమస్య పట్ల తాము పరిష్కారం చూపుతామని ఐఐఎమ్ రాంచీ పూర్వ విద్యార్థి రఘువీర్ సురూప అన్నారు. దీనిని స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ సొల్యూషన్స్ ద్వారా తగ్గించవ చ్చని అన్నారు. ఆయన స్థాపించిన స్టెమ్‌టెక్ మెడికల్ డివైజెస్, క్యాన్సర్ సంరక్షణ కోసం దేశ ప్రారంభ స్కాల్ప్ కూలింగ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయడాన్ని సోమవారం ప్రకటించారు. ఈ సందర్భంగా రఘువీర్ మాట్లాడుతూ గత 4 ఏళ్ళుగా తాము షార్క్ ట్యాంక్ అవకాశం ఎవా స్కాల్ప్ కూలింగ్ పరికరాన్ని నిశితంగా రూపొందించి అభివృద్ధి చేశామన్నారు. స్టెమ్‌టెక్ ప్రధాన పరికరం, ఆంకాలజిస్టులచే సిఫార్సు చేయబడిన ఎవా స్కాల్ప్ కూలింగ్ సిస్టమ్ కీమోథెరపీ క్యాన్సర్ రోగుల్లో జుట్టు రాలడాన్ని తగ్గిస్తుందన్నారు. ఈ వినూత్న వ్యవస్థ 5 రాష్ట్రాల్లోని 12 హాస్పిటళ్లలో అమలు చేయబడి గత సం.లో 1000 సెషన్‌లను నిర్వహించిందన్నారు. ఈ మెడికల్ ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూరియల్ స్పిరిట్ ను 'షార్క్ ట్యాంక్ ఇండియా-3' సోనీ లైవ్లో వీక్షించ వచ్చున్నారు.

## తెలంగాణ ప్రగతి దేశానికి ఆదర్శం

- ఐటీ ఎగుమతుల్లో తెలంగాణ అగ్రస్థానం
- మంత్రి శ్రీధర్ బాబు







**మహేశ్వరం, ఫిబ్రవరి19 (జనం సాక్షి) :** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాల హార్డ్ వేర్ పార్కులో అపోలో మైక్రో సిస్టమ్స్ (డిఫెన్స్) భూమి పూజ, ఫ్యాబ్ సిటీలో రీన్యూస్ సోలార్ ఎనర్జీ సిస్టమ్స్ ఎంవోయూ కార్యక్రమంలో ఐటీ మంత్రి డి. శ్రీధర్ బాబు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్ఆర్) పాల్గొన్నారు. రాష్ట్రాభివృద్ధిలో పారిశ్రామిక ప్రగతి కీలకం అన్నారు మంత్రి శ్రీధర్ బాబు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఐటీ ఎగుమతుల్లో దేశంలోనే నంబర్ వన్ స్థానానికి తెలంగాణ చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజాన్ సహ ముఖ్య అధికారులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు

## 21న సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ పర్యటన

- వేల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు!



**దౌల్తాబాద్ ఫిబ్రవరి 19(జనంసాక్షి):** కొడంగల్ నియోజకవర్గానికి 21న బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించి పలు అభివృద్ధి పనులు శంకుస్థాపన చేయనున్నారని దౌల్తాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పేర్కొన్నారు. రూ.2.945 కోట్లతో నిర్మించనున్న నారాయణపేట కొడంగల్-ఎత్తిపోతల పథకం, 360 కోట్లతో ప్రభుత్వ వెటర్నరీ కాలేజీ, 344.5 కోట్లతో డబుల్ రోడ్లకు బ్రిడ్జి నిర్మాణాలకు 224.50 కోట్లతో మెడికల్ నర్సింగ్ పిజియోథెరఫీ కాలేజీలకు, కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రిలో 220 టీచింగ్ కాలేజీకి, 213.20 కోట్లతో పంచాయతీరాజ్ రోడ్లకు, 40 కోట్లతో ఎన్ఆర్ఈజీఎస్ సీసీ రోడ్లకు, 30 కోట్లతో గవర్నమెంట్ ఇంజనీరింగ్ కాలేజీకి, 27.86 కోట్లతో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా మంజూరైన బీటీ రోడ్లకు, 14.26 కోట్లతో దౌలతాబాద్- బొంరాస్ పేట్ మండలాలలో జూనియర్ కాలేజీలకు నిధులు కేటాయించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు వెంకట్రావు, ఎంపిటిసి మంజుల దస్తప్ప, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్ రాములు, కోటం రాములు కిష్టప్పలు పాల్గొన్నారు.

# రహదారి విస్తరణ పనులు అస్తవ్యస్థం

- బాక్స్ డ్రెయిన్ల వద్ద ప్రమాద ఘంటికలు
- హెచ్చరిక బోర్డ్స్ లేవు.. ట్రాఫిక్ సిబ్బంది లేరు
- షాపింగ్ కాంప్లెక్స్ కోసం సులబ్ కాంప్లెక్స్ కూల్చివేత





**ఎల్బీనగర్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** విజయవాడ జాతీయ రహదారి 65 నెంబర్ రహదారి నిర్మాణం పనుల్లో ఆర్అండ్‌బి అధికారులు కాంట్రాక్టర్స్ నిర్లక్ష్యం కన్పిస్తోంది. విస్తరణలో 8 ఫ్లైఓవర్లు అండర్పాస్‌లు నిర్మాణం జరగబోతున్నాయి. 2021లో నిర్మాణం పనులకు 545 కోట్లు మంజూరయ్యాయి. పనులను కొన్ని నెలల క్రితం ప్రారంభించారు. రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలి. 200 ఫీట్లు రోడ్డు విస్తరణ జరగనున్నది. ఈ రహదారి నాలుగు లైన్ల వెడల్పు నుంచి ఆరు లైన్లకు మారింది. దీంతో వెడెల్పు నిర్మాణ పనులు చింతలకుంట నుంచి మల్కాపురం వరకు 25 కిలోమీటర్ల మేర విస్తరణ పనులు జరుగుతున్నాయి. అయితే ఈ పనుల పర్యవేక్షణ లేకపోవడంతో నిర్మాణ పనులకు వాహనదారులకు అసౌకర్యంగా మారింది.

వనస్థలిపురం పనామా చౌరస్తా హయత్ నగర్ అంబర్‌పేట, ఇనాంగూడ అబ్దుల్లాపూర్‌మేట్, బాటసింగారం ప్రాంతాలలో ఫ్లై ఓవర్స్ అండర్ పాస్‌లు నిర్మించనున్నారు. సర్వీస్ రోడ్లలో నిర్మిస్తున్న బాక్స్ డ్రైన్ల కోసం కాల్వ లాగా తొవ్వారు. బాక్స్‌డ్రైన్ పనులు పూర్తి అయ్యాక మట్టి పోసి గోతులను పుడ్చాలి. కానీ పూడ్చకుండా వదిలేచి పోయారు. ముందస్తు హెచ్చరిక బోర్డులు లేవు. ట్రాఫిక్ క్రమబద్దీకరణకు సిబ్బంది లేరు. వాహనం దారులు స్పీడ్‌గా వచ్చి గోతుల్లో పడుతున్నారు. సర్వీస్ రోడ్లలో డ్రైనేజ్ వాటర్ పోయే పెద్ద కాలువలు వద్ద ఎలాంటి బారికేడ్స్ పెట్టలేదు. రోడ్డుపై మట్టిని కుమ్మరిస్తున్నారు. ఆర్అండ్‌బీ ఇంజనీర్ పర్యవేక్షణా లోపంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. పనామా చౌరస్తాలో బస్టాప్‌లో ఉన్న సౌచలాయలను కూల్చివేశారు. దీంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. శ్రీకాకుళం, రాజమండ్రి, గుంటూరు, చెన్నయ్ నుంచి వచ్చే ప్రయాణికులు ఇక్కడ దిగుతారు. కేవలం షాపింగ్ కాంప్లెక్స్‌కు అడ్డమొస్తోందన్న సాకుతో కూల్చినట్టు తెలుస్తోంది. హయత్‌నగర్‌లో రోడ్‌మీద కమర్షియల్ షాప్స్ ఉన్నాయ్. వాటిని వదిలేసి ప్రజలకు ఉపయోగపడే సులభ్ కాంప్లెక్స్‌లు కూల్చడం వల్ల ప్రయాణికులు, పాదాచారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి ఈఎంసి గణపతి రెడ్డి పర్యవేక్షించి రోడ్ పనులను పరిశీలన చేసి తప్పులను సరిదిద్దాలని వాహనదారుల ప్రాణాలు కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. ట్రాఫిక్ జిహెచ్ఎంసి ట్రాన్స్కో వాటర్ వర్క్స్ టెలికాం బిఎస్ఎన్ఎల్ సంబంతిత అధికారులు సమన్వం చేసుకొని పని చేయాలనీ ప్రజలు కోరుతున్నారు.

# పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలి

- మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ విసి హాల్ లో ఏర్పాటుచేసిన జిల్లా టాస్క్ ఫోర్స్ సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. మార్చి 3వ తేదీన బూత్ స్థాయి లో పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. నాలుగు నుండి 6వ తేదీ వరకు ఇంటి ఇంటికీ వెళ్లి, ఆశావర్కర్లు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. హై రిస్క్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. హై రిస్క్ ప్రాంతాలైన మురికివాడలు, సంచార జాతులు, ఇటుక బట్టీలు, నిర్మాణ స్థలాలలో నివసిస్తున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ పోలియో బూతులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఐదు సంవత్సరాల లోపు చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కలు వేసేలా చూడాలన్నారు. చిన్నారులకు పోలియో వ్యాధి సోకకుండా ఉండేందుకు ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం లో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని అన్నారు. ప్రసార మాధ్యమాల ద్వారా కూడా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. విద్యాశాఖ అధికారులు విద్యార్థులతో పోలియో మీద ర్యాలీలు నిర్వహించాలని అన్నారు. జిహెచ్ఎంసి పరిధిలోని మున్సిపల్ కమిషనర్ ల సహాయంతో పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మసీదు, దేవాలయాలలో, సినిమా ధియేటర్లలో, రైల్వేస్టేషన్లలో, పోలియో చుక్కల గురించి అనౌన్స్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి రఘునాథ స్వామి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సరస్వతి, శిశు సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి, వైద్యాధికారులు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సమయపాలన పాటించని రెవెన్యూ అధికారులు






**దౌల్తాబాద్ ఫిబ్రవరి 19(జనంసాక్షి) :** రెవెన్యూ కార్యాలయంలో అధికారులు,సిబ్బంది సమయ పాలన పాటించడం లేదు. ఉదయం 10.30 గంటలకే విధులకు హాజరు కావాల్సి ఉండగా గంటల తరబడి ఆలస్యంగా వస్తున్నా పట్టించుకునే వారే లేరు. కార్యాలయ బాసే ఆలస్యంగా వస్తుండడంతో సిబ్బంది వారినే అనుసరిస్తున్నారు.తరచూ విధులకు ఆలస్యంగా వెళ్తుండటంతో కార్యాలయాల వద్ద ప్రజలకు ఎదురుచూపులు తప్పడం లేదు. తహశీల్దార్ కార్యాలయానికి మధ్యాహం 12:00 గంటల వరకు అధికారులు, సిబ్బంది విధులకు హాజ రు కాలేదు. కుర్చీలు ఖాళీగా కనిపిస్తూ దర్శనమిచ్చాయి.

ఎన్నో ఆశలతో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చినా వారి సమస్యలు వినేవారు లేకపోవడంతో చేసేదేమీ లేక నిరుత్సాహంతో వెనుదిరుగుతున్నారు. మధ్యాహ్నం 12:00 అవుతున్న మండల రెవెన్యూ కార్యాలయం కుర్చీలు దర్శనమిస్తున్నాయంటే ఈ శాఖ అధికారుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా సమయపాలన పాటించని ఉద్యోగుల ను గుర్తించి సస్పెండ్ చేయాలని అక్కడి ప్రజలు పై అధికారులను కోరుకుంటున్నారు.

# ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంతో ప్రయోజనం పొందండి





## జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 19(జనం సాక్షి):** సంప్రదాయ చేతి వృత్తులవారిని, హస్త కళాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తూ వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ సూచించారు. సోమవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని తిరుమల ఫంక్షన్ హాల్ లో పీ.ఎం విశ్వకర్మ పథకంపై ఎంఎస్ఎంఈ (మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ప్రైజెస్), జిల్లా పరిశ్రమల కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం ఉద్దేశాలు, ప్రయోజనాలను కలెక్టర్ వివరిస్తూ అర్హులైన విశ్వకర్మలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విశ్వకర్మలు తయారుచేసే వస్తువులకు సరైన మార్కెటింగ్ వసతి లభించేలా ఎం.ఎస్.ఎం.ఈ కృషి చేస్తుందని పేర్కొన్నారు. అభ్యర్థులు రిజిస్ట్రేషన్ తేదీ నాటికి 18 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలన్నారు. గత ఐదేండ్లలో స్వయం ఉపాధి/వ్యాపార అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా రుణాలు పొందినవారు ఈ పథకానికి అర్హులు కాదన్నారు.

అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.. 18 ఏళ్ల లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తులు, అసంఘటిత రంగంలో కుటుంబ-కేంద్రీకృత సంప్రదాయ వ్యాపారాలలో నైపుణ్యం లేదా చేతివృత్తుల పనిలో నిమగ్నమై ఉన్నవారు, స్వయం ఉపాధి పొందిన వ్యక్తులుగా విశ్వకర్మ పథకం ద్వారా సహాయం పొందేందుకు అర్హులు అని జిల్లాలోని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ విశ్వకర్మ పథకం అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జీఎం ఇండస్ట్రీస్ రవి కిరణ్, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి శ్రీధర్ జి, లీడ్ బ్యాంకు మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే, కామన్ సర్వీస్ సెంటర్ మేనేజర్ శివ, అదనపు డిఆర్డిఏ లక్ష్మీనారాయణ, నాగర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, ఈడియం నరేష్, డిపిఎం అరుణ, మెప్మా మేనేజర్, సీఎస్సీ ఆపరేటర్లు, ఔత్సాహిక విశ్వకర్మలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ ఔదార్యం

## 200 ప్లాస్టిక్ కుర్చీల బహూకరణ



**దౌల్తాబాద్ ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** దౌల్తాబాద్ మండల పరిధిలో హైమద్ నగర్ గ్రామ మజీద్ కమిటీ సభ్యులకు 200 కుర్చీలను మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ సహకారంతో దౌల్తాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రణం శ్రీనివాస్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫారుక్ సబ్ అంటేనే ప్రత్యేక గుర్తింపు గతంలో ఇచ్చిన మాట ప్రకారం 200 కుర్చీలను పంపిణీ చేశారు. సేవా గుణం కలిగిన ప్రతి ఒక్కరు సేవ చేయాలని ప్రజలలో గుర్తింపు తెచ్చుకోవాలని ధనం కన్నా గుణం ముఖ్యమని గత నెల రోజుల క్రితం అనారోగ్యానికి గురి అయినటువంటి ఎమ్మెల్సీ ఫారక్ హుస్సేన్ త్వరగా కోలుకొని ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని భగవంతుని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బండారు దేవేందర్,కో ఆప్షన్ హైమద్, ఎంపీటీసీ తిరుపతి, రవి, మంజూర్, మసీదు కమిటీ సభ్యులు మోల్ సాబ్, పాషా, రఫీ, ఆలీ, పటాన్, ఆలీ, బషీర్, పాల్గొన్నారు.

# స్వంత గూటికి ఆడెపు చంద్రయ్య, కౌన్సిలర్ నరేందర్

## కొమ్మూరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



**చేర్యాల ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** చేర్యాల పట్టణానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు కొమువెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్య, స్థానిక 5వ వార్డు కౌన్సిలర్ ఆడెపు నరేందర్ లు స్వంత గూటిలో చేరారు. సోమవారం పట్టణంలోని కొమ్మూరి నివాసంలో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ సొంత పార్టీలోకి రావడం ఎంతో ఆనందంగా అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తామని వచ్చే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో అధికారంలోకి తీసుకురానికి తమ వంతు పాత్ర పోషిస్తామని అన్నారు. వారితో పాటు గ్రంధాలయం మాజీ చైర్మన్ నాగుల వెంకటేశం, ఆడెపు మహేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మాజీ ఎమ్మెల్యే నాగపురి రాజలింగం, పూర్మ ఆగంరెడ్డి, చేర్యాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల చిరంజీవులు, జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, కొమ్ము రవి, దాసరి శ్రీకాంత్, గద్దల మహేందర్, తళ్ళపల్లి వెంకట్ గౌడ్, కాటం మల్లేశం, ఇర్రి రాజేశ్వర్ రెడ్డి, సూర్ణ శ్రీకాంత్, కాశెట్టి ఉపేందర్, తాళ్లపల్లి వీరేందర్, రంగు శంకర్, భూమని బాల్ రాజు, యాదగిరి, మల్లేష్, ఎర్రబచ్చల శ్రీకాంత్, ప్రకాశ్ యాదవ్, క్రాంతి, మహెందర్, పిడుగు రమేష్, రఘు, రాజు, శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచానికి ధీటుగా పాలమూరు విద్యార్థులు ఎదగాలి


## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)** పోటీ ప్రపంచంలో పాలమూరు విద్యార్థులను ప్రపంచానికి ధీటుగా తయారు చేయాలని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. 2012-14 సమయంలో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడుతున్న సమయంలో నాటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి , నాటి రాష్ట్ర మంత్రి డికె అరుణ ని కలిసి పాలమూరు విశ్వవిద్యాలయం ఆవశ్యకతను వివరించి, మహబూబ్ నగర్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టి లో ఉంచుకొని పార్టీలకు అతీతంగా కనీసం అవసరాలకు సంబంధించి హాస్టల్, తరగతి గదుల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని, దీంతో కొంత అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు. రూసా నుండి మంజూరు అయిన 100 కోట్లు రూపాయలు పాలమూరు యూనివర్సిటీకి ఆక్సిజన్ లాంటిదని, వెనుక బడిన పాలమూరు జిల్లా కు పెద్దమొత్తంలో నిధులు మంజూరు కావడం మహబూబ్ నగర్ జిల్లా విద్యార్థులకు ఎంతో మేలు చేకూరుతుందని ఆయన ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి ఈ విశ్వవిద్యాలయానికి 50 నుంచి 100 కోట్లు నిధులు మంజూరు చేయించేదుకు కృషి చేస్తానని, పాలమూరు యూనివర్సిటీ లో పిజిలో రాబోయే రోజుల్లో అవసరమైన సైన్స్, కంప్యూటర్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానికల్ లాంటి ఎన్నో కొత్త ఫీచర్లతో పిజి సబ్జెక్టు లను అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తానని, రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కేంద్రం ప్రభుత్వంలో ఉన్న పెద్ద నాయకులను, విద్యాశాఖ మంత్రిని కలిసి అధిక మొత్తంలో నిధులు మంజూరు చేసేందుకు ప్రయత్నాలు చేస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎల్బి లక్ష్మీకాంత్ రాథోడ్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పిండి పవన్ కుమార్, వివిధ శాఖల ప్రిన్సిపాల్స్ డాక్టర్ చంద్రకిరణ్, డాక్టర్ సుజాత, డాక్టర్ బషీర్ అహ్మద్, డాక్టర్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# ఆగని అవినీతి!

## ఏసీబీ వరుస దాడులతో ఉద్యోగుల్లో వణుకు

- ఏసీబీ దాడులతో అన్ని శాఖల్లో కలకలం
- రెండు నెలల్లో 6 మంది అవినీతి అధికారులను మట్టుపెట్టిన వైనం






**మహబూబ్ నగర్ బ్యూరో (జనంసాక్షి) :** ఏసీబీ అధికారుల వరుస దాడులతో ప్రభుత్వ ఉద్యోగుల్లో ఒక్కసారిగా వణుకు పుట్టింది. రెండేళ్లుగా ఏసీబీ దాడులు లేకపోవడంతో అవినీతి అధికారులకు అడ్డు లేకుండా పోయింది. దీంతో రెండేళ్ల తర్వాత కొత్త ప్రభుత్వం రాగానే ఏసీబీ పనితీరుకు మెరుగు పెట్టి దాడుల్ని వేగవంతం చేసింది. రెండు నెలల్లో ఆరు మంది అవినీతి అధికారులను ఏసీబీ పట్టుకుంది. దీంతో ప్రభుత్వ ఉద్యోగులు భయంతో వణికి పోతున్నారు. ఏ ప్రభుత్వ కార్యాలయంలో చూసిన ఉద్యోగుల మధ్య ఏసీబీ దాడుల చేర్చే వినిపిస్తుంది. కొంతమంది ఉద్యోగులు సెల్ ఫోన్లు స్విచ్ ఆఫ్ చేసుకోగా, మరికొంతమంది ఎదుటి వ్యక్తులతో మాట్లాడేందుకు భయపడుతున్నాను. ఉద్యోగులు డ్యూటీలకు వచ్చి ఎప్పుడు ఈరోజు గడిచి పోతుందా అన్నట్లు పనిచేసుకొని వెళ్ళిపోతున్నట్లు తెలుస్తుంది. ఏదైనా విషయం మాట్లాడాలని సమస్య ఉన్నవాళ్లు ప్రభుత్వ అధికారులకు ఫోన్ చేస్తే తర్వాత మాట్లాడదాం ... ఇప్పుడు నేను పని మీద ఉన్న... అంటూ అధికారులు, ఉద్యోగులు దాటవేస్తున్నాట్లు సమాచారం. 2 నెలలలో 6 మంది అవినీతి అధికారులను ఏసీబీ పట్టుకోగా అందులో ముగ్గురు ఖాకిలే ఉన్నారు. దీంతో ఆ శాఖ పనితీరు ఎలా ఉందో అర్థం అవుతుంది. మొదట నవాపేట ఎస్సై పురుషోత్తం పై ఎక్కువ మొత్తంలో ఫిర్యాదులు రాగా అతనిపై దృష్టి పెట్టి ఓ భూమి సెటిల్మెంట్లో లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. అనంతరం జడ్చర్ల ఎక్సైజ్ సిఐ బాలాజీ, కల్వకుర్తిలో రెవెన్యూ అధికారి, ఐజలో విద్యుత్ ఉద్యోగి, మహమ్మదాబాద్ లో ఎస్సై లతో పాటు మహబూబ్ నగర్ మున్సిపల్ ఏఈ పృథ్వి ని మెట్టుగడ్డ ప్రాంతంలో పట్టుకున్నారు. దీంతో ప్రభుత్వ ఉద్యోగుల్లో భయం మొదలైంది. ఏసీబీ అధికారులు ఎప్పుడు ఎవరిపై దాడులు చేస్తారోనని ప్రభుత్వ ఉద్యోగులు భయంతో వణికి పోతున్నారు. అవినీతి అధికారులపై ఏసీబీ అధికారులకు ఫిర్యాదులు వెలువెత్తు తున్నాయని తెలుస్తోంది. ఈ ఫిర్యాదులను పరిశీలించి చర్యలు తీసుకునేందుకు ఏసీబీ అధికారులు నిఘా పెట్టినట్లు సమాచారం.



కార్యాలయంలోకి కొత్త వ్యక్తులు ఎవరైనా వస్తే వెంటనే ఉద్యోగులు గుసగుసలాడుకుంటూ కుర్చీలో నుంచి లేచి బయటకు వెళ్తున్నారని పనుల కొరకు వివిధ కార్యాలయాలకు వెళ్లే ప్రజలు చెప్పుకుంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఉద్యోగులు అన్ని సక్రమంగా ఉన్న ఫైళ్లను మాత్రమే చూస్తున్నట్లు సమాచారం.




### లంచం ఇవ్వద్దు అడిగితే మాకు చెప్పండి

**ఏసీబీ డిఎస్పి కృష్ణ గౌడ్**

ప్రభుత్వ అధికారులకు, ఉద్యోగులకు ఎవరు లంచం ఇవ్వవద్దని, ఎవరైనా అడిగితే వెంటనే మాకు సమాచారం ఇవ్వాలని మహబూబ్ నగర్ రేంజ్ ఏసీబీ డిఎస్పి కృష్ణ గౌడ్ తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని, ఏసీబీ అధికారులకు సమాచారం ఇస్తే తమ పనులు ఆగిపోతాయని ఆందోళన చెందవలసిన అవసరం లేదని, మీ పనిలో నిజాయితీ ఉంటే పని ఆగదని, మీరు ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇస్తున్నారు. అవినీతి అధికారులపై ఎవరైనా ఫిర్యాదు చేయాలనుకుంటే హైదరాబాద్ ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 కు కాల్ చేయవచ్చని, లేదా నేరుగా కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేయవచ్చని ఆయన తెలిపారు.

# అమ్మవారి ఆశీస్సులు తెలంగాణ ప్రజలపై ఉండాలి

## మంత్రి జూపల్లి కృష్ణారావు



**గద్వాల నడిగడ్డ, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** శ్రీ జోగులాంబ అమ్మవారి ఆశీస్సులు తెలంగాణ ప్రజలపై ఉండాలని రాష్ట్ర అబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం ఐదవ శక్తిపీఠం అలంపూర్ శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయం సందర్శించుకున్న మంత్రికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర దేవాలయాలలో అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. అనంతరం షాహి ఫైల్వాన్ దుర్గా సందర్శించి చద్దర్ బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లు రవి,జిల్లా జడ్పీ చైర్ పర్సన్ సరిత, జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్, జిల్లా ఎస్పీ రితిరాజ్, వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి , అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచకుల్ల దామోదర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం అగ్నిపత్ ను వెంటనే రద్దు చేయాలి

## టీపిసిసి అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం 2022 జూన్ 14న తెచ్చిన అగ్నిపత్ పథకం సైనికులకు మోసం చేసే విధంగా ఉందని టీపీసీసీ అధికార ప్రతినిధి , టి పి ఆర్ టి యు వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు . మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2022 జూన్ 14న అమల్లోకి తెచ్చిన అగ్నిపత్ పథకాన్ని సెప్టెంబర్ 2022 లో అమలు చేస్తామని ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు . ఇప్పటివరకు సైన్యంలో 1 లక్ష 60 వేల ఖాళీలు ఉన్నాయని వాటిని వెంటనే భర్తీ చేయాలి ఆయన డిమాండ్ చేశారు . 2019. 2020. 2021 లో సైనికుల ఖాళీల భర్తీ చేయలేదని, దేశవ్యాప్తంగా 19 లక్షల 64 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి వెంటనే వీటిని భర్తీ చేయాలన్నారు. అగ్నిపత్ పథకం నిరుద్యోగులను మోసం చేసే పథకమని మా పార్టీ అధినేత రాహుల్ గాంధీ ఆరోజులుండే వ్యతిరేకిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కావున ఈ అగ్నిపత్ పథకాన్ని వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహరి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ బాధితులకు అండగా ఉంటుంది



**వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుందని బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పి రక్షిత కె మూర్తి, అన్నారు సోమవారం నాడు వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ రక్షిత కె మూర్తి, ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా నలుమూలల నుంచి మొత్తం 10 మంది పిర్యాదుదారులు రావడం జరిగినదని,వారిలో పరస్పర గొడవలు 1,భార్యాభర్తల ఫిర్యాదులు 2,భూ తగాదా ఫిర్యాదులు 7.అందినట్లు తెలిపారు.

# కొనేరును శుభ్రం చేసిన స్వయం సేవకులు



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** నారాయణపేట మండలం ఎక్లాస్పూర్ తిమ్మప్ప (పేదల తిరుపతి)స్వామి జాతర ఉత్సవాలను పురస్కరించుకొని భక్తుల కోనేటి నీటి సౌకర్యం కొరకు గ్రామంలోని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ కార్యకర్తలు దాదాపు 60 మంది చిన్నారులు, యువకులు పాల్గొని కోనేరులో ఉన్నటువంటి బురద మట్టిని, రాళ్లను,ప్లాస్టిక్ వ్యర్థాలను, ముళ్ళ పదాలను తొలగించి భక్తితో శ్రమదానం చేసి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో గోవిందరాజుల స్వామి గ్రామ వికాస సేవ సమితి అధ్యక్షులు వేముల మధుసూదన్ రెడ్డి ,ఆర్ ఎస్ ఎస్ మండల సహ కార్యవాహ కమ్మరి అంజప్ప, దేశాయి బన్నప్ప, బండ గుండ రాజేందర్ రెడ్డి, లోకేశ్వర్ రెడ్డి, పోర్ల నరసింహులు దేశాయి హరికృష్ణ రామకృష్ణా రెడ్డి మల్లేష్ గౌడ్ మరియు గ్రామ ఎంపీటీసీ సభ్యులు బండ గుండ చిన్నారాంరెడ్డి తో పాటు ఆర్ ఎస్ ఎస్ స్వయంసేవకుల బృందం పాల్గొని శ్రమసేవను స్వామివారి సన్నిధానంలో చేసి భక్తిని చాటుకున్నారు

## భరోసా సెంటర్కు వచ్చే బాధితులకు ధైర్యం కల్పించాలి : జిల్లా ఎస్పీ యోగేష్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** భరోసా కేంద్రానికి వచ్చే వారికి ధైర్యం చెప్పాలని ఎస్పీ.యోగేష్ గౌతం అన్నారు. నారాయణపేట భరోసా సెంటర్ నూతన టీం సభ్యులు సోమవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ నీ ఎస్పీ కార్యాలయంలో పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.వాటికి ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు భరోసా సెంటర్ కు వచ్చే వారు హింసకు గురి అయిన బాధితులు పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రులకు దూరంగా ఉండే వారు రావడం జరుగుతుందన్నారు. అలాగే అత్యాచారం, పోక్సో చట్టం కేసుల బదితులందరు పోలీస్ స్టేషన్లలో కేసుల అనంతరం మహిళ ఎస్సై ఆధ్వర్యంలో 161, 164 ఐ పిసి స్టేట్మెంట్ల రికార్డు కొరకు భరోసా సెంటర్ కు వస్తుంటారని వారికి సరైన మెడికల్ సదుపాయం, భరోసా ధైర్యం కల్పించి, కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. ఈ సెంటర్ మహిళా ఎస్సై ఆధ్వర్యంలో పని చేయడం జరుగుతుందని అన్ని సదుపాయాలు సమకూర్చడం జరుగుతుందని స్టేట్ ఉమెన్ సేఫ్టీ వింగ్ అధికారుల సూచించిన జాబ్ చార్ట్ ప్రకారం విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని అన్నారు.బాధితులకు ధైర్యం చెప్పి భరోసా కల్పించాలని భరోసా టీం సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కం కో ఆర్డినేటర్ ప్రమీల, సపోర్ట్ పర్సన్ దేవి, రిసెప్షనిస్ట్ రాధిక తదితరులు ఉన్నారు

## కరాటేలో ద్వారక విద్యార్థుల ప్రతిభ

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనంసాక్షి):** నారాయణపేట లో డ్రైగన్ శోటో ఖాన్ కరాటే -దు - స్పోర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్ట్ గ్రిడింగ్ పోటీల్లో ద్వారక సెంట్రల్ స్కూల్ విద్యార్థులు అసమాన ప్రతిభ కనబరిచి బెల్టులు సాధించారు. కరాటే సంస్థ వ్యవస్థాపకులు సలాం బిన్ ఉమర్ మాట్లాడుతూ కరాటే నేర్చు కోవడం వలన మనలను మనము రక్షించు కుంటామనీ, శరీర దారుఢ్యము పెరుగుతుం దనీ, జ్ఞాపకశక్తి పెరుగుతుందనీ, చదువులో రాణిస్తారనీ అన్నారు.ఈ కరాటే నేర్చుకుని ఎస్. జి. ఎఫ్. (స్కూల్ గేమ్స్లో) రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమములో రవీందర్, గోపాల్ రాథోడ్, మాట్లాడుతూ కరాటే కొరకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయనీ తెలిపారు. ఈ కార్యక్రమములో ఎగ్జామినర్ సి.అమ్రేష్, సెక్రటరీ షేక్ అబ్దుల్ సలాం, టోర్నమెంట్ ఇంచార్జ్ కురేషి మొహమ్మద్ సలీం, కరాటే మాస్టర్ల ధర్మేంద్ర .అశోక్, జయ, అనిల్ ,అక్షయ, అక్షర, వైష్ణవి, సిరి వెన్నెల, నిషిత్, సాదియా మరియు కరాటే విద్యార్థుల ఉన్నారు.

# బీరప్ప బండారు ఉత్సవాలకు పోటెత్తిన భక్తులు

## దర్శించుకున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మఖ్తల్ ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** మఖ్తల్ పట్టణంలోని సంత బజార్ వద్ద బీరప్ప బండారు ఉత్సవాలకు వేలాది సంఖ్యలో భక్తులు పోటెత్తారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తోపాటు కాంగ్రెస్ నేతలు, మాజీ ఎమ్మెల్యే చిట్టెం, రాజుల ఆశిరెడ్డి, బీజేపీ నేత బి.కొండయ్య, ఇతర పార్టీల నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీరప్ప స్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం బండారు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉత్సవాల్లో ప్రధానమైన బీరప్ప బండారు సందర్భంగా ఆదివారం రాత్రి నుంచే ఆలయ పరిసరాల్లో మాదాసికుర్వ సభ్యులు చేరుకుని, సోమవారం ఉదయం స్వామివారిని దర్శించుకుని, బండారు చల్లుకున్నారు. బండారు అత్యంత పవిత్రమైనదని, అన్ని సమస్యలను గట్టెక్కిస్తుందని ప్రగాఢ విశ్వాసం అని తెలిపారు. ఆలయ పరిసరాల్లోనే కాకుండా చుట్టుపక్కల, కాలేజీ గ్రౌండ్ లో సైతం పెద్ద ఎత్తున భక్తులు తాత్కాలిక ఆవాసం ఏర్పాటు చేసుకుని, బండారు ఉత్సవాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గణేశ్ కుమార్, కోళ్ళ వెంకటేష్, కట్టా సురేశ్ గుప్తా,రవి కుమార్, కావలి తాయప్ప, కల్లూరి గోవర్ధన్, మాదాసికుర్వ సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి19, జనంసాక్షి:** నిర్మల్ జిల్లా కేంద్రంలో బెస్తవార్ పేట్ లో గల జుమ్మెరాత్ పేట్ ప్రభుత్వ పాఠశాలలో కేంద్ర ప్రభుత్వ పథకం (PM-SHRI) (40.50 లక్షల) నిధుల ద్వారా అదనపు గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ మేరకు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. అనంతరం మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తాను అన్నింటికంటే విద్యకే ముఖ్య ప్రాధాన్యత ఇస్తానని రాబోవు రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో నిర్మల్ నియోజకవర్గంలో విద్యా రంగాన్ని బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో తరలివెళ్లిన ప్రభుత్వ విద్యా సంస్థలు తిరిగి రప్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు RDO, స్థానిక కౌన్సిలర్, మున్సిపల్ కమిషనర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 19, (జనంసాక్షి) :** బెల్లంపల్లి మండలం పెర్కపల్లి, బట్వాన్ పల్లి, మన్నెగూడెం గ్రామాలలో సోమవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పదేళ్ల వెనక్కు పోయిందని అన్నారు. గత ప్రజాప్రతినిధులు కమిషన్ల కోసమే తప్ప అభివృద్ధిపై దృష్టి సారించలేదని అన్నారు. ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదంతో ఎమ్మెల్యేను అయ్యానని బెల్లంపల్లి నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి బాటన నడిపిస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో బెల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగతి సత్యనారాయణ, బెల్లంపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ సూరిబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రాంచందర్, టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి, నాయకులు రాంటెంకి నిర్మల హరికృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత ఛత్రపతి శివాజీ చూపిన బాటలో నడవాల..

### ఎమ్మెల్యే యేలేటి యేలేటి మహేశ్వరెడ్డి



**నిర్మల్ బ్యూరో, ఫిబ్రవరి19, జనంసాక్షి:** యువత ఛత్రపతి శివాజీ చూపిన బాటలో నడవాలని నిర్మల్ ఎమ్మెల్యే యేలేటి మహేశ్వరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శివాజీ చౌక్ లో ఛత్రపతి శివాజీ జయంతిని పురస్కరించుకుని శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదర్శప్రాయుడు,భరతమాత ముద్దు బిడ్డ ,ధైర్యానికి,దేశభక్తి కి,ధీరత్వానికి ,మారుపేరు ప్రతీ ఒక్కరూ శివాజీ మహా రాజ్ ని ఆదర్శం గా తీసుకుని ఆయన చూపిన బాటలో నడవాలని, అన్నారు. చిన్ననాటి నుండే శివాజి మహరాజ్ దేశం కోసం ,దేశ ప్రజల కోసం,చేసిన ఎన్నో గెలుపొందిన యుద్ధలు ,త్యాగాలను , స్త్రీ లా పట్ల ఉన్న గౌరన్ని,ఇలా ఆయన చరిత్రను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని అన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు అంజుకుమార్ రెడ్డి, మెడిసెమ్మె రాజు.అయ్యన్నగారి రాజేందర్, రావుల రాంనాథ్, సమ్మె రాజేశ్వరెడ్డి, భూపాల్ రెడ్డి,వివిధ కుల సంఘాల నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లను సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట జనంసాక్షి ( ఫిబ్రవరి 19)** నర్సంపేట పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అడ్మిషన్ల ప్రక్రియ కొరకై కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అంతే కాకుండా డిగ్రీ కళాశాలలో ఉన్న సమస్యలను పరిష్కరించడమే కాకుండా కళాశాల అభివృద్ధి కోసం నిధులను మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# తల్లులకు బంగారం సమర్పించిన మంత్రులు

### మేడారం లో మీడియా పాయింట్ ను ప్రారంభించిన రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్క,సమాచార శాఖ కమిషనర్

- హనుమంతరావు,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- 6వేల ఆర్టీసీ బస్సులతో జాతరకు వచ్చే ప్రయాణులకు సౌకర్యాలు
- 2 కోట్ల మంది భక్తులు జాతరకు తరలి రానున్నారు
- ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది





**ములుగు ప్రతినిధి(మేడారం)ఫిబ్రవరి19,(జనంసాక్షి):** మేడారం లో హెలిప్యాడ్ ద్వారా మేడారం చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ మరియు పౌర సమాచార సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి స్వాగతం పలికిన రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మరియు జిల్లా అధికారులు,అనంతరం తల్లులకు మంత్రులు తులాభారం లో కూర్చొని ఎత్తు బంగారం సమర్పించారు.శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క,అనంతరం జాతర ఏర్పాట్ల గురించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూరెండు సంవత్సరాల కొకసారి జరిగే సమ్మక్క సారలమ్మ జాతర అద్భుతంగా జరుగుతుంది. 70 రోజుల క్రితం మార్పు కోసం ప్రజల దీవెన తో సమ్మక్క, సారక్క తల్లుల దీవెనలతో తెలంగాణాలో ఇందిరమ్మ రాజ్యం వచ్చింది.సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో స్థానిక శాసనసభ్యులు సీతక్క ఆధ్వర్యంలో కానీ వినీ ఎరుగని రీతిలో జాతర జరుగుతుంది.ఇప్పటి వరకు దాదాపు 50 లక్షల మంది భక్తులు అమ్మవార్లను దర్శనం చేసుకోవడం జరిగింది.ఒక పక్క అసెంబ్లీ నడుస్తున్న భక్తుల సౌకర్యం కోసం సీతక్క నిత్యం జాతర పనులను పర్యవేక్షిస్తూ అన్ని ఏర్పాట్లు చేసింది.అంటే ప్రభుత్వానికి, ప్రజల పట్ల భక్తుల పట్లఎంతో చిత్త శుద్ధి ఉందో తెలుస్తుంది.గత ప్రభుత్వం మేడారం జాతరకు 75 కోట్లు కర్చుపెడితే ఈ ప్రభుత్వం నష్టాలలో ఉన్నా 110 కోట్లు మంజూరు చేసింది.ఈనెల 21 నుండి 26 వరకు ఘనంగా జాతర ని నిర్వహిస్తున్నాం..ఇంకా 2 కోట్ల మంది భక్తులు జాతరకు తరలి రానున్నారు.భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్నీ ఏర్పాట్లు చేసింది.గత ప్రభుత్వంలో 3వేల బస్సులు నడిపితేఈ ప్రభుత్వం లో 6వేల ఆర్టీసీ బస్సులు జాతరకు నడుపుతున్నాం.ఎన్నికల హామీలలో చెప్పిన విధంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం.జీరో టిక్కెట్టుపై ఇప్పటి వరకు 17 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారు.జాతర నిర్వాహనకు 16 వేల మంది అధికారులు పనిచేస్తున్నారు. పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపి 4వేల మంది పారిశుధ్య కార్మికులను నియమించాం,గతం మేడారం జాతరపై అనుభవం ఉన్న ఐదుగురు ఐఏఎస్ ,ఐపీఎస్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగింది.జాతరకు అనుసంధానం అయ్యే సుమారు 270 కిలో మీటర్ల రోడ్లు నూతనంగా నిర్మించాం.ప్రజలు కోరుకున్న ఇందిరమ్మ రాజ్యం వచ్చింది ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా ప్రభుత్వం చూస్తుంది.ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.ప్రజల సౌకర్యార్థం మంచి నీరు,టాయ్ లెట్ లు వేల సంఖ్యలో ఏర్పాటు చేశాం.ఈ 4రోజులలో 2కోట్ల మంది భక్తులు దర్శించుకునే అవకాశం ఉంది.భక్తులు అధికారులకు సహకరించి నిదానంగా దర్శించుకొని తమ మొక్కులు చెల్లించుకోవాలి.గత ప్రభుత్వం లో నష్టపోయిన మీ కోరికలను రాబోయే 5సంవత్సరాలలో సిఎం రేవంత్ రెడ్డి సహకారం తో నెరవేరాలని అమ్మవార్లను కోరుకుందాం.మంత్రి సీతక్క మాట్లాడుతూ జిల్లా ఇంఛార్జి మంత్రి గా ఉన్న నిరంతరం జాతర పనులను పర్యవేక్షిస్తూ సహకరించిన మంత్రులకు అమ్మవార్ల ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్న ఇప్పటికే పెద్ద ఎత్తున భక్తులు దర్శనం కోసం తరలిరావడం జరిగింది.అన్ని శాఖల అధికారులు రెండు నెలల నుండి నిరంతరం వీధులలో ఉండి జాతర ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు,వీఐపీ లు అధికారులకు పోలీసులకు సహకరించాలి.1996 సంవత్సరం లోనే రాష్ట్ర పండుగ గా గుర్తింపు లభించింది.కేంద్ర ప్రభుత్వం కుడా గుర్తించాల్సి ఉంది.ములుగు జిల్లా ప్రజలు సహకరించాలి అధికారులు జాతర వీధులలో ఉన్నందున స్థానిక ప్రజా ప్రతినిధులు జిల్లా లో ఉన్న చిన్న చిన్న సమస్యల పరిష్కరించాలి.మేడారం జాతరకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి తో పాటు క్యాబినెట్ మంత్రులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జాతర పూర్తయిన తర్వాత ఖర్చులన్ని ప్రజల ముందు పెడతాం.మిగిలిన డబ్బులతో మేడారం జాతరకు శాశ్వత ఏర్పాట్లు చేస్తాం.అమ్మవార్ల సేవలో ఉన్న అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరంమేడారం జాతర లో పది లక్షల అంచనా వ్యయం ఏర్పాటు చేసిన తో మీడియా పాయింట్ ను ప్రారంభించిన రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి సీతక్క సమాచార శాఖ కమిషనర్ హనుమంతరావు,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కలిసి ప్రారంభించారు.







# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై పీడీ యాక్ట్: సీపీ

- చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు, పిడి యాక్ట్ అమలు తప్పదు
- ఏసీపీ ఆఫీస్, మంచిర్యాల పట్టణ, మహిళా పోలీస్ స్టేషన్ పోలీస్ స్టేషన్ సందర్శించిన సీపీ
- మంచిర్యాల గోదావరి వద్ద గల సమ్మక్క గద్దెలను సందర్శించి జాతర ఏర్పాట్ల పై పరిశీలన



**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి19,(జనంసాక్షి) :** రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ ఎం.శ్రీనివాసులు ఐపీఎస్., పోలీస్ అధికారులతో కలిసి మంచిర్యాల గోదావరి వద్ద జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల ను పరిశీలించి పోలీస్ అధికారులకు ఆలయ కమిటీ సభ్యులకు సూచనలు ఆదేశాలును జారీ చేయడం జరిగింది. అనంతరం మంచిర్యాల ఏసిపి ఆఫీస్ మంచిర్యాల పట్టణ పోలీస్ స్టేషన్ మరియు మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్లను సందర్శించి, పరిసరాలను పరిశీలించారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ గతంలో ఉన్న నేరస్థులకు, భూ కబ్జాలకు పాల్పడి పలు రకాల కేసుల్లో ఉండి ప్రస్తుతం సత్ప్రవర్తనతో, నేర పూరిత జీవితానికి దూరంగా ఉండి మంచి జీవితం గడుపుతున్న వారికి మంచిగా మారేందుకు అవకాశం ఇస్తామని రౌడీ షీట్స్ ఉంటే చట్టపరిధిలో తీసివేస్తాం అని సీపీ గారు తెలిపారు. రౌడీ షీటర్, భూకబ్జాలు, దౌర్జన్యాలకు పాల్పడే వారిపై, పీడీఎస్ అక్రమ రవాణా, గుడుంబా, గంజాయి రవాణా పై ప్రత్యేకంగా నిఘా ఉంటుందని చట్ట వ్యతిరేకమైన కార్యకర్తలు చేసి ఇంటి వారు నేను ఉపేక్షించేది లేదని పిడి యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటి నుండి ఎలాంటి చట్ట విరుద్ధమైన చర్యలు చేప్పట్టిన సహించేది లేదని తెలిపారు. సమ్మక్క,సారలమ్మ జాతర వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాల ఏర్పాట్లు, దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బంది కలగాకుండా భారీ కెట్స్ ఏర్పాట్లు జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు, భక్తుల సౌకర్యం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు, జాతరలో దొంగతనాలు జరగకుండా స్పెషల్ టీం ఏర్పాటు చేశామని,సిసి కెమెరాల ఏర్పాటు, పోలీసు సిబ్బంది సివిల్ డ్రెస్ లలో ప్రజల ఉంటూ ఏలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రహదారుల మరమ్మత్తు, పార్కింగ్ స్థలాల గుర్తింపు, త్రాగు నీటి ఏర్పాట్లు, స్నానాలు ఘాట్ పరశీలన, అక్కడ కావాల్సిన ఏర్పాట్లు, విద్యుత్ లైట్స్, సౌకర్యం, సీసీ కెమెరాలు, వీడియో కెమెరాల ఏర్పాట్లు, ప్రస్తుతం ఉన్న సదుపాయాలు, కావాల్సిన వాటిపై అధికారుల, ఆలయ కమిటీ సభ్యులకు సూచనలు, ఆదేశాల ఇవ్వడం జరిగింది అని అదేవిధంగా జాతరకు వచ్చే ప్రజలు పోలీసు వారికి సహకరిస్తూ ట్రాఫిక్ రూల్స్ మరియు వాహనాలను రోడ్లపై గెలుపకుండా పార్కింగ్ స్థలాల్లో పార్కు చేసుకొని సురక్షితమైన ప్రయాణంతో గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరడం జరిగింది. సిపి వెంట మంచిర్యాల ఏ సి పి ఆర్ ప్రకాష్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ఎస్ . పి. రవీందర్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, మంచిర్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నరేష్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్ఓ లను ఎప్పటికప్పుడు పరిశీలించాలి

### జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య



**జనగామ బ్యూరో, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ హైదరాబాద్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్, రెవెన్యూ కలెక్టర్ రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా ఎన్నికల అధికారులతో సమావేశమయ్యారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ బిఎల్వో లను ఎప్పటికప్పుడు పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న ఫార్మ్ లను పూర్తి చేయాలన్నారు. థర్డ్ జెండర్, మహిళలు, 18-19 ఏళ్ల ఓటర్ల నమోదు ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని అన్నారు. ప్రతి వారం పొలిటికల్ పార్టీ సమావేశాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఓటర్ల జాబితాలోని డూప్లికేట్ ఓటర్లను తొలగించాలన్నారు. ప్రతి రోజు ఓటర్ల జాబితాపై రిపోర్ట్ పొందుపరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఏవో రవీందర్, జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, ఆర్డీఓ స్టేషన్ ఘనపూర్ రామ్మూర్తి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మేడారం మహా జాతర నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు..

**తాడ్వాయి - మేడారం,ఫిబ్రవరి 19(జనంసాక్షి)** ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శ్రీ అంకిత్ ఐఏఎస్, అడిషనల్ కలెక్టర్స మరియు మేడారం మహా జాతర నిర్వహణ బాధ్యతలు ముఖ్యులతో మేడారం లోని ఆశ్రమ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సెక్టార్ అధికారులకు కేటాయించిన రూం లలో బెడ్స్ మరియు క్లాత్స్ తో పాటు పరిసరాలు శుభ్రంగా వుండాలి అని అక్కడి అధికారులకు సూచించారు. అలాగే వంటశాలలో పనిచేయుటకు వచ్చిన సిబ్బందిని వంట ఏర్పాట్లు నాణ్యంగా చేయాలని వంటశాల స్టోరీ కి వచ్చిన వంట సామగ్రి నీ పరిశీలించారు.ఉరట్టం ఆశ్రమ పాఠశాల నీ సందర్శించి అక్కడ సెక్టార్ అధికారులకు వసతి ఏర్పాట్లను పరిశీలించిన అక్కడ వున్న పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు.జంపన్న వాగు పరివాహక ప్రాంతం నీ పరిశీలించి అక్కడ వున్న గజ ఈతగాళ్లు తో జంపన్న వాగు లోతు నీ పరిశీలించాడు అంతే కాకుండ గజ ఈతగాళ్లు ఎప్పుడు అప్రమత్తంగా వుండాలి అని ఆదేశాలు జారీచేశారు. అలాగే భక్తులు పుణ్య స్థానాలు చేసే బ్యాటరీ టాప్స్ నీ ఐటీడీఏ పీవో అంకిత్ మరియు అడిషనల్ కలెక్టర్స్ వారి బృందాలతో ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపీవో వసంతరావుఎస్ ఓ రాజ్ కుమార్ ఈ ఈ ప్రేమలత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి అర్జీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య

**జనగామ బ్యూరో (జనంసాక్షి ):** ప్రజావాణి లో వివిధ సమస్యలతో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సీహెచ్. శివలింగయ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి ప్రజల నుంచి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా 54 ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందించి, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు పెండింగ లో ఉన్న అర్జీలను పరిశీలించారు. వాటిని సత్వరంగా పరిష్కరించేందుకు శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. గుమ్మడవెల్లి గ్రామం, లింగాల ఘనపురం మండలానికి చెందిన చిల్కూరి జ్యోతి జిల్లా ఉపాధి శాఖకు సంబంధించి భర్త మరణించినందున ఉపాధి కల్పనకు దరఖాస్తు చేసుకున్నారు.వడ్లకొండ గ్రామం, జనగామ మండలానికి చెందిన రెడ్డబోయిన గణేష్ పట్టా పాసుబుక్కులో తమ పేరుకు నమోదు చేయాలని జనగామ తహసీల్దార్ కు దరఖాస్తు చేసియున్నారు. కొత్తపల్లి గ్రామం, స్టేషన్ ఘనపూర్ మండలానికి చెందిన గుగల్ల ఎల్లమ్మ తనకు డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయాలని ఆర్డీఓ స్టేషన్ ఘనపూర్‌కు ఆర్జీ ద్వారా కోరారు. సోమరాజపల్లి గ్రామం, రఘునాథ్పల్లీ మండలానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి పట్టా పాసు బుక్కులో సవరణ చేయవలసిందిగా ఎంఆర్ఓ రఘునాథ్పల్లీ కి వినతిపత్రం సమర్పించనైనది. ఏ. శ్రీనివాస్, జనగామ జిల్లాలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర పాఠశాలలో వాచ్ మెన్ గా పనిచేసి బదిలీ పై మహబూబాబాద్ కు వెళ్ళటంతో ఎస్ఆర్ ఇవ్వవలసిందిగా ఎస్సీ అభివృద్ధి శాఖ కు దరఖాస్తును సమర్పించినారు. ఈ ప్రజావాణిలో జెడ్పీ సిఈఓ అనిల్ కుమార్, డిఆర్డిఓ మొగులప్ప , సిపిఓ యస్‌కె. ఇస్మాయిల్, డిఈఓ రాము, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజా రాణి, డిబ్ల్యూఓ జయంతి, డిఎఓ వినోద్ కుమార్, కలెక్టరేట్ ఎఓ రవిందర్, డిపిఓ రంగాచారి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరలు పాల్గొన్నారు.

## ఆస్తి పనులు ఇంటి పన్నులు నల్ల పన్నులు సకాలంలో చెల్లించాలి

### కమిషనర్ బి శ్రీనివాస్



**నర్సంపేట జనంసాక్షి ( ఫిబ్రవరి 19)** నర్సంపేట మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్ పట్టణంలోని అన్ని వార్డులలోనీ సానిటేషన్ పనులను స్వయంగా సోమవారం తమ సిబ్బందితో పర్యవేక్షించారు. ఆస్తి పన్నులు, ఇంటి పన్నులు, నల్ల పన్నులు, షాపు పనులను వసూలు చేసే మున్సిపాలిటీ సిబ్బందిని తనిఖీ చేస్తూ వారికి తగు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సపేట పట్టణంలో సుమారుగా కోటి రూపాయల దాకా ఇంటి పన్నులు బకాయిలు ఉన్నాయనీ వాటిని త్వరలోనే వాటిని వసూలు చేస్తామని, అందుకు బకాయిలు ఉన్న ప్రతి ఒక్కరు సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. వాటితో పాటుగా మున్సిపాలిటీలో పర్మిషన్ లేని వెంచర్ లపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పట్టణంలో డ్రైనేజీ, కరెంటు, మంచినీటి సమస్యలను ప్రజలు నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. పనులల్లో అధికారులు సిబ్బంది ఎవరైనా నిర్లక్ష్యం వహించిన తప్పులు చేసిన సహించేది లేదని వారిపైన శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారు అన్నారు.

## జాతర ఏర్పాట్లను పరిశీలించిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 19, (జనంసాక్షి) :** మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ ఆర్కే వన్ ఎ పాలవాగు సమీపంలో సింగరేణి ఆధ్వర్యంలో సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేశారా లేదా అని పరిశీలించడానికి వచ్చినట్లు పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకుని సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎర్రం విద్యాసాగర్ రెడ్డి, పిసిసి జనరల్ సెక్రెటరీ పిన్నింటి రఘునాథరెడ్డి, మాజీ ఎంపిటిసి పుల్లూరి కళ్యాణ్, కాంగ్రెస్ నాయకులు వడ్నాల శ్రీనివాస్, దుర్గం నరేష్, అబ్దుల్ అజీజ్, బింగి శివ కుమార్ ,సత్యపాల్ ,ఎర్రబెల్లి రాజేష్, బత్తుల వేణు, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
20 ఫిబ్రవరి 2024

# ప్రజావాణిలో అధికారులు తప్పక పాల్గొనాలి

## ప్రజా అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ వెంకట్రావు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో జిల్లా, మండల స్థాయి అధికారులు తప్పక పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ ఏ.వెంకటరెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా,మండల స్థాయి అధికారులు ఆయా చోట తప్పక పాల్గొనాలని సూచించారు.వర్ష భావ పరిస్థితులు వలన వచ్చే వేసవి దృష్ట్యా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఎక్కడ కూడా త్రాగునీరు సమస్య ఉత్పన్నం కాకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో విద్యుత్ దుబారా కాకుండా అలాగే జిపిలలో స్ట్రీట్ లైట్స్ టైమింగ్ ప్రకారం వాడకం ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.రాష్ట్ర స్థాయి ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలకు అందిన 319 దరఖాస్తులలో 215 పరిష్కరించడం జరిగిందన్నారు.మిగిలిన104 దరఖాస్తులు పరిష్కార దశలో ఉన్నాయని తెలిపారు.పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది డేటా ఎంట్రీ త్వరితగతిన పూర్తి చేయాలని, ఇంకా అందించని అధికారులు సత్వరమే అందించాలని సూచించారు.అన్ని శాఖల నుండి ఈ ఆఫీస్ ద్వారా ఫైల్స్ రావాలని, బదిలీలపై వచ్చిన అధికారులు అవగాహన పొందాలని అన్నారు.ప్రజావాణిలో భూ సమస్యలకు సంబంధించిన అర్జీలు 24, ఇతర శాఖలకు సంబంధించి 37, మొత్తం 51 అర్జీలు అందాయని తెలిపారు. జిల్లా, మండల అభివృద్ధి ప్రణాళికలు ప్రతిపాదనలు ద్వారా పనులు చేపట్టాలని, వేసవి దృష్ట్యా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నీటి ఎద్దడి రాకుండా పక్కా ప్రణాళికతో నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. మండల స్థాయిలో విశ్వకర్మ దరఖాస్తులను త్వరిత గతిన పరిశీలన చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జడ్పీ సిఈఓ అప్పారావు, డిఆర్డిఏ పిడి మధుసూదన్ రాజు,డిఎఫ్ఓ సతీష్ కుమార్, డిఎస్ఓ మోహన్ బాబు, డిటీడీఓ శంకర్, డిఎంహెచ్ఓ డాక్టర్ కోట చలం, ఎఫ్డిఓ రూపేందర్ సింగ్, ఏఓ సుదర్శన్ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.



# మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నల్గొండటౌన్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** ఈ నెల 26వ తేదిన ఉదయం 9 గంటలకు.. నల్గొండ మహాత్మాగాంధీ యూనివర్సిటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్గొండ యువతకు పిలుపు నిచ్చారు. తెలంగాణ ప్రభుత్వానికి చెందిన టాస్క్ మరియు తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్ మెంట్ కౌన్సిల్ సహకారంతో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా పోస్టర్ ను ఇవ్వాల బంజరాహిల్స్ లోని మంత్రుల నివాస సముదాయంలో ఆయన విడుదల చేశారు. అనంతరం మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్గొండలో ప్రతీ యువతీ, యువకుడికి ఉద్యోగ ఉపాధి కలిగించేలా కృషి చేస్తానని తెలిపారు. అందుకోసం ప్రతీరోజు వివిధ సంస్థలతో సమావేశాలు జరుపుతూ.. నిజమైన సంస్థల్ని గుర్తిస్తున్నా మని, వాటిలో ఉన్న ఉద్యోగ ఖాళీలను గుర్తించి జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఏర్పాటు చేయబోయే నల్గొండ స్కిల్ సెంటర్ ద్వారా ఒక్కో సెషన్ లో పదివేల మందికి ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగ కల్పన చేస్తామని మంత్రి కోమటిరెడ్డి ప్రకటిం చారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ సీఈఓ గోనారెడ్డి,టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా, సిఎఫ్ఎమ్సీ సీఈఓ సత్యనారాయణ, ప్లేస్ మెంట్ డైరెక్టర్ ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం బ్యూరో, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ చూపిన మార్గంలో నడుస్తూ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరూ నడుంబిగించా లని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సోమవారం కూసుమంచిలో జరిగిన సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాల్లో మంత్రి ముఖ్య అతిధిగా పాల్గొని సంత్ సేవాలాలల్ మహరాజు చిత్రపటానికి పూలమాల వేసారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహరాజ్ 285 వ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. చిన్నతనం నుండే సేవాగుణం అలవర్చుకొని నలుగురికి సహాయపడేవారన్నారు. లిపిలేని బంజారాల భాషను ఒక పద్ధతిగా మార్చారని, 10 కోట్ల బంజారా ప్రజలు ఎక్కడ్కెనా ఒకే రకంగా మాట్లాడుకో గలుగుతున్నారన్నారు. తమ కట్టుబాట్లు, ఆచార వ్యవహారాలు, విలక్షణమైన దుస్తులు, ఆభరణాలతో బంజరాలు తమ ప్రత్యేకతను నిలుపుకుంటున్నారని మంత్రి తెలిపారు. సంత్ సేవాలాల్ మహరాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారని, మానవ హింస, మద్యం, ధూమపానం లాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారన్నారు. సామాన్యునిగా పుట్టి అసామాన్యునిగా ఎలా ఎదగాలో ఆచరించి చూపిన మహానుభావుడు సంత్ సేవాలాల్ అని మనిషి మనీషిగా ఎలా ఎదగాలో తెలియచెప్పారన్నారు. ఆదర్శవంతమైన ఆయన జీవితాన్ని అందరూ ఆచరించాలని ఆయన జయంతి, వర్ధంతులను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. కార్యాక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి జి.గణేష్, మండల ప్రత్యేక అధికారి కె.శ్రీరామ్, గిరిజన సంక్షేమ శాఖ డి.డి విజయలక్ష్మి, కుసుమంచి, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి తహశీల్దారు సురేష్, రాంప్రసాద్, రామకృష్ణ, గౌరీ శంకర్, కూసుమంచి ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి, ఇర్రేషన్ ఇఇ వెంకటేశ్వరరావు, నాయకులు ధరావత్ రాంమూర్తి, తేజావత్ భాస్కర్, జర్పుల బద్రు, నరేష్, భూక్యా సురేష్, బోడా మంగిలాల్, భూక్యా చంద్రు, స్థానిక ప్రజాప్రతినిధులు రాయల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మినారాయణ మద్దినేని సర్ణకుమారి తదితరలు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాకు భారీగా ఎంపీ నిధులు : ఎంపీ నామ

**ఖమ్మం, మధిర, పాలేరు నియోజకవర్గాలకు రూ. 2,10,60,000 మంజూరు**

**బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు వెల్లడి**



**ఖమ్మం, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లోని స్థానిక పార్టీ ప్రజా ప్రతినిధులు, రైతులు, బడుగు బలహీన వర్గాలు, ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు తాజాగా ఆయా ప్రాంతాల అభివృద్ధికి పెద్ద ఎత్తున ఎంపీ నిధులు మంజూరు చేశామని బీఆర్ఎస్ లోక్‌సభా పక్షనేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమ వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీసీ రోడ్లు, కల్వర్టులు, స్కూళ్లు, అంగన్వాడీ, హెల్త్ సబ్ సెంటర్ల కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఎంపీ నిధు లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం, మధిర, పాలేరు నియోజక వర్గాల్లోని పలు గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, కల్వర్టుల నిర్మాణం కోసం తాజాగా రూ 2 కోట్ల10 లక్షల 60 వేల ఎంపీ నిధులు విడుదల చేశామని నామ నాగేశ్వరరావు వెల్ల డించారు. రఘునాధపాలెం మండలం మల్లేపల్లి, బాద్యా తండా, హర్యాతండా, మధిర మండలం కృష్ణాపురం, నాగవరప్పాడు, ఇల్లూరు, ముదిగొండ మండలం పెద్దమండవ, ఖానాపురం, వల్లభి, గోఖినే పల్లి, ఎర్రుపాలెం మండలం బుచ్చిరెడ్డిపాలెం, అయ్యవారి గూడెం, ఇనగాలి, జమలాపు రం, కొత్తపాలెం, నర్సింహా పురం, భీమవరం, బోనకల్లు మండలం గోవిందాపురం, రావినూతల, నారాయణపురం, పెద్దబీరవల్లి, చింతకాని, మండలం ఆనంతసాగర్, పాతర్లపాడు, బొప్పారం, నాగులవంచ, నాగిలిగొండ, నేలకొండపల్లి మండలం సదాశివపురం, తిరుమలాయ పాలెం మండలం జల్లెపల్లి, ఎర్రగడ్డ, భద్రాద్రి కొత్తగూడెం బాబు క్యాంప్ , జూలూరుపాడు మండలం పాపకొల్లు ( కొత్తూరు ) గ్రామాల్లో మంజూరైన ఎంపీ నిధులతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ పనులకు త్వరలో శంకుస్థాపన చేసి, పనులు ప్రారంభిస్తామని , ఖమ్మం పార్లమెంట్ నియోజ కాభివృద్ధికి పెద్ద ఎత్తున ఎంపీ నిధులు ఖర్చు చేస్తున్నట్లు ఎంపీ నామ చెప్పారు. ప్రజా శ్రేయస్సే నా లక్ష్యం...గ్రామాల పురోభివృద్ధి కి భారీగా ఎంపీ నిధులు ఖర్చు చేసినట్లు ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తులపై కలెక్టర్ వి.పి.గౌతమ్ సమీక్ష



**ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి,19(జనంసాక్షి):** ప్రజాపాలన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వెనువెంటనే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ తెలిపారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందింరలో శాఖల వారీగా అందిన దరఖాస్తులపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఏ శాఖలో ఎన్ని దరఖాస్తులు పెండింగ్ ఉన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. హైద్రాబాద్ ప్రజాభవన్‌లో నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లాకు చెందిన అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులపై సత్వర చర్యలు చేపట్టి తీసుకున్న చర్యలు తెలియజేయాలన్నారు. దరఖాస్తుల పరిష్కారంలో ప్రతేక శ్రద్ధ కనబర్చాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్ నాయక్, ఖమ్మం ఆర్డిఓ గణేష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్.సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజేష్ నాయక్ పై పెట్టిన అక్రమ కేసులు తొలగించాలి

- డిఎంహెచ్ఓ అక్రమ డిప్యూటేషన్ రద్దు చేయాలని డిమాండ్
- అవినీతి అధికారిపై చర్యలు తీసుకోవాలి
- జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** భద్రాద్రి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జేవీఎల్ శిరీష అక్రమాలపై విచారణ జరిపించి, ఆమె డిప్యూటేషన్ రద్దు చేయాలని, అవినీతి అధికారిపై పోరాటం చేసిన ఎల్.హెచ్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్ పై పెట్టిన అక్రమ కేసులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్సి,ఎస్టీ,బీసీ, మైనారిటీ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్ ను ముట్టడించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వైద్య ఆరోగ్య శాఖలో జీఓ 606 ను వెంటనే అమలు చేయాలని, ఎస్పిఏ నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలన్నారు. హెల్త్ వెల్నెస్ కేంద్రాల పెయింటింగ్ నిధులు, ఎన్ క్వాస్ పేరా ఎన్హెచ్ఎం నిధుల దుర్వినియోగం చేసిన అక్రమాలపై విచారణ చేపట్టాలని, అకారణంగా తొలగించిన 104 డ్రైవర్ ను తక్షణమే విధులలోకి తిరిగి తీసుకోవాలని, ఎంఎల్హెచ్పి పోస్టుల నియామకాలలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. డాక్టర్ జేవిఎల్ శిరీష గతంలో భద్రాచలం అడిషనల్ డిఎంహెచ్ఓ గా పనిచేసిన డాక్టర్ దయానంద స్వామిని అక్రమంగా తొలగించి అడిషనల్ డిఎంహెచ్ఓ గా పదవిని పొందిన డాక్టర్ శిరీష పలు అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, ఉన్నత సామాజిక వర్గానికి చెందిన ఆమె, అప్పటి హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాస రావు సహకారంతో భారీ స్థాయిలో ముడుపులు ముట్టజెప్పి సీనియర్ అధికారి డాక్టర్ భాస్కర్ ను అకారణంగా, అన్యాయంగా, తొలగించి డిఎంహెచ్ఓ గా నియామకం పొందారని తీవ్రంగా విమర్శించారు. డాక్టర్ శిరీష వైద్య ఆరోగ్యశాఖలో జరిగిన కాంట్రాక్టు నియామకల్లో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, రాష్ట్ర వ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖలో వర్క్ ఆర్డర్ డిప్యూటేషన్లను రద్దు చేసినప్పటికీ వర్క్ ఆర్డర్ పై ఖమ్మం జిల్లా నుండి వచ్చిన డాక్టర్ శిరీషను అర్హత లేనప్పటికీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఎంహెచ్ఓ గా, భద్రాచలం అడిషనల్ డీఎంహెచ్ఓ గా కొనసాగించడం పట్ల ఆంతర్యం ఏమిటో తెలపాలని డిమాండ్ చేశారు. తక్షణమే డాక్టర్ జేవీఎల్ శిరీషపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవినీతి అధికారిపై చర్యలు తీసుకోవాలని పోరాటం చేస్తున్న రాజేష్ నాయక్ పై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఎల్.హెచ్.పిఎస్ జిల్లా అధ్యక్షుడు కేశవ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర కామేష్, మాదిగ చర్మకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ మాదిగ, బీఎస్పీ నాయకులు తాండ్ర వెంకటేశ్వర్లు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమల్ల శంకర్, ఆదివాసి పొలిటికల్ జేఏసీ చైర్మన్ వాసం రామకృష్ణ దొర, గోండ్వానా విద్యార్థి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కన్వీనర్ ఇర్పా ప్రకాష్ దొర, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు కొమరం బుచ్చయ్య దొర, ఎల్.హెచ్.పి.ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్రు నాయక్, పంతులు నాయక్ ,జై ఆదివాసి యువశక్తి జిల్లా అధ్యక్షులు బొర్రా సురేష్, బీసీ సంక్షేమ సఘం రాష్ట్ర కార్యదర్శి మెట్టల సైదుబాబు, ముస్లిం మైనార్టీ జిల్లా నాయకులు ఫజల్ బక్షి, ఎల్.హెచ్.పి.ఎస్ నాయకులు మోహన్, కృష్ణ, దశరథ్, కుశల్, కుమార్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.





# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే బాలు నాయక్

**చింతపల్లి ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమా లకు సోమవారం శంకుస్థాపన చేశారు పలు అభివృద్ధి కార్యక్రమాలకు మల్లారెడ్డి పల్లి ,చింతపల్లి ,, నెల్వాలపల్లి,ఉప్పరపల్లి, గడియగౌరారం వర్మాల,, కిష్టరాయిని పల్లి,ధైర్యపురి తండ, కుర్మేడు, ప్రశాంతపురి తండ,,చాకలి శేరిపల్లి, మదనాపురం, పోలేపల్లి, గొడుకోండ్ల, పలు గ్రామాలలో సీసీ రోడ్డుల నిర్మాణానికి శంకస్థాపన చేశారు . తీదేడు గ్రామంలో అండర్ డ్రైనేజి ను మంజూరు చేశారు , ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పి పి శ్రీ కొండూరు భవాని పవన్ కుమార్,ఎం పి డి ఓ సుజాత,తీదేడు తాజా మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, ఏ ఈ జీవన్ సింగ్,ప్రత్యేక ఆఫీసర్ గోవిందా రెడ్డి,పంచాయితీ కార్యదర్శి అశోక్ కుమార్,మాజీ సర్పంచ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ ధరణిపతి రమణ రావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం,డి సి సి ఉపాధ్యక్షులు దొంతం సంజీవ రెడ్డి, పొలగోని వినోద్ గౌడ్,ఎరుకల వెంకటయ్య గౌడ్, ఎంపిటిసి వెంకట నరసింహారెడ్డి, కుర్మేడు మాజీ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, హరి నాయక్, ఉప్పు శ్రీశైలం,ఎంపిటిసి కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, దొంతగొని శ్రీశైలం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పాయం

- రూ .22,50 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన..
- అడిగిన మూడు రోజుల్లోనే నిధులు విడుదల చేసిన పాయం..
- ప్రభుత్వ కళాశాల్లోనే నాణ్యమైన విద్య అందుతుంది..





**మణుగూరు,ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** ఎంతోకాలంగా అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు సరైన రహదారి లేక వర్షా కాలంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంట ున్నారని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం రూ .22,50 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జనవరి 30వ తేదీన ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవానికి వచ్చిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎంతో కాలంగా వర్షాకాలంలో అధ్యాపకులు విద్యార్థులు కళాశాల రావడానికి ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఫిబ్రవరి 3వ తేదీని అనగా కేవలం మూడు రోజుల్లోనే నిధులు తెప్పిం చాననీ అన్నారు. అసెంబ్లీ సమావేశాల కారణంగా 19వ తారీకు వరకు వాయిదా పడిందని తెలిపారు. సమితి సింగారం బీటి రోడ్డు నుంచి జూనియర్ కళాశాల వరకు జూనియర్ కళాశాల నుంచి డిగ్రీ కళాశాల వరకు సిసి రోడ్డు నిర్మాణం చేపట్టను న్నారు. ఈనెల 28 నుంచి ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ ఉన్నందున ఈ లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దరఖాస్తుల పరిష్కారానికి

# సత్వర చర్యలు చేపట్టాలి


**స్వీకరించిన దరఖాస్తులను పరిష్కారానికి ఆదేశాలిస్తూ,అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**

**ఖమ్మంజిల్లా బ్యూరో, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** "గ్రీవెన్స్ డే" దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అధికారులను ఆదేశించారు. సోమవారం "గ్రీవెన్స్ డే" ను పురస్కరించుకొని నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను పరిష్కారానికి ఆదేశాలిస్తూ, ఆయా శాఖాధికారులకు కలెక్టర్ ఫార్వార్డ్ చేశారు. ఎర్రుపాలెం మండలం పెద్దగోపవరం రెవెన్యూ పరిధిలో సర్వేనెం. 402/35/1/1,లో 33 కుంటలు మిస్సింగ్ సర్వే నెంబరుకు సంబంధించి, తిరుమలాయపాలెం మండలంకు చెందిన మిట్టకోల భద్రయ్య తనకు హస్నాబాద్ రెవెన్యూ పరిధిలో సర్వేనెం.116/ఈ ఎకరం 20 కుంటలు పట్టాల్యాండ్ నుండి అసైన్డ్ ల్యాండ్‌గా నమోదు కాబడినదని సమర్పించిన దరఖాస్తును, తిరుమలాయ పాలెం మండలం బీరోలుకు చెందిన మన్నె పల్లి అశోక్ తనకు బీరోలు రెవెన్యూ పరిధిలో సర్వేనెం. 131/ఎ2, 135/ఎ1/2లో గల భూమిని నిషేధిత జాబితాలో నమోదు కావడం జరిగినదని సమర్పించిన దరఖాస్తులకు సత్వర పరిష్కారం చూపారు. వేంసూరు మండలం మర్లపాడుకు చెందిన గత్తం మౌనిక, దారా కృష్ణవేణి, కట్టా రాజకుమారి, దారా నాగకన్య మర్లపాడు గ్రామం, అంబేద్కర్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రం నిర్వహణ సరిగాలేదని, ఎలాంటి పోషకాహారం అందించడం లేదని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు. మధిర మండలంకు చెందిన యలగందుల గోపిచంద్ తనకు బ్రెయిన్ ట్యూమర్ వల్ల కండ్లు కనిపించడం లేదని తనకు 30 శాతం సదరన్ సర్టిఫికేట్ ఇవ్వడం జరిగినదని, తనకు ఎటువంటి పింఛను రావడం లేదని తన కండ్లను పరిశీలించి సదరన్ సర్టిఫికేట్ ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా గ్రామీణాభివృది అధికారికి సూచించారు. ఖమ్మం నగరం కొత్తగూడెంకు చెందిన వరికుప్పల కృష్ణవేణి తమకు ఖాళీ స్థలం ఉన్నదని, ఆర్థిక స్తోమత లేక ఇంటి నిర్మాణం చేయలేక పోయామని, ఇంటి నిర్మాణం కొరకు మహాలక్ష్మి పథకం క్రింద ఆర్థిక సహాయం అందించగలరని సమర్పించిన దరఖాస్తును పరిశీలన నిమిత్తం ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్‌కు సూచించారు. వేంసూరు మండలం మర్లపాడు గ్రామంకు చెందిన పిల్లి భాస్కర్ తనకు పట్టా నెం.198, సర్వేనెం. 1856/73లో ఒక ఎకరం మెరక భూమి కలదని, అట్టి భూమి పహణీ కోసం దరఖాస్తు చేయగా తమ నాయనమ్మ పిల్లి శాంతమ్మ పేరుమీద వచ్చినదని, తమ పేరున మార్చి పాస్ బుక్ ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం తహశీల్దారు ఆదేశించారు. తిరుమలాయపాలెం మండలం జూపెడ గ్రామంకు చెందిన దొడ్డ శ్రీనివాసరెడ్డి తనకు జూపెడ గ్రామంలో సర్వేనెం.162లో 3 ఎకరముల భూమి కలదని, అట్టి భూమినుండి దారి ఇవ్వడంతో విభేదాలు తలెత్తడం జరుగుచున్నదని అట్టి భూమిని సర్వే చేసి డొంక మార్గం చూపించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడిని ఆదేశించారు. "గ్రీవెన్స్ డే"లో అదనపు కలెక్టర్లు బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్ నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్. సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వర్క్ మీటింగ్స్‌కు రానున్న ఏఐ అవతార్స్

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాకతో పని ప్రదేశాల్లోనూ సమూల మార్పులు చోటుచేసు కుంటున్నాయి. ఇక ఈ ఏడాది చివరి నాటికి ఉద్యోగుల తరపున ఏఐ అవతార్స్ వర్క్ మీటంగ్స్‌కు హాజరవుతాయని ఓ టెక్ సీఈవో పేర్కొన్నారు. ఈ ఏఐ అవతార్స్ ఉద్యోగుల తరహాలోనే మాట్లాడటం, పనిచేయడం, సమస్యలను చక్కదిద్దడం వంటివి చేస్తాయని ఓట్టర్ సీఈవో సాం లియాంగ్ చెబుతున్నారు. తాను రోజుకు కనీసం పది సమావేశాలకు హాజరవుతానని, అందుకే ఈ సమస్యకు సాంకేతిక పరిష్కారంతో ముందుకొచ్చానని అన్నారు. ఈ ఏడాది చివరి నాటికి ఈ దిశగా ప్రొటోటైప్ పనిచేస్తుందని వెల్లడించారు. మనిషి తరహాలో పనిచేసేలా ఏఐ మోడల్స్‌కు డేటాను వాడుతూ శిక్షణ ఇస్తారని చెప్పుకొచ్చారు. అయితే ఏఐ అవతార్స్‌కు రికార్డెడ్ మీటింగ్ నోట్స్, ఎవరినైతే ప్రతిబింబించాలో నిర్ధిష్ట వ్యక్తుల వాయిస్ డేటాపై శిక్షణ ఇవ్వాలని లియాంగ్ పేర్కొన్నారు. దీంతో అవి ఆయా వ్యక్తుల తరహాలో పనిచేస్తాయని, సంభాషణలు జరుపుతాయని వివరించారు. ఇక ఏఐ అవతార్స్‌ను లియాంగ్ కంపెనీ ప్రయోగాత్మకంగా పరీక్షించగా సమావేశంలో తమకు ఎదురైన ప్రశ్నల్లో 90 శాతం ప్రశ్నలకు ఇవి దీటుగా బదులిచ్చాయని వెల్లడైంది.

మిగిలిన పది శాతం ప్రశ్నలను మానవ కార్మికుడికి నోట్‌తో పంపాయి. ఈ ప్రశ్నకు ఎలా సమాధానం చెప్పాలో నాకు తెలియడం లేదు..మీరు సాయం చేయగలరా అని ఏఐ అవతార్ కార్మికుడిని ఆ నోట్‌లో కోరిందని లియాంగ్ వివరించారు. ఏఐ అవతార్స్ ఉద్యోగుల సమయాన్ని ఆదా చేయడంతో పాటు ఉత్పాదకతను కూడా పెంచుతాయని చెప్పారు. ఈ బాట్స్‌ను కస్టమర్ సపోర్ట్, సేల్స్, టీం స్టేటస్ అప్‌డేట్స్ వంటి సమావేశాలకు పంపడం ద్వారా ఉద్యోగులు అదనపు గంటలను సృజనాత్మక టాస్క్‌పై వెచ్చించడం ద్వారా కంపెనీలు మెరుగైన రాబడి ఆర్జించగలవని లియాంగ్ వివరించారు. అయితే ఏఐ అవతార్స్‌లో ఉద్వేగ నియంత్రణ జోడించడం ద్వారా మరింత ఉత్పాదకత రాబట్టేలా కసరత్తు సాగిస్తున్నామని ఆయన వెల్లడించారు.




# రూ. లక్షా 20వేల డిస్కౌంట్




ఎలక్ట్రిక్ కార్లు కొనాలనుకునే వారికి ఆటోమొబైల్ దిగ్గజం టాటా మోటార్స్ గుడ్‌న్యూస్ చెప్పింది. నెక్సాన్ ఈవీపై లక్షా 20వేల రూపాయలు డిస్కౌంట్ ఇస్తున్నట్లు ప్రకటించింది.

దీంతో ఈ మోడల్ ధర రూ.14.49 లక్షలు నుంచి స్టార్ట్ కానుంది. టియాగో ఈవీపై రూ.70 వేల డిస్కౌంట్ ప్రకటించింది. ఇకపై ఈ మోడల్ ధర రూ.7.99 లక్షల నుంచి ప్రారంభం అవుతుంది. బ్యాటరీ వ్యయం తగ్గడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు టాటా యాజమాన్యం తెలిపింది. ఇటీవలే రిలీజ్ చేసిన పంచ్ ఈవీ ధరను మాత్రం స్థిరంగా ఉంచారు.

ఎలక్ట్రానిక్ వాహనాల్లో బ్యాటరీకయ్యే ఖర్చే ఎక్కువ. కానీ ఇటీవల కాలంలో బ్యాటరీ ధరలు బాగా తగ్గాయి. భవిష్యత్‌లో మరింత తగ్గుతాయని అంచనా. తగ్గిన బ్యాటరీల ధరను కస్టమర్లకు డిస్కౌంట్ల రూపంలో ఇస్తున్నారు. అలాగే ఎలక్ట్రానిక్ వెహికల్స్‌కు ఈమధ్య ఆదరణ బాగా పెరిగింది. అందుకే ఈవీలను మరింత అందుబాటులోకి తీసుకురావాలని ధరలు తగ్గించినట్లు టాటా కంపెనీ తెలిపింది.

ఇండియాలో ఎలక్ట్రిక్ వెహికల్స్ అమ్మకాలు చాలా బాగున్నాయని టాటా మోటార్స్ తెలిపింది. 2023లో ప్రయాణ వాహనాల అమ్మకాల్లో 8 శాతం వృద్ధి నమోదవగా.. ఈవీ సెగ్మెంట్‌లో 90 శాతం వృద్ధి నమోదైంది. 2024 జనవరిలో ఈవీ విక్రయాల్లో 100 శాతం అమ్మకాలు పెరిగాయి. ప్రస్తుతం ఈవీ సెగ్మెంట్‌లో టాటా మోటార్స్ 70 శాతం మార్కెట్ వాటాతో అగ్రస్థానంలో ఉంది.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 530 | ₹ 64 |
| వరంగల్ | ₹ 532 | ₹ 64 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**
హైదరాబాద్
₹62,670 (24 క్యారెట్లు)
₹57,450 (22 క్యారెట్లు)

చెన్నై
₹58,000 (22 క్యారెట్లు)
₹46,230 (18 క్యారెట్లు)

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹76,500




# జీవితకాల గరిష్ఠానికి నిఫ్టీ..!

దేశీయ బెంచ్ మార్క్ సూచీలు సోమవారం లాభాల్లో ముగిశాయి. నిఫ్టీ తొలిసారి జీవితకాల గరిష్ఠానికి చేరుకున్నది. దాంతో సూచీలు లాభాల్లో ట్రేడయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లో ప్రతికూల సంకేతాలు ఉన్నా.. మార్కెట్లు సోమవారం లాభాల్లో మొదలై చివరి వరకు అదే ఊపును కొనసాగించాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 72,627.60 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఆ తర్వాత స్వల్పంగా తగ్గినా.. ఆ తర్వాత తేరుకున్నాయి. ఇంట్రాడేలో 72,308.68 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెనెక్స్.. ఒక దశలో 72,881.93 పాయింట్ల గరిష్ఠాన్ని నమోదు చేసింది. చివరకు 281.52 పాయింట్ల లాభంతో 72,708.16 వద్ద స్థిరపడింది. నిఫ్టీ క్రితం పోలిస్తే లాభాల్లోనే 22,103.45 పాయింట్ల వద్ద ట్రేడింగ్ మొదలైంది. ఒక దశలో 22,021.05 పాయింట్ల కనిష్ఠానికి చేరుకున్న నిఫ్టీ.. ఆ తర్వాత తేరుకొని 22,186.65 పాయింట్ల వద్ద ఆల్‌టైమ్ హైకి చేరుకున్నది. చివరకు 81.55 పాయింట్ల లాభంతో 22,122.25 వద్ద ముగిసింది. సోమవారం మార్కెట్‌లో దాదాపు 2,184 షేర్లు పురోగమించగా.. 1,243 షేర్లు పతనమయ్యాయి. 123 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో గ్రాసిమ్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఆటో, ఐసీఐసీఐ బ్యాంక్, సిప్లా టాప్ గెయినర్లు నిలిచాయి. కోల్ ఇండియా, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఎల్ అండ్ టీ, విప్రో, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ నష్టపోయాయి. సెక్టార్లలో, క్యాపిటల్ గూడ్స్, ఐటీ మెటల్, రియల్టీ నష్టపోగా.. ఆటో, బ్యాంక్, ఎఫ్‌ఎంసీజీ, హెల్త్‌కేర్, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్ 0.3 నుంచి ఒకశాతం వరకు పెరిగాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.3 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.7 శాతం చొప్పున పెరిగాయి.

# స్టార్ ఇండియాకు జీ రూ.68 కోట్ల డిమాండ్ నోటీస్

న్యూఢిల్లీ: ఐసీసీ క్రికెట్ టీవీ బ్రాడ్‌కాస్ట్ రైట్స్ అగ్రిమెంట్ ప్రకారం స్టార్ ఇండియా నడుచు కోలేదని జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ ఆరోపించింది. వాల్ట్ డిస్నీకి చెందిన ఈ కంపెనీ నుంచి రూ.68.54 కోట్ల రిఫండ్‌ను డిమాండ్ చేసింది. ఐసీసీ మెన్స్, అండర్ 19 ఇంటర్నేషనల్ మ్యాచుల టీవీ బ్రాడ్‌కాస్టింగ్ రైట్స్‌ను 2024-2027 కాలానికి గాను సబ్‌లైసెన్స్ పొందేందుకు ఈ ఇరు కంపెనీలు అలయెన్స్ అగ్రిమెంట్ కుదుర్చుకున్నాయి. అవసరమైన అనుమతులు పొందడంలో, అగ్రిమెంట్‌ను అమలు చేయడంలో స్టార్ ఇండియా ఫెయిలైందని జీ పేర్కొంది.

అగ్రిమెంట్ ప్రకారం, రైట్స్ ఫీజులు రూ.1, 693.42 కోట్లలో మొదటి ఇన్‌స్టాల్‌మెంట్‌ను చెల్లించలేదని జీ కి కిందటేడాది డిసెంబర్ 31 న స్టార్ ఇండియా లీగల్ లెటర్స్ పంపిన విషయం తెలిసిందే. బ్యాంక్ గ్యారెంటీల కోసం అదనంగా రూ.17 కోట్లను కూడా ఈ కంపెనీ డిమాండ్ చేసింది.

# మార్కెట్‌ను నడిపేది గ్లోబల్ అంశాలే



ముంబై: ఈ వారం మార్కెట్ డైరెక్షన్‌ను గ్లోబల్ అంశాలు నిర్ణయించనున్నాయి. రిజల్ట్స్ సీజన్ ముగింపు దశకు చేరుకోవడంతో పాటు లోకల్‌గా ఎటువంటి పెద్ద ఈవెంట్‌లు లేకపోవడంతో గ్లోబల్ అంశాల ప్రభావం మార్కెట్లపై క్లియర్‌గా కనిపించనుంది.

క్రూడ్ ఆయిల్ ధరలు, డాలర్ మారకంలో రూపాయి కదలికలు, యూఎస్ ఫెడ్ మినిట్స్‌పై ట్రేడర్లు దృష్టి పెట్టాలని ఎనలిస్టులు సలహా ఇచ్చారు. వోలటాలిలో కదిలిన బెంచ్‌మార్క్ ఇండెక్స్‌లు శుక్రవారం కన్సాలిడేషన్ రేంజ్ నుంచి బయటకు వచ్చాయని పేర్కొన్నారు. మాక్రో ఎకనామిక్ డేటా మెరుగ్గా ఉండడంతో సెన్సెక్స్ కిందటి వారాన్ని 72,427 దగ్గర, నిఫ్టీ 22,041 దగ్గర ముగించాయి. రిటైల్ ఇన్‌ఫ్లేషన్ జనవరిలో మూడు నెలల దిగువకు రావడం, ఫుడ్ ధరలు తగ్గడంతో మార్కెట్‌కు సపోర్ట్ దొరికింది. 'బ్యాంకింగ్ షేర్లలో భారీగా కొనుగోళ్లు రావడంతో ప్రారంభంలో నష్టాల్లో కదిలిన బెంచ్‌మార్క్ ఇండెక్స్‌లు లాభాల్లో వారాన్ని ముగించాయి. ఇన్‌ఫ్లేష న్ అంచనాల కంటే తక్కువగా ఉండడంతో ఆసియాలోని ఇతర మార్కెట్లతో పోలిస్తే మన మార్కెట్లు స్ట్రాంగ్‌గా ఉన్నాయి' అని ఎనలిస్టులు అన్నారు.

# త్వరలో రెండు చిప్ తయారీ ప్లాంట్లు

న్యూఢిల్లీ: త్వరలో రెండు పూర్తి స్థాయి చిప్‌ల తయారీ ప్లాంట్లు ఇండియాలో ఏర్పాటు కాను న్నాయని కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ మినిస్ట్రీ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ పేర్కొన్నా రు. ఈ రెండింటికి తోడు మరికొన్ని సెమీకండ క్టర్ అసెంబ్లింగ్, ప్యాకేజింగ్ ప్లాంట్లు కూడా ఇండియాకు రానున్నాయని చెప్పారు. ఇజ్రాయి ల్ కంపెనీ టవర్ సెమీకండక్టర్స్ దేశంలో 8 బిలియన్ డాలర్లు (రూ.66,400 కోట్లు) పెట్టుబడి పెట్టనుందని నిర్ధారించారు. టాటా గ్రూప్ కూడా చిప్‌ల తయారీ కంపెనీ పెట్టనుం దని అన్నారు. ఈ గ్రూప్ అస్సాంలో సెమీకండక్టర్ల తయారీ ప్లాంట్ పెట్టనుందని రిపోర్ట్స్ వస్తున్నాయి. 'రెండు పూర్తి స్థాయి చిప్‌ల తయారీ ప్లాంట్లు త్వరలో ఏర్పాటు కానున్నాయి. మల్టీ బిలియన్ డాలర్ల పెట్టుబడులు రానున్నాయి. ఈ ప్లాంట్లలో 65, 40, 28 నానోమీటర్ చిప్‌లు తయారవుతాయి. వీటికి తోడు మరికొన్ని చిప్ ప్యాకేజింగ్, అసెంబ్లింగ్‌కు సంబంధించి ఇన్వెస్ట్‌మెంట్

**జాతీయం అంతర్జాతీయం**

## జీవన్ రెడ్డిపై పోటీకి సిద్ధం

### సవాల్ విసిరిన ఎంపి అర్వింద్

**నిజామాబాద్,ఫిబ్రవరి19(ఆర్ఎన్ఎ):** కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డికి బిజేపీ ఎంపీ ధర్మ పురి అర్వింద్ సంచలన సవాలు విసిరారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డిపై పోటీకి తాను సిద్ధమని అన్నారు. రాజకీయం గా తనను ఎదుర్కొలేకనే జీవన్ రెడ్డి సోదరు డు తనపై కరపత్రాలు పంపిణీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'జీవన్ రెడ్డి నాకు తండ్రి సమానుడు. ఆయన ఎదురుపడిన ప్రతిసారి వంగి ఆశీర్వాదం తీసుకుంటాను. సీనియర్ నేతగా ఉండి చిల్లర రాజకీయాలు చేయడం సరైంది కాదు. జగిత్యాలలో బీజేపీ బలపడుతుండాన్ని జీవన్ రెడ్డి జీర్ణించు కోలేకపోతున్నారు. 2014 నుంచి ఇదే తనకు చివరి ఎన్నికలని జీవన్ రెడ్డి చెబుతున్నారు.

## మరోసారి ఈడీ విచారణకు కేజ్రీవాల్ డుమ్మా

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి19 (జనంసాక్షి) :** మనీలాండరింగ్ సంబంధించిన ఎక్సైజ్ పాలసీ కేసుకు సంబంధించి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ముందు విచారణకు హాజరుకాబోరని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) వర్గాలు సోమవారం తెలిపాయి. ఈడీ సమన్లు చట్టవిరుద్ధమని, సమన్ల చెల్లుబాటు అంశం ప్రస్తుతం కోర్టులో ఉందని ఆప్ పేర్కొంది. పదేపదే సమన్లు పంపే బదులు ఈడీ కోర్టు నిర్ణయం కోసం వేచిచూడాలి' అని పార్టీ వర్గాలు తెలిపాయి. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ 2021-22 కేసులో అవకతవకలకు సంబంధించిన మనీలాండరింగ్ దర్యాప్తుకు సంబంధించి ఈడీ సమన్లను కేజ్రీవాల్ ఐదోసారి దాటవేశారు. దీంతో ఈడీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేజ్రీవాల్ ఫిబ్రవరి 17న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టుకు హాజరయ్యారు. వర్చువల్ గా హాజరైన కేజ్రీవాల్ తాను కోర్టు ప్రొసీడింగ్స్ లో పాల్గొనాలని అనుకున్నానని, అయితే బడ్జెట్ సమావేశాల కారణంగా హాజరు కాలేకపోయానని కోర్టుకు తెలిపారు. అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ దివ్య మల్హోత్రా కేజ్రీవాల్ దాఖలు చేసిన మినహాయింపు పిటిషన్ను శనివారం అనుమతించారు. కోర్టులో హాజరు కోసం మార్చి 16, 2024 ను వాయిదా వేశారు. పీఎంఎల్ఏ సెక్షన్ 50కి అనుగుణంగా హాజరు కానందుకు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్లోని సెక్షన్ 190 (1)(ఎ), 200, ఇండియన్ పీనల్ కోడ్లోని సెక్షన్ 174, ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ) సెక్షన్ 63(4) కింద ఈడీ తాజాగా కేసు నమోదు చేసింది. మద్యం విధాన రూపకల్పన, ఖరారుకు ముందు జరిగిన సమావేశాలు, లంచం ఆరోపణలు వంటి అంశాలపై ఈ కేసులో



కేజ్రీవాల్ వాంగ్మూలాన్ని నమోదు చేయాలని ఈడీ భావించింది. 2022లో గోవాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆప్ నేత సంజయ్ సింగ్, ఆయన అనుచరుడు సర్వేష్ మిశ్రా పేర్లతో 2023 డిసెంబర్ 2న దాఖలు చేసిన ఆరో చార్జిషీట్లో ఈ విధానం ద్వారా వచ్చిన రూ.45 కోట్ల ముడుపులను ఆప్ దారి మళ్లించిందని ఈడీ ఆరోపించింది. ఈ కేసులో ఇప్పటికే ఇద్దరు ఆప్ సీనియర్ నేతలు మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్ జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. అప్పటి ఢిల్లీ ఉపముఖ్యమంత్రిగా ఉన్న సిసోడియాను పలు దఫాలుగా విచారించిన అనంతరం ఫిబ్రవరి 26న సీబీఐ అరెస్టు చేసింది. అక్టోబర్ 5న రాజ్యసభ సభ్యుడైన సింగ్ ను ఈడీ అరెస్టు చేసింది. అయితే పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తుండటంతో మద్యం పాలసీ కేసు ఆప్ వర్గాల్లో ఆందోళన కలిగిస్తోంది.

## రాహుల్‌గాంధీ యాత్రలో పాల్గొనను

### అఖిలేశ్ యాదవ్ సంచలన ప్రకటన



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి19 (జనంసాక్షి) :** లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ విపక్ష ఇండియా కూటమి వరుస షాక్‌లతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. వరుసగా ఒక్కొక్క పార్టీలు కూటమిని వీడుతుండటం.. పలు పార్టీలు సీట్లపై తేల్చిచెప్పాలని నిలదీస్తుండటంతో కూటమి ఉనికి ప్రశ్నార్థకంగా మారుతోంది. ఇప్పటికే.. కూటమిలోని కీలక నేత నితీష్ కుమార్ బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమితో జత కట్టగా.. సీట్ల విషయంలో విబేధాలు తలెత్తడంతో బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కాంగ్రెస్ పార్టీపై ఫైర్ అయ్యారు. లోక్‌సభ ఎన్నికల్లో బెంగాల్ లో కాంగ్రెస్‌కు సీట్లు ఇవ్వబోమని ఒంటరిగా పోటీ చేస్తామని స్పష్టంచేశారు. అంతేకాకుండా.. జమ్మూకశ్మీర్ మాజీ సీఎం ఫరూక్ అబ్దుల్లా కూడా పార్లమెంట్ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ ఒంటరిగా పోటీ చేస్తుందని ప్రకటించారు. కశ్మీర్‌లో తమకు ఏ పార్టీతో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ కూడా కాంగ్రెస్ తో అంటిముట్టకుండానే వ్యవహరిస్తూ ఒక్కోచోట అభ్యర్థులను ప్రకటిస్తూ వస్తోంది.. పంజాబ్‌లోనూ కూటమితో సంబంధం లేకుండా ఒంటరిగా బరిలోకి దిగుతామని ఆప్ ఇప్పటికే ప్రకటించింది. ఈ క్రమంలోనే ఉత్తరప్రదేశ్‌లో కూటమితో సంబంధం లేకుండా 16 మంది అభ్యర్థులతో తొలి జాబితాను ప్రకటించిన సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్.. తాజాగా.. సంచలన వ్యాఖ్యలు చేసి ఇండియా కూటమిని మరోసారి ఇరకాటంలో పడేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో న్యాయ్ యాత్ర' ఉత్తర ప్రదేశ్ లో కొనసాగుతోంది. ఈ తరుణంలో కాంగ్రెస్ 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'లో సమాజ్‌వాదీ పార్టీ చేరడంపై ఆ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ కీలక ప్రకటన చేశారు. సీట్ల పంపకం జరిగితేనే యాత్రలో పాల్గొంటానని తేల్చి చెప్పారు. సీట్ల పంపకం ఇంకా ఖరారు కాలేదని.. ఖరారు అయితేనే పార్టీ చేపట్టిన యాత్రలో పాల్గొంటానని తెలిపారు. సోమవారం సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ మాట్లాడుతూ.. పొత్తుకు సంబంధించి ఇంకా చర్చలు కొనసాగుతున్నాయని, తమకు జాబితా అందిందని తెలిపారు. ఎంపీ సీట్లకు సంబంధించిన జాబితా కూడా ఇచ్చామని చెప్పారు. సీట్ల పంపకం ముగిసిన వెంటనే సమాజ్ వాదీ పార్టీ తమ న్యాయ యాత్రలో చేరుతుందని స్పష్టంచేశారు. కాగా.. అంతకుముందు అఖిలేష్ యాదవ్.. యూపీలోని 80 పార్లమెంట్ స్థానాల్లో 15 సీట్లను మాత్రమే కాంగ్రెస్‌కు ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నట్లు సమాచారం.. దీనిపై కాంగ్రెస్ నిర్ణయం తర్వాత.. తాను ఆలోచిస్తానని చెప్పినట్లు తెలుస్తోంది. ఇలా.. ఇండియా కూటమిలో.. ఒక్కో రాష్ట్రంలో ఒక్కోతీరులా పరిస్థితి మారిపోయింది.. కీలక పార్టీలన్నీ షాకిస్తుండటంతో ఇండియా కూటమి ఉనికి ప్రశ్నార్థకంగా మారుతుందా.. అన్న సందేహాలు కూడా కలుగుతుండటం.. చర్చనీయాంశంగా మారింది.

## ఛత్తీస్‌గఢ్ సాయుధ బలగాల పెట్రోలింగ్

### సీఏఎఫ్ కమాండర్‌ను పొట్టనపెట్టుకున్న మావోలు

**బిజాపూర్,ఫిబ్రవరి19 (జనంసాక్షి) :** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బిజాపూర్ జిల్లా ఏజెన్సీలో మావోయిస్టులు సాయుధ బలగాల కమాండర్ స్థాయి అధికారిని దారుణంగా చంపారు. అందిన సమాచారం మేరకు.. కుట్రు పోలీస్‌స్టేషన్ పరిధిలోని దర్బా గ్రామంలో ఆదివారం జరిగే సంతకు ఛత్తీస్‌గఢ్ సాయుధ బలగాల 4వ బెటాలియన్ జవాన్లు పెట్రోలింగ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఛత్తీస్‌గఢ్ ఆర్మ్‌డ్ ఫోర్స్ (సీఏఎఫ్) 4వ బెటాలియన్ కమాండర్ తిజౌరామ్ భూర్య ఆదివారం కుట్రు పోలీస్‌స్టేషన్ పరిధి అటవీప్రాంతంలోని సీఏఎఫ్ క్యాంప్‌నకు 200 మీటర్ల దూరంలో తన సిబ్బందితో కలిసి వంట చెరకు సేకరిస్తున్నాడు.



అప్పటికే కాపు కాసిన మావోయిస్టులు ఉదయం 9.30 గంటల సమయంలో గ్రామీణుల వేషధారణలో వచ్చి ఏమరుపాటుగా ఉన్న కమాండర్ తేజో రాం బౌర్యాను అపహరించారు. అనంతరం అతని తలపై గొడ్డలితో వేటు వేశారు. దీంతో ఆయన అక్కడికక్కడే కుప్పకూలి, ప్రాణాలొదిలారు. ఆ వెంటనే మావోయిస్టులు అక్కడి నుంచి పరారయ్యారు. సమాచారం అందుకున్న బలగాలు సంఘటనా స్థలానికి చేరుకోగా రక్తపు మడుగులో ఉన్న భూర్య విగతజీవిగా ఉండటం గమనించారు. భూర్య మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రానికి తరలించారు. కమాండర్ హత్యను సీరియస్‌గా తీసుకున్న అక్కడి పోలీస్ ఉన్నతాధికారులు ఘటన జరిగిన స్థలంలో భారీగా భద్రతా దళాలను మోహరించి, గస్తీ నిర్వహించారు. మావోయిస్టుల కోసం పెద్ద ఎత్తున గాలింపు చేపట్టారు. మావోయిస్టుల కోసం గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. కాగా, హత్యకు గురైన కమాండర్ తేజో రాం బౌర్యా స్వగ్రామం నారాయణ్‌పూర్ జిల్లాలోని భానుప్రతాపపురంగా అధికారులు వెల్లడించారు. మరోవైపు మావోయిస్టు పార్టీ దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ షరతులతో కూడిన చర్చలకు అంగీకరిస్తున్నట్లు ఇప్పటికే ఛత్తీస్‌గఢ్ ఉప ముఖ్యమంత్రి విజయ్‌శర్మ పిలుపు మేరకు ప్రకటన విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇలాంటి సందర్భంలో మావోయిస్టులు ఓ కమాండర్‌ను పొట్టన పెట్టుకోవడం ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందోనని సర్వత్రా చర్చజరుగుతోంది. కాగా గత నెలలోనూ ఇదే రాష్ట్రంలోని సుక్మా ప్రాంతంలో నక్సల్స్ జరిపిన దాడిలో ముగ్గురు సీఆర్‌పీఎఫ్ జవాన్లు మృతి చెందగా, మరో 14 మంది గాయపడ్డారు. భద్రతా సిబ్బంది సంయుక్త బృందం సెర్చ్ ఆపరేషన్‌లో ఉండగా టేకలగూడెం గ్రామ సమీపంలో ఈ సంఘటన జరిగింది.

### నాడు రోశయ్య మాట్లాడుతుంటే

## అసెంబ్లీలో కూర్చోవాలనిపించేది..!

- ఇప్పుడు అసెంబ్లీలో బూతులు తప్ప ఇంకేమున్నాయ్
- రోశయ్య హయాంలో మంత్రిగా ఉండడం నా అదృష్టం
- మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులురెడ్డి

**అమరావతి,ఫిబ్రవరి19 (జనంసాక్షి) :** అప్పుడు రోశయ్య మాట్లాడుతుంటే అసెంబ్లీలో కూర్చోవాలనిపించేది..! ఇప్పుడు అసెంబ్లీలో బూతు లు తప్ప ఇంకేమున్నాయ్.. రోశయ్య హయాంలో మంత్రిగా ఉండడం నా అదృష్టం.. నేను మైన్స్ మినిస్టర్‌గా ఉన్న సమయంలో ఒక సమస్య వస్తే వెంటనే గవర్నర్‌కు ఫోన్ చేసి బాలినేని తన ఫ్రెండ్ కొడుకని, తాను తప్పుచేయడని చెప్పి వెనకేసుకుని వచ్చారు.. కానీ, ఇప్పుడన్నీ ఛండాలమైపోయాయ్.. అంటూ మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులురెడ్డి ప్రస్తుత రాజకీయాలపై మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఒంగోలులో ఏర్పాటు చేసిన మాజీ సీఎం, మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహాన్ని ఎంపీ మాగుంటతో కలిసి బాలినేని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ.. ఈ వ్యాఖ్యలు చేశారు.



రోశయ్య సియంగా ఉన్న సమయంలో తాను కేబినెట్‌లో మంత్రిగా ఉండటం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. తాను మైన్స్ మినిస్టర్‌గా ఉన్న సమయంలో ఒక సమస్య వస్తే వెంటనే గవర్నర్‌కు ఫోన్ చేసి చెప్పారంటూ వివరించారు. ఆ సమయంలో ఆయన తనను కొడుకులాంటి వాడివని తనపై కురిపించిన ఆప్యాయతను జీవితాంతం గుర్తు పెట్టుకుంటానని బాలినేని వ్యాఖ్యానించారు. తుఫాను విపత్తుల సమయంలో పేదలకు తాను ఆర్థికసాయం చేస్తే వెంటనే రోశయ్య తనను అభినందించారని గుర్తు చేసుకున్నారు. మరోవైపు అసెంబ్లీలో ప్రతిపక్ష నేతలకు చమత్కారంతో సమాధానం చెబుతారని, ఒక రోజు టీడీపీ నేత జనార్దన్‌రెడ్డిని బియ్యంరెడ్డి అని పిలిచేవారని, బియ్యం కాజేశారన్న ఆరోపణలతో ఆయన్ను ఇమిటేట్ చేసేవారని తెలిపారు. అందతా ఫన్నీగా ఉండేదంటూ.. రోశయ్య చేసిన విధంగా హావాభావాలను బాలినేని సభలో ప్రదర్శించారు. బాలినేని మాటలకు.. ఆయన హావభావాలకు సభలో అందరూ సరదగా నవ్వుకున్నారు.

## కేరళలో దంచుతున్న ఎండలు

### పలు ప్రాంతాల్లో ఎల్లో అలర్ట్ జారీ!

**కేరళ,ఫిబ్రవరి19 (జనంసాక్షి) :** ఫిబ్రవరి నెల దాటనే లేదు.. అప్పుడే కాక మొదలైంది. ఈ సారి వేసవిలో ఉష్ణోగ్రతలు కాస్త ఎక్కువే ఉండొచ్చన్న శాస్త్రవేత్తల హెచ్చరికల నేపథ్యంలో జనంలో ఆందోళన మొదలైంది. కేరళలో గత వారం నుంచే ఆ పరిస్థితులు నెలకొన్నాయి. సాధారణం కంటే ఎక్కువగానే టెంపరేచర్ నమోదవుతోంది. పెరుగుతున్న ఎండలకు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. మరోవైపు కేరళవాసులకు భారత వాతావరణ శాఖ(%×వీణ%) ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మూడు జిల్లాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదైన నేపథ్యంలో పలు సూచనలు చేసింది. కోజికోడ్‌లో 37 డిగ్రీల సెల్సియస్, కన్నూర్, తిరువనంతపురం జిల్లాల్లో 36 డిగ్రీల సెల్సియస్‌కు ఉష్ణోగ్రతలు చేరాయి. వడదెబ్బ, సన్‌బర్న్ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.మార్చి-మే నెలల మధ్య సూపర్ ఎల్‌నినో వచ్చే అవకాశం ఉందని అమెరికాకు చెందిన ఎన్‌వోఏ(నేషనల్ ఓషనిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్) ఇప్పటికే హెచ్చరించింది. మార్చి నుంచి మే వరకు వేసవికాలం. ఆ సమయంలోనే ఎల్‌నినో తీవ్రస్థాయికి చేరుకునే అవకాశం 75 శాతం వరకు ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. 1972-73, 1982-83, 1997-98, అలాగే 2015-16లోనూ ఇలాంటి పరిస్థితులే ఉత్పన్నమయ్యాయి. అప్పుడు అనేక దేశాలు తీవ్రమైన ఉష్ణోగ్రతలు, కరవు, వరదల వంటి విపత్తులను ఎదుర్కొన్నాయి. 2024లోనూ అలాంటి పరిస్థితి ఎదురుకావొచ్చని అంచనా. అందుకే ఈ వేసవిని గట్టెక్కెదెలా బాబోయ్ అని బెంబేలెత్తుతున్నారు.



## పేదలకు ఆపన్న హస్తం అందిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

**మంథని(జనంసాక్షి):** పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు ఆర్థికంగా ఆదుకోవడానికి ప్రభుత్వం నుంచి ఎలీ ఓసీలు మంజూరు చేయించి పేదలకు తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బాధిత కుటుంబాలకు చేయుతనిస్తూ,ఆర్థికంగా సీఎం సహాయక నిధి ద్వారా అదుకుంటున్నారు. ఈ క్రమంలో కాటారం మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన షేక్ అన్వర్ అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ లో చికిత్స పొందుతున్నాడు. వైద్య ఖర్చుల నిమిత్తం ఆదుకోవాలని మంత్రి శ్రీదర్ బాబుకు బాధితుని కుటుంబ సభ్యులు ఇటీవల విన్నవించారు. ఇందుకు మంత్రి స్పందించి రూ. 2.50 లక్షల ఎల్బీసి మంజూరు చేయించారు. సోమవారం మంత్రి సహాయకులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎలీసి పత్రాన్ని అందజేశారు. ఇందుకు మంత్రి దుద్దిళ్లకు బాధితుని కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి..

**డైరెక్టర్(ఆపరేషన్స్ - పా) ఎన్ వి.కే. శ్రీనివాస్..**



రామగిరి(జనంసాక్షి):నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించాలని డైరెక్టర్ ఆపరేషన్స్డపా ఎన్. వి.కే. శ్రీనివాస్ అన్నారు. సోమ వారం ఆయన ఏ. ఎల్. పి మరియు ఓ .సి.పీ -2 ఉపరితల గనులను సందర్శించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో ఓ.సి.పీ -2 హై వాల్ ఏరియా వద్ద నుండి 3వ సీమ్ ఏ.ఎల్.పీ నడిపే పీ. ఈ -2,పీ.ఈ -3 పనులను పరిశీలించారు. భద్రతతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలు సాధించాలని సంబంధిత అధికారులకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. అలాగే ఓ.సి.పి-2 ఉపరితల గని కి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో ఆర్జీ -3 జీ.ఎం. ఎన్.సుధాకర రావు,ప్రాజెక్ట్ అధికారి కే.నాగేశ్వర రావు, ఏరియా సేఫ్టీ అధికారి సి. హెచ్.వెంకట రమణ, ఇంఛార్జి పీ. ఓ. ఒ.సి-2 జీ.రఘుపతి, ప్రాజెక్ట్ ఇంజినీర్ ఎం.నాగరాజు, ఎస్.ఓ.ఎం కే.జనార్ధన్ లతోపాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ ఎంసీహెచ్ పసికందు కిడ్నాప్ కథ సుఖాంతం

**24 గంటల్లో కేసును చేధించి శిశువును సురక్షితంగా అప్పగించిన కరీంనగర్ టౌన్ ఏసీపీ గోపతి నరేందర్**





**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** కరీంనగర్ ఎంసీహెచ్ నుండి పసికందు కిడ్నాప్ ఘటనను 24 గంటల్లో చేధించిన పోలీసులు. మూడు రోజుల పసికందును ఎత్తుకెళ్లిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చినా వ్యూహాత్మకంగా వ్యవహరించిన పోలీసులు ఎట్టకేలకు కిడ్నాపర్ తో పాటు పసికందును పెద్దపల్లి జిల్లాలో పట్టుకున్నారు. ఆదివారం మధ్యాహ్నం ఫిర్యాదు అందుకున్న వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు ఒక్కో అడుగు ముందుకు వేస్తూ పెద్దపల్లి జిల్లా బసంత్ నగర్ తక్కళ్ళపల్లిలో పట్టుకుని బిడ్డను ఎంసీహెచ్ లో ఉన్న తల్లి చెంతకు చేర్చారు. కరీంనగర్ టౌన్ ఏసీపీ నరేందర్ నేతృత్వంలో కరీంనగర్ 2 టౌన్, జమ్మికుంట, స్పెషల్ బ్రాంచ్, టాస్క్ ఫోర్ట్ టీమ్స్ కిడ్నాప్ గుట్టును రట్టు చేశాయి. అయితే బాధిత కుటుంబానికి చెందిన పదేళ్ల బాలున్ని మచ్చిక చేసుకుని మహిళా కిడ్నాపర్ ఎత్తుకెళ్లినట్టుగా అంగీకరించింది. ఎవరికీ అనుమానం రాకుండా బాలుడిని తన వెంట తిప్పుకుని ఆసుపత్రి ఆవరణ లోనే కొద్దిసేపు సంచరించిన కిడ్నాపర్ ఆ తరువా త బస్ స్టేషన్ కు చేరుకుని అక్కడి నుండి జమ్మి కుంటకు వెళ్లింది. కరీంనగర్ పోలీసులు, జమ్మి కుంట సీఐని అప్రమత్తం చేయడంతో పట్టణంలోని సీసీ ఫుటేజీతో పాటు ఆర్టీసీ బస్ కండక్టర్ ను ఆరా తీశారు. అనంతరం బాధితులు బీహార్ కు చెందిన వారు కాబట్టి ట్రైన్ ఎక్కేందుకు రైల్వే స్టేషన్ కు వెళ్లి ఉంటుందా అన్న కోణంలో ఆరా తీస్తూనే జమ్మి కుంట నుండి ఇతర ప్రాంతాలకు రోడ్డు మార్గం గుండా వెళ్లే రహదారులపై పోలీసులు ఓ కన్నే శారు. వారి అనుమానానికి తగ్గట్టుగానే కిడ్నాపర్ జమ్మికుంట నుండి కాల్వశ్రీరాంపూర్ మీదుగా పెద్దపల్లి జిల్లా బసంత్ నగర్ సమీపంలోని తక్కళ్ళ పల్లి గ్రామానికి చేరుకుంది.ఎప్పటికప్పుడు అప్ డేట్ అవుతున్న పోలీసు బృందాలు పసికందును బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తక్కళ్ల పల్లి గ్రామంలో పట్టుకున్నారు. మూడు రోజుల పసికందును క్షేమంగా కరీంనగర్ కు తరలించి కరీంనగర్ పట్టణ ఎసిపీ నరేందర్ తల్లికి అప్పగిం చారు. అయితే ఈ కిడ్నాప్ వ్యవహారంలో నిందితు రాలికి బాధిత కుటుంబానికి ఎలాంటి సంబంధం లేదని ప్రాథమికంగా నిర్ధారించారు.నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ చేస్తామని కరీంనగర్ టౌన్ ఎసిపీ గోపతి నరేందర్ తెలిపారు. అపహ రణకు గురైన పాపను గుర్తించడంలో కరీంనగర్ పట్టణ ఎసిపి నరేందర్, కరీంనగర్ 2 టౌన్ పిఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ , జమ్మికుంట టౌన్ పిఎస్ ఇన్స్పెక్టర్ వి.రవి, పోలీస్ సిబ్బంది, టాస్కోఫోర్స్ ఇన్స్పెక్టర్ కిరణ్ రెడ్డి, సిబ్బంది, ఎస్.బి సిబ్బంది పాల్గొన్నారు.

### రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను కలిసినసామాజిక వేత్త కాశెట్టి కుమార్

**హుజూరాబాద్(జనంసాక్షి):**రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను సామాజిక వేత్త, కౌ ఫౌండేషన్ చైర్మన్ కాశెట్టి కుమార్ మర్యాదపూర్వకంగా కలిసారు. రాజ్యసభ సభ్యులుగా రవిచంద్ర రెండోవ సారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల కాశెట్టి కుమార్ అభినందనలు తెలుపుతూ పుష్పగుచ్చం అందజేశారు. మున్నూరు కాపుల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. 29న తన కుమారుడు కాశెట్టి క్రాంతికిరణ్ నిశ్చితార్థ వేడుకకు హాజరై ఆశీర్వదించాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు.



## అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ మంత్రి శ్రీధర్ బాబు

**నియోజకవర్గ అభివృద్ధికి రూ. 33 కోట్లు మంజూరు**



**మంథని(జనంసాక్షి):** అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ మంత్రి శ్రీధర్ బాబు అని కాంగ్రెస్ పార్టీ మంథని ఎంపీపీ కొండ శంకర్, కాంగ్రెస్ పార్టీ మంత్ అని మండల అధ్యక్షుడు ఐలి భాస్కర్ అన్నారు. రాబోయే రోజుల్లో మంథని నియోజకవర్గాన్ని మంత్రి శ్రీధర్ బాబు అభివృద్ధిలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతారని వారు పేర్కొన్నారు. సోమవారం పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. నియోజకవర్గానికి రూ 33 కోట్లు నిధులు తీసుకు వచ్చారని దానిలో భాగంగానే మంథని మండలానికి రూ 7.57 కోట్లు తీసుకువచ్చారని మంథని మండలంలో చేపట్టే అభివృద్ధి పనులు మార్చి 25 లోపు పూర్తిచేసి నిధులు వెనుకకు పోకుండా చూడాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అందరం పనులు పూర్తి చేయించి ఆదర్శంగా నిలిచి మరో ప్రాంతానికి పోటీపడే విధంగా ఉండాలన్నారు. మంథని నియోజక వర్గంలో గత పది సంవత్సరాలుగా అభివృద్ధి ఆమడ దూరంలో ఉందని మంథని ప్రాంత అభివృద్ధి దిశగా ప్రత్యేకంగా నిధులు పెద్ద ఎత్తున ప్రతి గ్రామానికి కేటాయించారని అన్నారు. ఆయా గ్రామాల ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండేందుకు గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యం అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. వేసవికాలం దృష్ట్యా రైతుల చివరి ఆయకట్టుకు సాగునీరు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. నియో జకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రతిరోజు అధికారులు, నాయకులతో అభివృద్ధిపై శ్రీధర్ బాబు చర్చిస్తూనే ఉన్నారన్నారు.పిఎసిఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కొమ్మిడి స్వరూప రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పోలు శివ, ఓడ్నాల శ్రీనివాస్, బూడిద శంకర్, కుడుదుల వెంకన్న, జనగామ నరసింహరావు, గోటికార్ కిషన్ జి, పూదరి ఓదెలు, అక్కపాక సదయ్య, రాజేశ్వర్, గుమ్మడి రాజయ్య, పెండ్లి ప్రభాకర్ రెడ్డి, ఎండి హైసన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో ప్రైవేట్ వ్యక్తుల హంగామా..

**భక్తుల నుండి యథేచ్ఛగా డబ్బులు వసూలు చేస్తున్న వైనం**
**పట్టించుకోని ఆలయ అధికారులు.. భక్తులకు తీవ్ర ఇబ్బందులు**



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రైవేట్ వ్యక్తుల హంగామా బహిరంగంగా కొనసాగుతుంది. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తున్న తరుణంలో ముందుగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని మేడారం వెళ్ల డం భక్తులకు ఆనవాయితీ. ఈ క్రమంలో సోమవారం వేములవాడలో భక్తుల రద్దీ అధికంగా ఉండడంతో స్వామివారి దర్శనానికి సుమారు నాలుగు, ఐదు గంటల సమయం పడుతుంది. అట్టి భక్తుల రద్దీని ఆసరాగా చేసుకొని స్వామి వారి దర్శనాలు చేపిస్తమని కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు డబ్బులు వసూలు చేస్తూ,సిబ్బందిని మచ్చిక చేసుకొని వారికి దర్శనాలు చెపిస్తున్నారు.ఒక్కోక దర్శనం కోసం ఒక్కోక రేట్ నిర్ణయం చేసి డబ్బులు వసూలు చేస్తూ దర్శనానికి పంపిస్తున్నారు. ఇప్పటికైనా ఆలయ అధికారులు ఈ ప్రైవేట్ వ్యక్తులపై పూర్తి స్థాయి నిఘా పెట్టాల్సిన అవసరం వుందని భక్తులు వాపోతున్నారు.

## ప్రజావాణి ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**ప్రజావాణి కార్యక్రమానికి 186 అర్జీలు:జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి.**



**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):** ప్రజావాణి అర్జీలను అధికారు లు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ పేదలకు బాసటగా నిలవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. దీనికి జిల్లా స్థాయి అన్ని విభాగాల అధికారులు, మండల అధికారులు హాజరయ్యారు. కలెక్టరు సమస్యలు వింటూ బాధితులు అందజేసిన అర్జీలను స్వీకరించారు. కొన్ని అర్జీలను అప్పటికప్పుడే తక్షణం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి 186 మంది వివిధ సమస్యలపై కలెక్టర్ కు అర్జీలు అందజేశారు. అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, ఆర్డిఓ మహేశ్వర్, అధికారులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగుల సమస్యలపై సమీక్ష

**గోదావరిఖని (జనంసాక్షి):**సింగరేణి జిఎం పర్సనల్ (ఐ.ఆర్. పిఎం), కార్పొరేట్ బి. హనుమంత రావు ఆర్.జి.1 ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో పర్సనల్ విభాగంకు సంబందించి పలు విషయాలకు గురించి సమీక్షా సమావేశం నిర్వహిన్చారు.ఈ సమీక్షా సమావేశంలో జిఎం పర్సనల్ (ఐఆర్.పిఎం) మాట్లాడుతూ ముందుగా ఆర్.జి 1 ఏరియా కార్మికులకు సంబందించిన విద్య, వైద్య సౌకర్యాలు, క్యాంటిన్ల స్థితి తదితర అంశాల గురించి చర్చించటం జరిగిం దన్నారు. ప్రమోషన్స్, టర్మినల్ బెన్ ఫిట్స్, పిఎఫ్ పెన్షన్ సంబందిత సమస్యలు, ట్రాన్స్ ఫర్, విధులకు గైహాజరు అవుతున్న కార్మికులకు సంబందించిన కౌన్సిలింగ్ వివరాలు, సి.ఎం.పి.ఎఫ్ నామినేషన్స్, కారుణ్య నియమకాలు, క్వార్టర్ అలాట్ మెంట్, కోర్ట్ కేసుల వివరాలు, బదిలీలకు సంబందించిన మరియు అర్జీ-1 లోని ఇతర పర్సనల్ డిపార్ట్ మెంట్ కు సంబందించిన విషయాల గురించి ఈ సమావేశంలో చర్చించటం జరిగింది. పర్సనల్ ఏజీఎం సి.హెచ్ లక్ష్మి నారాయణ , డిప్యూటి పర్సనల్ మేనేజర్ నరేన్ చక్రవర్తి, సూపర్ బజార్ మేనేజర్ ప్రకాష్, సీనియర్ పి.ఒ లు బంగారు సారంగపాణి, శ్రావణ్ కుమార్ సంక్షేమ అధికారులు హనుమంత రావు, గణేశ్, రవీంధర్, ఇక్బాల్ షరీఫ్, ఫిరోజ్ ఖాన్ పాల్గొన్నారు.

## చల్లూరులో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

**పాల్గొన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**వీణవంక,ఫిబ్రవరి19(జనంసాక్షి):** వీణవంక మండలంలోని చల్లూరు గ్రామంలో జరుగుతున్న శ్రీ మహాగణపతి పార్వతీ సమేత మహాలింగేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్టాపనకు హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల విజయ గణపతి.తో కలసి హాజరయ్యారు.మహాలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి.జడ్పీటీసీ మాడవమాల సాదవ రెడ్డి.సింగిల్విండో చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి.వైస్ఎంపీపీ లత-శ్రీనివాస్.ఆలయకమిటీ గౌరవాధ్యక్షులు వాల బాలకిషన్ రావు.మాజీ సర్పంచ్ పొదిల జ్యోతి- రమేష్.ఎంపీటీసీ ఎలవేణి సవిత మల్లయ్య. కొత్తిరెడ్డి కాంతారెడ్డి.నాయకులు బొంగోని రాజయ్య.తాండ్ర శంకర్.నారాయణరెడ్డి. మల్లారెడ్డి, పొన్నాల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత సమయంలో ప్రజా సమస్యలను పరిష్కరించాలి

**ఇట్టుక బట్టిలను తనిఖీ చేసి అక్కడి పరిస్థితులపై నివేదిక అందించాలి: పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**మంథని(జనంసాక్షి):** వివిధ సమస్యలపై ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలు సమర్పించే దరఖాస్తులను నిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. సోమవారం మంథని తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రజల అర్జీలను స్వీకరించారు. పెద్దపల్లి జిల్లా మంథని మండలం రచ్చపల్లి గ్రామానికి చెందిన వి.రజిత సింగరేణి ఆర్జి - 3 సంస్థ సేకరించిన ఇంటి ఆర్ అండ్ ఆర్ జాబితాలో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయలేదని, ఆర్ అండ్ ఆర్ నష్టపరిహారం అందించలేదని తెలుపుతూ దరఖాస్తు చేసుకోగా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు రాస్తూ వెంటనే సమస్య పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. మంథని మున్సిపాలిటీకి చెందిన పి.సదానందం మంథని మున్సిపాలిటీ పరిధిలో మీ-సేవా కేంద్రం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మంథని తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రామగిరి మండలం లద్నాపూర్ గ్రామానికి చెందిన నూనెటి లింగయ్య ఆర్జి 2 ఓపెన్ కాస్ట్ విస్తరణ కోసం లద్నాపూర్ లోని నివాస గృహములు సేకరించుటలో భాగంగా సర్వే నెంబర్ 259 లో గృహ వివరాలు తప్పుగా నమోదయ్యాయని, వాటిని సరిచేసి పరిహారం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,



రామగిరి తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అంతకుముందు మంథని డివిజన్ అధికారులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ.. మంథని పట్టణంలో నూతన బస్తీ దవాఖానాల ఏర్పాటుకు అనువైన భవనాలను గుర్తించాలని కలెక్టర్ డిప్యూటీ డిఎంహెచ్ఓ కు సూచించారు. మంథని డివిజన్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్ లను నిరంతరం తనిఖీ చేస్తూ వైద్యాధికారులు, గైనకాలజిస్ట్, ఇతర సిబ్బంది పకడ్బందీగా విధులు నిర్వహించేలా పర్యవేక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు. మంథని డివిజన్ పరిధిలో జరుగుతున్న ప్రసవాలపై సమగ్ర నివేదిక తయారు చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రి, ప్రైవేట్ ఆస్పత్రులలో జరుగుతున్న సాధారణ ప్రసవాలు, సిజేరియన్ ఆపరేషన్ల సంఖ్యను ఎప్పటికప్పుడు పరిశీలించి, సిజేరియన్ ఆపరేషన్ లు తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు జరిగే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గైనకాలజిస్ట ఖాళీలు ఉంటే వెంటనే భర్తీ చేయాలని, ఆసుపత్రిలో రోగులు మందులు బయట కొనుక్కునే పరిస్థితి రాకుండా ఎప్పటికప్పుడు స్టాక్ పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా ప్రధాన కర్తవ్యంగా గ్రామ పంచాయతీలు, మంథని మున్సిపాలిటీ పని చేయాలని కలెక్టర్ తెలిపారు. మంథని డివిజన్ వ్యాప్తంగా వాటర్ ఆడిట్ నిర్వహించాలని,ప్రణాళికాబద్ధంగా చెత్త సేకరణ నిర్వహణ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.మంథని డివిజన్ వ్యాప్తంగా ఉన్న ఇటుక బట్టిలను తనిఖీ చేసి అక్కడ కార్మికులకు ఉన్న పరిస్థితులు, కార్మికులకు కల్పించిన వసతులు, వారి జీవన విధానం, తదితర అంశాలపై సంపూర్ణ నివేదిక శుక్రవారం లోగా అందించాలని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఎస్సారెస్పీ నీటి విడుదల టెయిల్ ఎండ్ వరకు చేరే విధంగా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని, కాలువలో అందుబాటులో ఉన్న నీరు పూర్తిస్థాయిలో వినియోగించు కుంటూ చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని, సాగు నీటి విడుదల సంబంధించిన సమాచారాన్ని ఎప్పటి కప్పుడు రైతులకు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్, తహసిల్దార్, సంబంధిత వివిధ శాఖల అధికారులు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



### మాదక ద్రవ్యాలపై కళాకారుల అవగాహన

**రామగుండం (జనంసాక్షి):**అంతర్గం మండలంలోని పెద్దం పేట గ్రామంలో. మాదక ద్రవ్యాల పై కళాకారులు సోమవారం యువతకు పాటలతో అవగాహన కల్పించారు. గుట్కా. డ్రగ్స్. గంజాయి లాంటి మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని. మత్తు పదార్థాలకు బానిస కావద్దంటు కళాకారుల బృందం తమ పాటల ద్వారా అవగాహన కల్పించారు. కళాకారులు దయ నర్సింగ్. గుండ్ల స్నేహలత. సానగొండ రవీందర్. మంథని స్పందన. వెంకటస్వామి. జన్నె శ్వేత. నారగోని సరిత. జక్కుల స్వప్న. శంకర్ గౌడ్. ఉప్పు స్పందన తదితరులు పాల్గొన్నారు.

### నూతన ఎస్సైగా భాధ్యతల స్వీకరణ



చందుర్తి(జనంసాక్షి): మండల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్గా సిహెచ్. శ్రీకాంత్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తారన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తారన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐ కి శుభాకాంక్షలు తెలిపారు.

### మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లిచాలి

**- సిఐటియు డిమాండ్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** కామారెడ్డి జిల్లా మధ్యాహ్న భోజన కార్మికులు ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికులు కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కన్వీనర్ కే చంద్రశేఖర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల గత 5 నెలలుగా పెండింగ్ బిల్లులు కనీస వేతనాలు అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతోటి అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం తమ డిమాండ్లు పరిష్కరిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించినా ప్రస్తుత మెనూ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో భాగంగా జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందచేశారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందిస్తూ పెండింగ్ బిల్లులు తదితర న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వానికి సిఫారస్ చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు.సరస్వతి. కిరణ్. ఉలుబాయ్. షబ్బీర్. సాయిలు.మునిరు. నర్సుబాయ్. పాషా. తదితరులు పాల్గొన్నారు.



# సమ్మక్క సారలమ్మ జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు

## రామగుండం సీపీ శ్రీనివాసులు

**గోదావరిఖని, ఫిబ్రవరి 19, (జనంసాక్షి):** రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాసులు పోలీస్ అధికారులతో కలిసి గోదావరిఖని గోదావరి వద్ద జరిగే రాబోయే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల ను పరిశీలించారు.పోలీస్ అధికారులకు ఆలయ కమిటీ సభ్యులకు సూచనలు ఆదేశాలును జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లా డుతూ సమ్మక్క,సారలమ్మ జాతర వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాల ఏర్పాట్లు, దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బంది కలగాకుండా భారీ కెట్స్ ఏర్పాట్లు జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు, భక్తుల సౌకర్యం కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు, జాతరలో దొంగతనాలు జరగకుండా స్పెషల్ టీం ఏర్పాటు చేశామని,సిసి కెమెరాల ఏర్పాటు,పోలీసు సిబ్బంది సివిల్ డ్రెస్ లలో ప్రజల ఉంటూ ఏలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రహదారుల మరమ్మత్తు, పార్కింగ్ స్థలాల గుర్తింపు, త్రాగు నీటి ఏర్పాట్లు, స్నానాలు ఘాట్ పరశీలన, అక్కడ కావాల్సిన ఏర్పాట్లు, విద్యుత్ లైట్స్, సౌకర్యం, సీసీ కెమెరాలు, వీడియో కెమెరాల ఏర్పాట్లు, ప్రస్తుతం ఉన్న సదుపాయాలు, కావాల్సిన



వాటిపై అధికారుల, ఆలయ కమిటీ సభ్యులకు సూచనలు, ఆదేశాల ఇవ్వడం జరిగింది అని అదేవిధంగా జాతరకు వచ్చే ప్రజలు పోలీసు వారికి సహకరిస్తూ ట్రాఫిక్ రూల్స్ , వాహనాలను రోడ్లపై గెలుపకుండా పార్కింగ్ స్థలాల్లో పార్కు చేసుకొని సురక్షితమైన ప్రయాణంతో గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరడం జరిగింది.

**పోలీస్ కు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలి..**

రామగుండం పోలీస్ కమిషనరేట్ నుండి ఎన్నికైన మీరు క్రమశిక్షణ తో విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకోవాలని ట్రైనీ కానిస్టేబుళ్ళకు పోలీస్ కమిషనర్ సూచించారు. పోలీస్ కానిస్టేబుళ్ళ నియామకంలో భాగంగా స్టయిఫండరీ ట్రైనీ పోలీస్ కానిస్టేబుళ్ళగా ఎంపికై తొమ్మిది నెలల శిక్షణకు వెళ్ళుతున్న ట్రైనీ కానిస్టేబుళ్లతో రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ ఎం. శ్రీనివాసులు మాట్లాడడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన పోలీస్ కానిస్టేబుళ్ళ నియామాకాల్లో సివిల్ కానిస్టేబుళ్లు పురుషులు మొత్తం 150 శిక్షణా కేంద్రం ఖమ్మం, ఆర్మడ్ కానిస్టేబుళ్లు పురుషులు మొత్తం 110 శిక్షణా కేంద్రం వికారాబాద్, ఏ ఆర్ మహిళా కానిస్టేబుళ్లు మొత్తం 35 శిక్షణా కేంద్రం,మేడ్చల్, సివిల్ మహిళా 86 శిక్షణా కేంద్రం టీ ఎస్ పీ ఏ, హైదరాబాద్ లో తొమ్మిది నెలల శిక్షణ అందజేయబడుతుందని. నేటి పరిస్థితులకు తగ్గటుగా ప్రజలకు సేవలందించే రీతిలో ట్రైనీ కానిస్టేబుళ్ళకు శిక్షణ సమయంలో మానసికంగా, శారీరకంగా, అలాగే వివిధ అంశాలపై అవగాహన కల్పించే తరహాలో శిక్షణ అందజేయబడుతుందని. మీరు ఎలాంటి పరిస్థితులోనైనా విజయంగా సాధించే తరహాలో శిక్షణ అందించబడుతుందని, మీరూ పొందే శిక్షణతో మీరు పదవీవిరమణ పొందే వరకు ఎలాంటి సమస్య వచ్చిన ఎదుర్కోనే పోలీస్ అధికారిగా రూపాంతరం చెందుతారని పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రజలకు దగ్గరగా ఉండి సేవా చేసే అవకాశం ఒక్క పోలీస్ శాఖ కి మాత్రమే ఉంటుంది అన్నారు. పోలీస్ ఉద్యోగం సాధించిన మీకు సమాజం లో, కుటుంబంలో మంచి మర్యాద, గౌరవం, గుర్తింపు లభిస్తుంది అన్నారు.

# అవ్దివ్కా నగరం రష్యా కైవసం

2023 మే నెలలో బఖ్ముట్ నగరాన్ని స్వాధీనం చేసుకున్న తర్వాత అవ్దివ్కా పతనం రష్యాకు ఒక పెద్ద విజయంగా చెప్పుకొవచ్చు.అయితే, అవ్దివ్కాను స్వాధీనం చేసుకోవడంతో సైనికులను రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రశంసించారు. గత 24 గంటల్లో ఉక్రెయిన్ ఈ ప్రాంతంలో 1,500 మందికి పైగా సైనికులను కోల్పోయిందని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది. పూర్తి నియంత్రణ రష్యన్ దళాలను దొనేత్సక్ నుంచి ముందు వరుసను వెనక్కి నెట్టడానికి అనుమతించింది. ఉక్రెయిన్ దాడుల నుంచి సైన్యానికి గణనీయమైన రక్షణ కల్పించింది. ఇక, ఉక్రెయిన్ సాయుధ దళాల కమాండర్-ఇన్-చీఫ్ అలెగ్జాండర్ సిర్స్కి శనివారం నాడు మాట్లాడుతూ.. అవదివ్కా నగరం నుంచి దళాలను ఉపసంహరించుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉంటే, నగరం నుంచి పూర్తిగా ఖాళీ చేయబడ్డామని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రతినిధి చెప్పారు. ఉక్రెయిన్ దళాలు.. అవ్దివ్కా కోక్, కెమికల్ ప్లాంట్‌లో స్తంభింపచేసిన వాటిని నిరోధించడానికి చర్యలు తీసుకుంటున్నారు.కాగా, దాదాపు 32 చదరపు కిలోమీటర్ల ప్రాంతాన్ని రష్యా తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. రష్యన్ నష్టాల గణాంకాలు ఇవ్వబడలేదు.. అయితే, రష్యా కూడా భారీ నష్టాన్ని చవిచూసిందని ఉక్రెయిన్ పేర్కొంది. ఉక్రెయిన్ రక్షణ మంత్రి రుస్తుమ్ ఉమెరోవ్ మాట్లాడుతూ.. అవ్దివ్కాలో రష్యా విజయం గైడెడ్ బాంబులు ఆయుధాలను ఎదుర్కోవడానికి ఆధునిక వాయు రక్షణ వ్యవస్థల అవసరాన్ని సూచిస్తుంది. అలాగే మందుగుండు సామగ్రి కూడా అవసరం అని ఉక్రెయిన్ రక్షణ శాఖ మంత్రి చెప్పుకొచ్చారు.

# తెలంగాణలో భారీ పెట్టుబడి

రంగాలు కోర్ రంగాలుగా ఉన్నాయని, ఈ రంగాల్లో అనేక ఎంఎస్ఎంఈ పరిశ్రమలు ఉన్నాయని పేర్కొన్నారు. బోయింగ్, ఎయిర్ బస్, సాఫ్రాన్, జీఈ ఏవియేషన్ వంటి సంస్థలకు హైదరాబాద్ నిలయంగా మారిందని వివరించారు. ఈ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ అవార్డులను అందుకుందని తెలియజేశారు.

## విరాట్ కోహ్లీ వినయంగా ఉంటాడు

### కోహ్లీపై పాకిస్థాన్ యువ పేసర్ ప్రశంసలు

విరాట్ కోహ్లీ మైదానంలో ఉన్నప్పుడు చాలా వినయంతో చాలా సాదాసీదా వ్యక్తిగా ఉంటాడని పాకిస్థాన్ యువ పేసర్ నసీమ్ షా అన్నాడు. నసీమ్ 2022లో మెల్‌బోర్న్‌లోని క్రికెట్ గ్రౌండ్‌లో ఆసియా కప్‌లో మ్యాచ్‌తో పేసర్‌గా అరంగేట్రం చేశాడు. మొదటి మ్యాచే భారత్‌తో ఆడాడు. నసీమ్ తన అరంగేట్రంలోనే బాగా బౌలింగ్ చేసి కేఎల్ రాహుల్, సూర్యకుమార్ యాదవ్‌ను అవుట్ చేశాడు. తన స్పెల్ లో (4-0-27-2) మెరుగ్గానే బౌలింగ్ చేసి ఆకట్టుకున్నాడు. విరాట్ కోహ్లీ చాలా పెద్ద స్టార్ అయినప్పటికి మైదానంలో ఉన్నప్పుడు ఎలాంటి వైఖరి చూపించకుండా.. చాలా వినయపూర్వకంగా, సాధారణ వ్యక్తిగా ఉంటాడని నషీమ్ షా అన్నాడు. అతను ఆటపై చాలా ప్యాషీనేట్‌గా ఉంటాడన్నాడు. వ్యక్తిగతంగా కూడా చాలా మంచి వ్యక్తి అని నసీమ్ షా ఓ టీవీ చానల్‌లో తెలిపారు. నసీమ్ షా ఆసియా కప్ 2023 నుంచి ఆటకు దూరంగా ఉన్నాడు. 2023 వన్డే ప్రపంచ కప్ లో ఓడిన తర్వాత ఆ బాధ నుంచి ప్రస్తుతం కోలుకునే దశలో ఉన్నామన్నాడు. ప్రస్తుతం ఇంగ్లాండ్ తో భారత్ టెస్టు సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలో ఉంది. రాంచీలోని జేఎస్‌సీఏ స్టేడియంలో జరిగే నాల్గవ టెస్ట్ మ్యాచ్‌పై దృష్టి సారిస్తుంది. ఈ మ్యాచ్ ఇంగ్లాండ్‌కు డూ-ఆర్-డై మ్యాచ్. మరోవైపు ఐదు టెస్టుల సిరీస్‌ను కైవసం చేసుకునేందుకు ఆతిథ్య భారత్ ఈ మ్యాచ్‌లో విజయం సాధించాలని చూస్తోంది.

## రంజీలలో రైల్వేస్ సరికొత్త చరిత్ర

### భారీ ఛేదనలో రికార్డు విజయం



రంజీ క్రికెట్ చరిత్రలో రైల్వేస్ సంచలనం సృష్టించింది. 1934 నుంచి మొదలైన ఈ టోర్నీ చరిత్రలో రైల్వేస్.. అత్యధిక పరుగుల ఛేదనను విజయవంతంగా సాధించింది. రంజీ ట్రోఫీ 2024 సీజన్‌లో భాగంగా ఎలైట్ గ్రూప్ సి లో ఉన్న రైల్వేస్.. ఫైనల్ లీగ్ మ్యాచ్‌లో త్రిపుర విధించిన 378 పరుగుల లక్ష్యాన్ని విజయ వంతంగా ఛేదించింది. తొలి ఇన్నింగ్స్‌లో వంద పరుగులు చేయడానికి నానా తంటాలు పడ్డ రైల్వేస్.. రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం భారీ లక్ష్యాన్ని ఛేదించింది. తద్వారా గతంలో సౌరాష్ట్ర పేరిట ఉన్న 372 పరుగుల ఛేదన రికార్డును బ్రేక్ చేసింది. త్రిపురలోని మహారాజా బిర్ బిక్రమ్ కాలేజ్ స్టేడియం వేదికగా ఈనెల 16న మొదలైన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన త్రిపుర.. 149 రన్స్‌కు ఆలౌట్ అయింది. బదులుగా ఫస్ట్ ఇన్నింగ్స్‌లో రైల్వేస్.. 105 పరుగులకే ఆలౌట్ అయి త్రిపురకు 44 పరుగుల ఆధిక్యాన్ని అందించింది. రెండో ఇన్నింగ్స్‌లో త్రిపుర.. 333 పరుగులు చేయడంతో రైల్వేస్ ఎదుట 378 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. అనంతరం రైల్వేస్ ఛేదనలో 31 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. కానీ ఓపెనర్ ప్రథమ్ సింగ్ (169 నాటౌట్), మహ్మద్ సైఫ్ (106) లు శతకాలతో రాణించారు. అరిందమ్ ఘోష్ (40) , ఉపేంద్ర యాదవ్ (27 నాటౌట్)లు ఆఖర్లో ప్రథమ్ సింగ్‌కు అండగా నిలిచి 378 లక్ష్యాన్ని సాధించి ఐదు వికెట్ల తేడాతో విజయాన్ని అందుకున్నారు.

## బాబర్ నయా చరిత్ర..

### పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో తొలి క్రికెటర్‌గా రికార్డు



పాకిస్తాన్ క్రికెట్ జట్టు మాజీ సారథి బాబర్ ఆజమ్ మరో అరుదైన రికార్డును తనపేరిట లిఖించుకున్నాడు. ఇటీవలే మొదలైన పాకిస్తాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్)లో భాగంగా తాను ప్రాతినిథ్యం వహిస్తూ సారథిగా వ్యవహరిస్తున్న పెషావర్ జల్మీ తరఫున తొలి మ్యాచ్ ఆడిన బాబర్.. ఈ లీగ్‌లో 3 వేల పరుగు ల మైలురాయిని అందుకున్న తొలి క్రికెటర్‌గా రికార్డులకెక్కాడు. ఆదివారం క్వెట్టా గ్లాడియేటర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 42 బంతుల్లోనే 68 పరుగులు చేసిన బాబర్.. ఈ ఘనత అందుకున్నాడు. అయితే బాబర్ బాదినా అతడి జట్టు మాత్రం ఓటమిపాలైంది.


ఈ మ్యాచ్‌కు ముందు పీఎస్ఎల్‌లో బాబర్.. 3 వేల పరుగులు చేరడానికి 65 పరుగుల దూరంలో నిలిచాడు. అయితే క్వెట్టాతో మ్యాచ్‌లో బాబర్ వేగంగా ఆడి 42 బంతుల్లో 4 బౌండరీలు, 4 భారీ సిక్సర్ల సాయంతో 68 రన్స్ సాధిచండంతో అతడు 3 వేల పరుగుల (78 ఇన్నింగ్స్) మైలురాయిని దాటాడు. పీఎస్ఎల్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్లలో బాబర్ తర్వాత.. ఫకర్ జమాన్ (77 ఇన్నింగ్స్‌లలో 2,381 రన్స్), షోయబ్ మాలిక్ (78 ఇన్నింగ్స్‌లలో 2,135) , మహ్మద్ రిజ్వాన్ (61 ఇన్నింగ్స్‌లలో 2007)లు తదుపరి స్థానాలలో ఉన్నారు. ఈ మ్యాచ్‌లో బాబర్ మరో ఆరు పరుగులు చేసుంటే టీ20 ఫార్మాట్‌లో అతడు చేసిన పరుగులు 10 వేలు దాటేవి. పాకిస్తాన్ నుంచి షోయబ్ మాలిక్ ఒక్కడే ఈ ఘనత సాధించిన బ్యాటర్‌గా ఉన్నాడు. బాబర్ దంచికొట్టినా పెషావర్ జల్మీ మాత్రం ఓటమితో టోర్నీని ఆరంభించింది. ఈ మ్యాచ్‌లో మొదట టాస్ ఓడి బ్యాటింగ్‌కు వచ్చిన క్వెట్టా.. జేసన్ రాయ్ (48 బంతుల్లో 75, 9 ఫోర్లు, 2 సిక్సర్లు), సౌద్ షకీల్ (47 బంతుల్లో 74, 6 ఫోర్లు, 4 సిక్సర్లు) తొలి వికెట్‌కు 157 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యం నమోదుచేశారు.

## మేం అయోమయానికి గురయ్యాం: బెన్ స్టోక్స్

రాజ్‌కోట్ వేదికగా జరిగిన మూడో టెస్టు మ్యాచ్‌లో 'అంపైర్స్ కాల్' వల్ల తాము నష్టపోయాం అని ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ తెలిపాడు. హాక్‌ఐ టెక్నాలజీ ఇంకా మెరుగైతే బాగుంటుందనిపించిందని, అంపైర్స్ కాల్ గురించి ఎవరినీ బ్లేమ్ చేయడం లేదన్నాడు. డీఆర్ఎస్‌పై మరింత చర్చ జరగాల్సిన అవసరం ఉందని స్టోక్స్ సూచించాడు. ఆదివారం ముగిసిన మూడో టెస్టు మ్యాచ్‌లో ఇంగ్లండ్ 434 పరుగుల భారీ తేడాతో టీమిండియా చేతిలో ఓడిపోయింది. మ్యాచ్ అనంతరం బెన్ స్టోక్స్ మాట్లాడుతూ అంపైర్స్ కాల్‌పై అసంతృప్తి వ్యక్తం చేశాడు. 'జాక్ క్రాలే డీఆర్ఎస్‌ను ఓసారి గమనిస్తే బంతి వికెట్ల పైనుంచి వెళ్తున్నట్లు ఉంది. అంపైర్స్ కాల్ కాబట్టి అతడు పెవిలియన్‌కు చేరాడు. బంతి స్టంప్స్‌ను తాకినట్టే లేదు. మేం అయోమయానికి గురయ్యాం. దీనిపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. హాక్‌ఐ టెక్నాలజీ ఇంకా మెరుగైతే బాగుంటుందని నాకనిపించింది. అయితే దీని గురించి ఎవరినీ బ్లేమ్ చేయడం లేదు. మేం మూడుసార్లు అంపైర్స్ కాల్ వల్ల నష్టపోయాం. అంపైర్స్ కాల్ సరైందా? కాదా? అనేది పక్కన పెడితే మేం మాత్రం వికెట్లు కోల్పోయాం' అని బెన్ స్టోక్స్ అన్నాడు.



## వరల్డ్ టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్ రెండో మ్యాచ్‌లో ఇండియా విమెన్స్ గెలుపు



బుసాన్: వరల్డ్ టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్‌లో ఇండియా విమెన్స్ టీమ్ బోణీ చేసింది. ఆదివారం జరిగిన రెండో మ్యాచ్‌లో 3-2తో హంగేరీపై గెలిచింది. రెండు సింగిల్స్ ఆడిన మనిక బాత్రా 8-11, , 11-5, 12-10, 8-11, 11-4తో డోరా మదరాస్‌పై, 11-5, 14-12, 13-11తో పోటా జార్జినాపై గెలిచింది. కానీ తెలుగమ్మాయి ఆకుల శ్రీజ రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడింది. దీంతో ఇరుజట్ల స్కోరు 2-2తో సమం కాగా ఐదో సింగిల్స్‌లో ఐహిక ముఖర్జీ 7-11, 11-6, 11-7, 11-8తో బాలింట్ బెర్నాడెట్‌ను ఓడించి ఇండియాను గెలిపించింది. మెన్స్ టీమ్ 1-3తో పోలెండ్ చేతిలో ఓడింది.

## బుమ్రాకు రెస్ట్.. రాహుల్ ఫిట్..

### బలయ్యేది అతడేనా..?



భారత్-ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భాగంగా వైజాగ్, రాజ్‌కోట్‌లలో గెలిచిన టీమిండియా 2-1 ఆధిక్యంలో ఉంది. ఈనెల 23 నుంచి ఇరు జట్ల మధ్య రాంచీ వేదికగా నాలుగో టెస్టు జరగాల్సి ఉంది. అయితే నాలుగో టెస్టులో భారత జట్టులో పలు మార్పులు జరిగే అవకాశముంది. పేసు గుర్రం జస్ప్రిత్ బుమ్రాకు రాంచీ టెస్టులో విశ్రాంతినిచ్చే అవకాశాలుండగా తొడ కండరాల గాయంతో రెండు, మూడు టెస్టులకు విఫలమైన కెఎల్ రాహుల్ పూర్తి పిట్నెస్ సాధించి నాలుగో టెస్టులో ఆడేందుకు సిద్ధమవుతున్నాడని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. మరి రాహుల్ వస్తే వేటు పడేది ఎవరిపై..? అన్నది ఆసక్తికరంగా మారింది.

**రాహుల్ ఎంట్రీ..**

హైదరాబాద్ టెస్టులో సెంచరీకి సమీపంగా వచ్చిన రాహుల్.. ఆ మ్యాచ్‌లో గాయం కారణంగా వైజాగ్ టెస్టుకు దూరమయ్యాడు. రాజ్‌కోట్‌లో అతడు ఆడతాడని భావించినా పూర్తి ఫిట్నెస్ సాధించలేదని టీమ్ మేనేజ్‌మెంట్ అతడిని పక్కనబెట్టింది. కానీ గతవారమే అతడు 90 శాతం ఫిట్నెస్ సాధించాడని ప్రస్తుతం మ్యాచ్ ఆడే ఫిట్నెస్ సొంతం చేసుకున్నాడని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి.

మరోవైపు హైదరాబాద్‌లో భారత్‌పై గెలిచిన ఇంగ్లండ్‌కు నిర్జీవమైన వైజాగ్ పిచ్‌పై చుక్కలు చూపి సిరీస్‌లో టీమిండియాను పోటీలోకి తెచ్చాడు బుమ్రా.. ఈ సిరీస్‌లో అతడు ఇప్పటికే 17 వికెట్లు పడగొట్టి హయ్యస్ట్ వికెట్ టేకర్‌గా ఉన్నాడు. మూడో టెస్టులోనే బుమ్రాకు రెస్ట్ ఇస్తారని వార్తలు వచ్చినా టీమ్ మేనేజ్‌మెంట్ మాత్రం అతడిని ఆడించింది. అయితే వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా బుమ్రాకు రాంచీ టెస్టులో విశ్రాంతినిచ్చి పేసర్లకు అనుకూలంగా ఉండే ధర్మశాలలో ఆడించనున్నట్టు తెలుస్తున్నది. ఒకవేళ రోహిత్ సేన రాంచీలోనే ఇంగ్లండ్ పనిపడితే ధర్మశాలలో కూడా బుమ్రాను ఆడించకపోవచ్చు.



## బస్సును ఢీకొన్న ట్రక్కు..

### నలుగురు యువ క్రికెటర్లు మృతి


మహారాష్ట్ర: నంద్‌గావ్ తహసీల్‌లోని శింగనాపూర్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. క్రికెటర్లు ప్రయాణిస్తున్న మినీ బస్సును.. కాంక్రీట్ మిక్సర్ తీసుకెళ్తున్న ఓ ట్రక్కు ఢీకొంది.

ఈ ఘటనలో నలుగురు క్రికెటర్లు మృతి చెందగా, మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. వీరంతా స్థానికంగా యావత్మాల్‌లో నిర్వహిస్తున్న టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. గాయపడిన వారిని సమీపంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు తరలించారు. మృతి చెందిన వారిని అమరావతి నగరానికి చెందిన రీహరి రౌత్, జయూశ్ బహాలే, సుయాశ్ అంబర్టే, సందేశ్ పదార్ గా గుర్తించారు. ఈ ప్రమాదంలో మరో 15 మంది స్వల్ప గాయాలతో బయటపడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదానికి నిర్లక్ష్యమే కారణమని పోలీసులు ప్రాథమికంగా తేల్చారు.

## సినిమా

### 'ఆపరేషన్ వాలెంటైన్'

టాలీవుడ్ మెగా హీరో వరుణ్ తేజ్ నటిస్తున్న తాజా చిత్రం 'ఆపరేషన్ వాలెంటైన్'. శక్తిప్రతాప్ సింగ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మాజీ మిస్ యూనివర్స్ మానుషి చిల్లర్ కథనాయికగా నటిస్తుంది. ఈ మూవీని మార్చి 1న విడుదల చేయనున్నారు. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో వరుస ప్రమోషన్స్ చేస్తుంది చిత్రబృందం. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ స్ట్రైక్ (%ఖీఱతీర్ ద్ాతీఱసవ%)తో పాటు సాంగ్స్ విడుదల చేయగా ప్రేక్షకుల వద్ద నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి ఫైనల్ స్ట్రైక్ (ట్రైలర్) రేపు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇక ఈ ట్రైలర్‌ను తెలుగులో మెగా హీరో రామ్ చరణ్‌తో అలాగే హిందీలో సల్మాన్ ఖాన్ లాంచ్ చేయించనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. మంగళవారం ఉదయం ఈ చిత్ర ట్రైలర్ విడుదల కానుంది. వార్ బ్యాక్‌డ్రాప్‌లో ఉండగా.. పాకిస్తాన్‌లో ఉన్న టెర్రరిస్ట్‌లను అంతమొందించడానికి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ చేసే మిషనే ఆపరేషన్ వాలెంటైన్ అని తెలుస్తుంది. ఇక ఈ సినిమాలో మిర్ సర్వార్, నవదీప్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.




### 'యోధ'.. విమానం హైజాక్

ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కరణ్‌జోహర్ నిర్మిస్తున్న తాజా చిత్రం 'యోధ'. గతా ఏడాది షేర్షాతో హిట్ కొట్టిన బాలీవుడ్ నటుడు సిద్ధార్థ్ మల్హోత్రా ఈ సినిమాలో హీరోగా నటిస్తుండగా.. దిశా పటానీ, రాశి ఖన్నా కథనాయికలుగా నటిస్తున్నారు. సాగర్ అంబ్రే, పుష్కర్ ఓజా ఈ సినిమాను సంయుక్తంగా దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన పోస్టర్‌లు, గ్లింప్స్ సినిమాపై ఎక్కడలేని అంచనాలు క్రియేట్ చేశాయి. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ టీజర్ విడుదల చేశారు. ఇక ఈ టీజర్ గమనిస్తే.. టెర్రరిస్టులు విమానం హైజాక్ చేసినట్లు చూపించారు. అయితే ఈ హైజాక్‌లో చిక్కుకున్న ప్రజల ప్రాణాలను కాపాడే కమాండర్ ఆఫీసర్‌గా సిద్ధార్థ్ మల్హోత్రా కనిపించబోతుండగా.. రాశి ఖన్నా ప్రభుత్వ అధికారిణి పాత్రలో నటిస్తోంది. ఈ టీజర్‌లో సిద్ధార్థ్ మునుపెన్నడూ చూడని యాక్షన్ అవతార్‌లో కనిపిస్తున్నాడు. ఈ సినిమాను 15 మార్చి 2024న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను అమెజాన్ స్టూడీయోస్, ధర్మ ప్రొడక్షన్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

## శ్రీవారి సేవలో నటి శ్రీలీల

కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ప్రముఖ నటి శ్రీలీల దర్శించుకున్నారు. సోమవారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో శ్రీవారి సేవలో పాల్గొన్నారు. ఆలయం వద్దకు చేరుకున్న నటికి తితిదే అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. సంప్రదాయ లంగాఓనీలో స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండలంలో నటికి తితిదే అధికారులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం బయట నటిని చూసిన అభిమానులు ఫొటోలు, సెల్ఫీల కోసం ఎగబడ్డారు.





## విభిన్న కథాంశం ఒక పథకం ప్రకారం



వినోద్ విజయన్ ఫిలిమ్స్, విహారి సినిమా హౌజ్ బ్యానర్స్‌పై సాయిరామ్ శంకర్ , అశీమా నర్వాల్ , శృతీ సోధిలు హీరోహీరోయిన్లుగా ఎన్నో జాతీయ అంతర్జాతీయ అవార్డులు అందుకున్న వినోద్ విజయన్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఒక పథకం ప్రకారం'. వినోద్ విజయన్, గార్లపాటి రమేష్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రాన్ని మార్చి లో థియేటర్ విడుదల చేయనున్నట్లు ప్రకటించింది చిత్రబృందం.

ఈ సందర్భంగా నిర్మాత, దర్శకుడు వినోద్ విజయన్ మాట్లాడుతూ.. 'విభిన్నమైన కథాంశంతో ఈ సినిమా రూపొందింది. ఈ థ్రిల్లర్ సినిమాలో హీరో సాయిరామ్ శంకర్ విభిన్నమైన, పవర్ ఫుల్ అడ్వకేట్ పాత్రలో కనిపిస్తారు. సముద్రఖని పోలీస్ ఆఫీసర్ పాత్రలో అత్యద్భుతంగా నటించారు. గోపిసుందర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సినిమాకే హైలైట్ గా నిలుస్తుందన్నారు. రాహుల్ రాజ్ అద్భుతమైన రెండు పాటలు అందించగా, సిద్ శ్రీరాం ఆ పాటలకు ప్రాణం పోశారన్నారు. ఇప్పటికే టిప్స్ మ్యూజిక్ ద్వారా విడుదలై మొదటి పాట 'ఒసారిలా రా' మంచి రెస్పాన్స్ అందుకుందని, డి.ఓ.పి రాజీవ్ రవి, ఆర్ట్ డైరెక్టర్: సంతోష్ రామన్, సౌండ్: ఎస్ రాధా కృష్ణన్, మేకప్: పట్టణం రషీద్, పట్టణం షా, ఇలా ఐదుగురు నేషనల్ అవార్డు విన్నర్స్ ఈ చిత్రానికి టెక్నిషియన్స్ గా పనిచేశారన్నారు.

## జాన్వీ కపూర్ వద్దు బాబోయ్

రామ్ చరణ్ హీరోగా 'ఉప్పెన' ఫేం బుచ్చిబాబు సాన దర్శకత్వంలో ఆర్‌సీ 16 వర్కింగ్ టైటిల్‌తో ఓ చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కథా చర్చలు, మ్యూజిక్ సిటళట్టింగ్స్ పూర్తయ్యాయి. అయితే ఈ చిత్రంలో హీరోయిన్ ఎవరు? అని కొద్ది రోజులుగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే పలువురు హీరోయిన్ల పేరు బయటికొచ్చినా ఎక్కువ వినిపించిన పేరు మాత్రం అతిలోక సుందరి తనయ జాన్వీ కపూర్‌దే. రామ్‌చరణ్‌తో జాన్వీ జోడీ కట్టనుందనే వార్త చాలారోజులుగా హల్‌చల్ చేస్తోంది. ఇప్పుడు అదే నిజమైంది. 'ఆర్‌సీ16' చిత్రంలో రామ్‌చరణ్ సరసన హీరోయిన్ గా జాన్వీకపూర్ నటించనుంది. ఈ విషయాన్ని తన తండ్రి బోనీకపూర్ వెల్లడించారు. ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'త్వరలో జాన్వీకపూర్ చరణ్‌తో నటించనున్న చిత్రం త్వరలోనే ప్రారంభం కానుంది' అని స్వయంగా వెల్లడించారు. ప్రస్తుతం ఈ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. రామ్‌చరణ్ ప్రస్తుతం శంకర్ దర్శకత్వంలో 'గేమ్ ఛేంజర్' చిత్రంలో నటిస్తున్నారు. ఆ షూటింగ్ పూర్తయ్యాక 'ఆర్‌సీ16' ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఏప్రిల్ నుంచి ఈ చిత్రం సెట్స్ మీదకెళ్లనుందని టాక్ వినిపిస్తోంది. నేటివిటీ కథాంశంతో రూపొందనున్న ఈ చిత్రం తన కెరీర్‌లో అత్యుత్తమ చిత్రం కానుందని గతంలో చరణ్ తెలిపారు. ఇదొక అద్భుతమైన మట్టి చిత్రమని ఆయన వెల్లడించిన సంగతి తెలిసిందే! జాన్వీకపూర్ 'దేవర' చిత్రంలో టాలీవుడ్‌లో అడుగుపెడుతోంది. ఇది ఆమెకు తెలుగులో రెండో సినిమా కానుంది. అయితే జాన్వీ కపూర్ ఈ చిత్రంలో ఖరారైందని బోనీ కపూర్ వెల్లడించినప్పటి నుంచి రకరకాల కామెంట్లు వినిపిస్తున్నాయి. జాన్వీని హీరోయిన్ గా తీసుకోవడం పట్ల అభిమానులు నిరాశలో ఉన్నారు. ఆమె గ్లామర్ పాత్రలకు తప్ప నెటివిటీ కథలకు సూట్ కాదని కామెంట్లు చేస్తున్నారు. మరో నెటిజన్ అయితే 'ఆమెను ఎందుకు తీసుకున్నావ్ అన్నా.. ఒక్క హిట్ కూడా లేదు.. మార్చేసెయ్.. జాన్వీ కపూర్ వద్దు బాబోయ్' అని కామెంట్స్ చేశారు.





## యరో హారర్ మూవీ నెం.13' చిత్రం

కాలింగ్ బెల్', 'రాక్షసి' వంటి హారర్ థ్రిల్లర్స్‌తో ప్రేక్షకుల్ని ఆకట్టుకుని తనకంటూ ఓ ప్రత్యేకమైన బ్రాండ్‌ని ఏర్పరుచుకున్న దర్శకుడు పన్నా రాయల్'ఇంటి నెం.13' చిత్రంతో మరోసారి ప్రేక్షకుల్ని భయపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. డిఫరెంట్ మిస్టీరియస్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా మార్చి 1న రిలీజ్ అవుతోండగా ఈ చిత్రంతో పన్నా రాయల్ హ్యాట్రిక్ కొడతారని చిత్ర యూనిట్ కాన్ఫిడెంట్‌గా చెబుతోంది. రీగల్ ఫిలిం ప్రొడక్షన్స్ పతాకంపై డా. బర్కతుల్లా సమర్పణలో హేసన్ పాషా చిత్రాన్ని నిర్మించారు. ఇటీవల విడుదలైన ఈ సినిమా ఫస్ట్ లుక్‌కి మంచి స్పందన వచ్చింది. డిఫరెంట్‌గా ఉన్న టైటిల్.. అంతే డిఫరెంట్‌గా ఉన్న ఫస్ట్‌లుక్ ఆడియన్స్‌లో సినిమాపై క్యూరియాసిటీని క్రియేట్ చేస్తోంది. మార్చి 1న రిలీజ్ అవుతున్న నేపథ్యంలో 'ఇంటి నెం.13' రిలీజ్ పోస్టర్‌ను విడుదల చేసింది చిత్ర యూనిట్. ఈ సినిమాకి సంబంధించిన విశేషాలను దర్శకుడు పన్నారాయల్ వివరిస్తూ 'ఇప్పటివరకు తెలుగు ఆడియన్స్ ఎన్నో హారర్ సినిమాలు చూశారు. నవీద్‌బాబు, శివాంగి మెహ్రా, ఇర్ఫాన్, నికీషా, ఆనంద్‌రాజ్ (ంనిజీనిట ఖీజీతీ), తనికెళ్ళ భరణి, పృథ్వీరాజ్, నెల్లూరు సుదర్శన్, శివన్నారాయణ, సత్యకృష్ణ, విజయ రంగరాజు, రవివర్మ, దేవియాని తదితరులు ముఖ్యపాత్రలు పోషించిన ఈ సినిమాకు సంగీతం: వినోద్ యాజమాన్య, సినిమాటోగ్రఫీ: పి.ఎస్.మణికర్ణన్, ఎడిటింగ్: సాయినాథ్ బద్వేల్, కొరియోగ్రఫీ: కె.శ్రీనివాస్, మాటలు: వెంకట్ బాలగోని, పన్నా రాయల్, పాటలు: రాంబాబు గోశాల, నిర్మాత: హేసన్ పాషా, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: పన్నా రాయల్.

# వంకర మార్గంలో కంకర

- మైనింగ్ శాఖ కనుసన్నల్లోనే..
- మైనింగ్ శాఖలో షాడోలు




**ఖమ్మం జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి) :** ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న కంకర.. మిల్లుల నుంచి నిబంధనలకు తూట్లు పొడిచి వంకర మార్గంలో తరలివెళుతున్నది. ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న కంకర క్వారీల్లో ఇష్టా రాజ్యంగా తవ్వడమే కాకుండా పెద్ద మొత్తంలో రాళ్లు, కంకర తరలించి సొమ్ము చేసుకున్నారు. గనుల శాఖ ఈటీఎస్ (ఎలక్ట్రానిక్ టోటల్ సిస్టమ్ సర్వే) ద్వారా జరిపిన సర్వేలో నిబంధనల ఉల్లంఘన జరిగిన విషయం తేటతెల్లమైంది. దాన్ని గోప్యంగా ఉంచినట్లు సమాచారం. మరికొన్నింటిని సర్వే చేయకుండా కాలయాపన చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఈటీఎస్ సర్వేలో ఉల్లంఘనలు జరిగినట్లు నిర్ధారణ అయిన తర్వాత రాష్ట్ర గనులశాఖ ఆదేశాల మేరకు నిర్వాహకులకు జరిమానా విధించినప్పటికీ జరిమానాను సవాల్ చేస్తూ కొందరు మైనింగ్ శాఖ వద్దకు వెళ్లి వినతి పత్రాలు సమర్పిస్తుంటే, మరి కొందరు మంత్రులకు కప్పం కట్టి వాటిని మాఫీ చేయింకునే పనిలో ఉన్నట్లు సమాచారం. క్వారీలను ఆనుకొని ఉన్న గ్రామాలకు చెందిన అనేక మంది ప్రజలతో పాటు పలు గ్రామాల రైతులు క్వారీలతో తీవ్రంగా పంటలు నష్టపోతున్న ఫిర్యాదులున్నాయి. గనుల శాఖ అధికారులు కొన్ని క్వారీల్లో రీసర్వే నిర్వహించాల్సిన అంశాన్ని తొక్కిపట్టినట్లు తెలుస్తుంది. క్వారీలో ఇష్టారాజ్యంగా జరిగిన తవ్వకాలపై పెనాల్టీ విధించినప్పటికీ వాటిని కట్టకుండా కొంతమంది మైనింగ్ అధికారుల సహకారంతో కంకర క్వారీల నిర్వాహకులు అడుగడుగున నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు.

ఈ మధ్య కాలంలో ఓ మంత్రిని కలిసిన మొగలి క్వారీల జరిమానా నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరినట్లుగా తెలుస్తోంది. పెనాల్టీల రద్దు విషయంలో ఎన్నిసార్లు విన్నవించినా గత ప్రభుత్వం తోసిపుచ్చింది. కొత్తగా ఏర్పడ్డ ప్రభుత్వానికి క్వారీల యజమానులు దరఖాస్తు చేసుకుని పైరవీలు చేస్తున్నట్లు సమాచారం. క్వారీల నుంచి వెలికితీసిన కంకర, బండరాళ్లను ప్రభుత్వ పనులకే వినియోగించామనే సాకుతో పెనాల్టీని చెల్లించకుండా జాప్యం చేస్తున్నారు. ప్రభుత్వానికి రాయల్టీని మాత్రం చెల్లించడం లేదు. దాంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతున్నది. స్టోన్ క్రషింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి, యంత్రాలతో పాటు, అనేక ఇతర అంశాలను జాగ్రత్తగా పరిశీలించాల్సిన బాధ్యత మైనింగ్ శాఖ అధికారులకు ఉంది. ఉమ్మడి జిల్లాలోని ఇరు అధికారులు ఈ విషయాన్ని మరిచినట్లు తెలుస్తోంది.

సైట్ ఎంపిక విషయంలో ప్రాజెక్ట్ సైట్లో స్టోన్ క్రషింగ్ యూనిట్‌ను గుర్తించేటప్పుడు, చుట్టుపక్కల పర్యావరణానికి ఆటంకాలు ఏర్పడకుండా ఉండేందుకు దాని లేఅవుట్‌ను పరిగణనలోకి తీసుకోవాలి. ఈ సైట్ పర్యావరణ సున్నితమైన ప్రాంతం, చిత్తడి నేలలు వంటి దాని నిర్దేశిత బఫర్ జోన్లో ఉండకూడదు. నిటారుగా ఉండే వాలులు, లోతట్టు వరదలు, కొండచరియలు విరిగిపడం, తుఫాన్లు, ఉప్పెనలు వంటి సహజ ప్రమాదాల వల్ల ప్రభావితమయ్యే ప్రాంతాల్లో దుమ్ము, వాయు ఉద్గారాలు వాహనాల పరికరాలు, ఎగ్జాస్ట్ ఆపరేషన్ నుండి వాయు ఉద్గారాలు, పర్యావరణ పరిరక్షణ (గాలి ప్రమాణాలు) నిబంధనలు 1998కి అనుగుణంగా ప్లాంట్ నుండి వాయు ఉద్గారాలను తగ్గించడం వంటి అవసరమైన తగ్గింపు చర్యలు శబ్ద కాలుష్యం స్టోన్ క్రషింగ్ ప్లాంట్ నుండి వచ్చే శబ్దం క్రషింగ్లో మెకానికల్ పరికరాలు, ఎలక్ట్రిక్ మోటార్లను ఉపయోగించడం వల్ల పుడుతుంది. యూనిట్ నుండి విడుదలయ్యే శబ్దం అనుమతించదగిన పరిమితుల్లో ఉండేలా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి.

మురుగునీరు ప్రసరణ సైట్లో ఉత్పత్తి చేయబడిన వ్యర్థ జలాలు గృహ, పారిశ్రామిక వనరుల నుండి ఉత్పన్నమవుతాయి. పారిశ్రామిక వ్యర్థజలాల్లో స్టోన్ క్రషర్లను శుభ్రపరచడం, కడిగే సముదాయాలు, ధూళిని తగ్గించడం, ప్రవహించడం కోసం నీటిని చిలకరించడం వంటి వ్యర్థాలు ఉంటాయి. ఘన వ్యర్థాలు ఎక్కువగా ఉత్పత్తి అవుతున్నాయి. ఘన వ్యర్థాలు అనేది యూనిట్ ద్వారా ఉత్పత్తి చేయబడిన గృహ వ్యర్థాలు అలాగే నేల, ఉపయోగించలేని ముడి పదార్థాలు వంటి ఇతర పదార్థాలు, క్రషింగ్ పరికరాలు, వాహనాల నుండి వేస్ట్ ఆయిల్, హైడ్రోకార్బన్, చమురు చిందటం సైట్లో ఇంధనాన్ని ప్రతిపాదించినప్పుడు తప్పనిసరిగా ప్రత్యేక ప్లాట్ఫారమ్/బే అందించాలి. ఇంధనం నింపే బే గాని, నిల్వ ట్యాంకుల వద్ద చమురు చిందటం నివారించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి కాని అవి ఎక్కడ కానరావడం లేదు.

జియాలజీ, మైన్స్ యూనిట్ నుండి మైనింగ్ లీజు తో పాటుగా రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి నుండి సమ్మతి సర్టిఫికేట్ ల రెవెన్యూ శాఖ నుండి ఖస్రా, నాజ్లీ నక్ష కాపీ ప్రాజెక్ట్ రిపోర్ట్ అధీకృత, ఎంపానెల్డ్ కన్సల్టెంట్స్ బోర్డ్ ద్వారా ఆమోదించబడి ఉండాలి. ఉమ్మడి జిల్లా పూర్తి స్థాయి డాక్యుమెంటేషన్ లేని క్రషర్లే ఎక్కువగా నడుస్తున్నాయి.

ఎస్పీసీబీ నుండి సమ్మతి సర్టిఫికేట్ అనేక క్వారీలకు లేనట్లుగా తెలుస్తుంది.స్టోన్ క్రషింగ్ ఇప్పుడు రెడ్ కేటగిరీ నుండి ఆరెంజ్ కేటగిరీ కింద డివైడ్ చేయబడింది. యూనిట్‌కు సంబంధిత ఎస్పీసీబీ గాని, పొల్యూషన్ కంట్రోల్ కమిటీ నుండి పొల్యూషన్ ఎన్ఓసీ సర్టిఫికేట్ అవసరం. సమ్మతి యొక్క రెండు దశలకు ఎన్ఓసీ, అంటే ఏర్పాటు చేయడానికి సమ్మతి లేదా సీటీ, ఆపరేట్ చేయడానికి సమ్మతి లేదా సీటీఓ యూనిట్ ను ప్రారంభించే ముందు పొందాల్సి ఉంటుంది.

పర్యావరణ క్లియరెన్స్ లేకుండానే కంకర క్వారీలు కొనసాగుతున్నాయి. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, ఒక ఆర్డర్లో సంబంధిత అధికారుల నుండి సరైన నో-అబ్జెక్షన్ సర్టిఫికేట్ పొందకపోతే మరియు కాంపిటెన్షియల్ అథారిటీ నుండి ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ (ఇసి) కలిగి ఉంటే తప్ప ఎటువంటి స్టోన్ క్రషర్లను నిర్వహించడానికి అనుమతించరాదని ఆదేశించింది. ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ కోసం అవసరమైన పత్రాలు దాదాపుగా ఏ క్వారీ వారి వద్ద కూడా లేనట్లు తెలుస్తుంది.

స్టోన్ క్రషర్/స్క్రీనింగ్ ప్లాంట్, స్టోరేజ్ లైసెన్స్ ద్వారా అదనపు లైసెన్సులు అవసరం ఉంటుంది. జీఎస్టీ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ తో పాటుగా జిల్లా పరిపాలన నుండి క్యారెక్టర్ సర్టిఫికేట్ కావాలి. మైనింగ్ లీజు. వ్యర్థ పదార్థాల పారవేయడం లేదా టీఎస్డీఎఫ్ సభ్యత్వం వర్తిస్తాయి. నాన్ ఫారెస్ట్ ల్యాండ్ సర్టిఫికేట్ ఫారెస్ట్ సవరణ రూల్స్, 2004లోని క్లాజ్ 6 ప్రకారం, చట్టంలోని సెక్షన్ 2 ప్రకారం ఏదైనా అటవీ భూమిని అటవీయేతర ప్రయోజనాల కోసం (స్టోన్ క్రషింగ్) ఉపయోగించాలని కోరుకునే స్టోన్ క్రషింగ్ యూనిట్లు సంబంధిత ప్రభుత్వ నోడల్ అధికారికి ప్రతిపాదన చేయాల్సి ఉంటుంది. రాష్ట్రానికి చెందిన, సంబంధిత అటవీ సంరక్షణాధికారి, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్, ప్రాంతీయ కార్యాలయం అలాగే ఎంఓఈఎఫ్ దరఖాస్తుదారుడు స్టోన్ క్రషర్ల ను ఏర్పాటు చేయడానికి అటవీ మరియు పర్యావరణ శాఖ నుండి నాన్- ఫారెస్ట్ ల్యాండ్ సర్టిఫికేట్ పొందవలసి ఉంటుంది. ఈ ఎన్ఓసీ కోసం అవసరమైన పత్రం కూడా ఉంటుంది. కాని ఎక్కడ కూడా ఈ నిబంధనలు పాటించబడటం లేదు.

పేదోడు కంకర క్వారీ కొనసాగించాలంటే అన్ని రకాల అడ్డంకులు సృష్టించి క్వారీ వ్యాపారం చేయలేను అనే విధంగా అధికారుల తీరు ఉంటుంది. వారు వద్దను కుంటే నిబంధనలకు తూట్లు పొడిచి నడిపే క్వారీల యజమానులకు కట్ట బెడుతున్నారు. షాడోల లాగా వ్యవహరిస్తూ అందిన కాడికి దోచుకుంటూ .. క్వారీల నిర్వాహకులకు దోచి పెడుతున్నారు. ఈ నిబంధనల పై సమగ్ర విచారణ జరిగితే క్వారీల నిర్వాహకులు, అధికారులు కటకటల పాలవ్వడం ఖాయం.

## ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలకు తీవ్ర అన్యాయం

- రోస్టర్ పాయింట్లు రద్దు చేయడంతో తీవ్ర నష్టం
- ఆడబిడ్డల ఉద్యోగాలకు తెలంగాణలో భద్రత లేకుండాపోయింది
- తక్షణమే జీవో 3ను వెనక్కి తీసుకోవాలి
- సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గేకు ఎమ్మెల్సీ కవిత లేఖ



**హైదరాబాద్, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** ఇందిరమ్మ రాజ్యం పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇంటి ఆడబిడ్డలకు తీరని అన్యాయం చేస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. ఉద్యోగావకాశాల్లో మహిళల హక్కులను హరించేలా రోస్టర్ పాయింట్లు లేని హారిజాంటల్ రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణమని మండిపడ్డారు. తెలంగాణలో ఆడబిడ్డలకే కాకుండా వికలాంగుల ఉద్యోగాలకు భద్రత లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. నియామకాల్లో ఆడబిడ్డలకు అన్యాయం జరిగే జీవో 3ను వెంటనే ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేశారు. జీవో 3ను వెనక్కి తీసుకునేలా సీఎం రేవంత్ రెడ్డిని ఆదేశించాలంటూ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సోమవారం ఎమ్మెల్సీ కవిత లేఖ రాశారు. ఈ సందర్భంగా తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటి వరకు మహిళలకు రోస్టర్ పాయింట్లతో కూడిన హారిజాంటల్ రిజర్వేషన్లు అమలవుతున్నాయని, మహిళలకు హారిజాంటల్ రిజర్వేషన్ ఇస్తూనే వర్టికల్ రిజర్వేషన్లతో సమానంగా అమలు చేయాలంటే రోస్టర్ పాయింట్లను పెట్టాలనే ప్రతిపాదన 1996లో తెరమీదికి వచ్చిందని పేర్కొన్నారు. దాంతో జీవో 41, 56లను ప్రభుత్వం జారీ చేసిందని గుర్తు చేశారు. 100 ఉద్యోగాల ఉంటే 33 ఉద్యోగాలు కచ్చితంగా మహిళలకు వస్తాయని, అదనంగా మరన్ని ఉద్యోగాలూ వచ్చే ఆస్కారం ఉండేదని వివరించారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం హారిజాంటర్ రిజర్వేషన్లు అమలు చేస్తూనే రోస్టర్ పాయింట్లు ఎత్తివేయడానికి జీవో 3ని తీసుకొచ్చిందని తెలిపారు. రోస్టర్ పాయింట్లు రద్దు చేయడం వల్ల 100 ఉద్యోగాల్లో మహిళలకు 33 ఉద్యోగాలు ఇవ్వాలన్న నిబంధనకు భంగం కలుగుతుందని, 33 కంటే తక్కువ ఉద్యోగాలు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకే తీవ్రంగా నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం 16 ఉద్యోగాలు ఉంటేనే ఒక ఎస్సీ మహిళకు ఉద్యోగం వచ్చే అవకాశం ఉంటుందని ఉదాహరించారు. మహిళలకు రావాల్సిన ఉద్యోగాలు పురుషులకు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. ఇది రిజర్వేషన్ల స్ఫూర్తికి భంగం కలిగిస్తుందని, రిజర్వేషన్ల స్ఫూర్తిని తెలంగాణ ప్రభుత్వం తుంగలో తొక్కే నిర్ణయం తీసుకోవడం దారుణమన్నారు.

## అధికారులపై మేయర్, కార్పొరేటర్ల ఆగ్రహం

- పలువురు అధికారులు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారు
- వాడిగావేడిగా జిహెచ్ఎంసి సాధారణ సమావేశం
- రెగ్యులర్ అడ్వర్టైజ్మెంట్లపై నివేదిక ఇవ్వాలని ఆదేశాలు



**హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 19(జనంసాక్షి) :** జిహెచ్ఎంసిలో డిప్యూటేషన్ పై పని చేస్తున్న పలువురు అధికారులు బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారని వారిని తిరిగి పంపించాలని పలువురు కార్పొరేటర్లు కోరారు. అక్రమ మార్గంలో వెళ్లే అధికారులు ఉండరాదని, బాధ్యతగా విధులు నిర్వహించని అధికారులను సరెండర్ చేయాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కమీషనర్ కు సూచించారు. హైదరాబాద్ మహానగర పాలక సంస్థ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన సోమవారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, కార్పొరేటర్లు, జిహెచ్ఎంసి అధికారులు హాజరయ్యారు. మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ... హైదరాబాద్ మహానగర పాలక సంస్థ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఎన్నో అవార్డులు, ర్యాంకులు అందుకుందని తెలిపారు. క్లీన్ సిటీగా తొమ్మిదవ స్థానంలో హైదరాబాద్ నిలిచిందని పేర్కొన్నారు. ఎస్టిపిలు అన్ని పూర్తయితే దేశంలోనే మొదటి స్థానంలో నిలుస్తుందన్నారు. హరితహారంతో నగరంలో పచ్చదనం పెంచామని,సిగ్నల్ ఫ్రీ నగరంగా మార్చడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.వర్షాకాలంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎస్ఎన్‌డిపి కార్యక్రమాలు చేపట్టామన్నారు.గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం నగర అభివృద్ధికి సహకారం అందించాలని మేయర్ ప్రభుత్వాన్ని కోరింది. నూతన ప్రభుత్వానికి మేయర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జరిగిన క్వశ్చన్ అవర్లో జిహెచ్ఎంసిలో ఎంతమంది ఉద్యోగులు ఔట్ సోర్సింగ్, డిప్యూటేషన్ పై వచ్చిన ఉద్యోగులు వివరాలు తెలపాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్ కోరగా అడ్మిన్ అడిషనల్ కమిషనర్ సరోజ సమాధానం చెప్పగా చివరగా కమిషనర్ రోనాల్డ్ రోస్ సమాధానం ఇచ్చారు. నియమ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఉద్యోగులను తొలగించడం జరుగుతున్నదన్నారు. నగరంలోని పలు ఏరియాలలో వీధి దీపాలు వెలగడం లేదని, కొన్నిచోట్ల 24 గంటలు వెలుగుతున్నాయని, లైట్స్ పెట్టిన వెంటనే పోతున్నాయని సభ్యులు సభ దృష్టికి తీసుకురాగా ఆయా ప్రాంతంలో సమస్యల పరిష్కారానికి సంబంధిత కార్పొరేటర్ తో కలిసి పిన్ పాయింట్ ప్రోగ్రామ్ పెట్టి పరిష్కరిస్తామని కమిషనర్ తెలిపారు. అన్ని డివిజన్లలో రంజాన్, మహాశివరాత్రి పండుగ సందర్భంగా ప్రజలకు ఇబ్బంది లేకుండా కొత్త వీధి లైట్ల ఫిట్టింగ్ ఏర్పాటు చేస్తామని కమిషనర్ తెలిపారు. అడ్వర్టైజ్ మెంట్ పాలసీ హోర్డింగ్స్, ప్రకటనలతో కార్పొరేషన్ కు రావాల్సిన ఆదాయం రావడం లేదని, పక్కదారి పడుతున్నదని, ఇల్లీగల్ హోర్డింగ్స్ పై ఎంక్వైరీ చేసి చర్యలు తీసుకోవాలని పలువురు కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మేయర్ ను కోరగా, అన్ని పార్టీలతో కలిసి ఒక కమిటీని ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మేయర్ తెలిపారు. రెగ్యులర్ అడ్వర్టైజ్మెంట్ సంబంధించిన ఒక ఎంక్వయిరీ అధికారిని నియమించి విచారణ చేసిన నివేదిక ను అందజేయాలని కమిషనర్ ను ఆదేశించారు.

### వాయిదా పడ్డ సాధారణ సమావేశం

ముఖ్యమంత్రి వద్ద అత్యవసర సమావేశం ఉన్నందున అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు కావలసి ఉన్నందున భోజన విరామం అనంతరం మధ్యాహ్నం నుండి జరగాల్సిన సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు మేయర్ ప్రకటించారు. ఫిబ్రవరి 20న ఉదయం 10:30 నుండి సమావేశం పూర్తిస్థాయిలో కొనసాగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్, ఎమ్మెల్సీ లు ఎం ఎస్ ప్రభాకర్, సురభి వాణిదేవి, బల్మూరి వెంకట్, మహమ్మద్ మిరాజ్ బేగ్, చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫేకర్ అలీ, నాంపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ మాజీద్ హుస్సేన్, కార్పొరేటర్లు, జోనల్ కమిషనర్లు, ఆయా విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మేడారం జాతరకు రూ.110 కోట్లు మంజూరు చేశాం

- రాష్ట్ర రెవెన్యూ, పౌర సమాచార సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- తల్లులకు బంగారం సమర్పించిన మంత్రులు పొంగులేటి, సీతక్క




**తాడ్వాయి/మేడారం, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** మేడారం జాతరకు రూ.110 కోట్లు మంజూరు చేశామని రాష్ట్ర రెవెన్యూ, పౌర సమాచార సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. హెలిప్యాడ్ ద్వారా మేడారం చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, పౌర సమాచార సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్వాగతం పలికారు. అనంతరం తల్లులకు మంత్రులు తులాభారంలో కూర్చొని ఎత్తు బంగారం సమర్పించారు. శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొని మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జాతర ఏర్పాట్ల గురించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రెండు సంవత్సరాల కొకసారి జరిగే సమ్మక్క సారలమ్మ జాతర అద్భుతంగా జరుగుతోందని తెలిపారు. 70 రోజుల క్రితం మార్పు కోసం ప్రజల దీవెన తో సమ్మక్క,సారక్క తల్లుల దీవెనలతో తెలంగాణాలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో స్థానిక శాసనసభ్యులు సీతక్క ఆధ్వర్యంలో కానీ వినీ ఎరుగని రీతిలో జాతర జరుగుతున్నదని తెలిపారు. ఇప్పటి వరకు దాదాపు 50 లక్షల మంది భక్తులు అమ్మవార్లను దర్శనం చేసుకున్నారని, ఒక పక్క అసెంబ్లీ నడుస్తున్న భక్తుల సౌకర్యం కోసం సీతక్క నిత్యం జాతర పనులను పర్యవేక్షిస్తూ మంత్రి సీతక్క అన్ని ఏర్పాట్లు చేశారని తెలిపారు. గత ప్రభుత్వం మేడారం జాతరకు 75 కోట్లు ఖర్చుపెడితే ఈ ప్రభుత్వం నష్టాలలో ఉన్నా 110 కోట్లు మంజూరు చేసిందన్నారు. ఈనెల 21 నుండి 26 వరకు ఘనంగా జాతరను నిర్వహిస్తున్నామన్నారు. ఇంకా 2 కోట్ల మంది భక్తులు జాతరకు తరలి రానున్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్నీ ఏర్పాట్లు చేసిందని, గత ప్రభుత్వంలో 3వేల బస్సులు నడిపితే ఈ ప్రభుత్వంలో 6వేల ఆర్టీసీ బస్సులు జాతరకు నడుపుతున్నామని తెలిపారు. పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపి 4వేల మంది పారిశుద్ధ్య కార్మికులను నియమించామని, గత మేడారం జాతరపై అనుభవం ఉన్న ఐదుగురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించామని, జాతరకు అనుసంధానం అయ్యే సుమారు 270 కిలో మీటర్ల రోడ్లు నూతనంగా నిర్మించామని తెలిపారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు రెండు నెలల నుండి నిరంతరం వీధులలో ఉండి జాతర ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులు, వీఐపీ లు అధికారులకు పోలీసులకు సహకరించాలని కోరారు. 1996 సంవత్సరం లోనే రాష్ట్ర పండుగ గా గుర్తింపు లభించిందని, కేంద్ర ప్రభుత్వం కుడా గుర్తించాల్సి ఉందని తెలిపారు. జాతర పూర్తయిన తర్వాత ఖర్చులన్నీ ప్రజల ముందు పెడతామని, మిగిలిన డబ్బులతో మేడారం జాతరకు శాశ్వత ఏర్పాట్లు చేస్తామని తెలిపారు.

## ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులు బాధ్యతగా పనిచేయాలి

- ఆర్ఎంపి పిఎంపి వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 19 (జనంసాక్షి):** తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రభుత్వ సూచనల మేరకు ఆర్ఎంపి పిఎంపి వైద్యులు బాధ్యతగా పనిచేయాలని, ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉక్కుల అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు ఆర్ఎంపి పిఎంపి వైద్యులు బాధ్యతగా పనిచేయాలని, అత్యవసర సమయాల్లో ప్రధమ చికిత్స అందించేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డా,పీటర్, మంచాల మండల అధ్యక్షుడు డా. జాంగీర్, యాచారం మండల అధ్యక్షులు డా. మంద మహేందర్ ప్రధాన కార్యదర్శి డా.సామ నిరంజన్, తుర్క యాంజల్ అధ్యక్షుడు డా,సి. రామకృష్ణ, డా,మోహన్ చారి, ఇబ్రహీంపట్నం మండల ఉపాధ్యక్షుడు డా,ఖాజా ఖాన్, డా,యూనిస్, హయత్‌నగర్ మండల అధ్యక్షుడు డా,విప్ప.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## చివరి ఎకరాకూ నీరందిస్తాం

- సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ప్రాజెక్టుల అభివృద్ధికి కృషి
- స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** రాబోయే వేసవి కాలనీ దృష్టిలో పెట్టుకుని నీటి ఎద్దడి రాకుండా జాగ్రత్తలు వహించాలని స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సోమవారం రూ.65 కోట్ల 39 లక్షల అంచనా బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారు. మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న అధ్యక్షతన తాండూరు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన బడ్జెట్ సమావేశంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు కలవకుండా అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు రాబోయే వేసవికాలం అనే దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి రాకుండా జాగ్రత్తలు వహించాల న్నారు అదేవిధంగా పార్టీలకతీతంగా మున్సిపల్ పరిధిలోని 36 వార్డులలో అభివృద్ధి కోసం అత్యవసర నిధులు 50 లక్షలు అభివృద్ధికి కేటాయిస్తామన్నారు 36 మంది వార్డు కౌన్సిలర్లు పార్టీలకు అతీతంగా ప్రజలకు అనుగుణంగా అభివృద్ధికి సహకరించాలన్నారు. కోట్పల్లి జింటుపల్లి ప్రాజెక్టుల విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి అధిక నిధులు మంజూరు చేస్తామని అధిక నిధులు తీసుకొస్తామని ప్రాజెక్టుల కింద ఉన్న ఆఖరి రైతు పొలం వరకు నీరు అందజేయడమే ముఖ్య లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ విక్రమ్ సింహారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పట్లోళ్ల దీపా నర్సింలు. మాజీ వైస్ చైర్ పర్సన్ లు పట్లోళ్ల రత్నమాల నర్సింలు. సాజిద్ అలీ. ఆసిఫ్, ఫ్లోర్ లీడర్లు మధుబాల, అంతారం లలిత, సోమశేఖర్. కౌన్సిలర్లు నీరజాబాల్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్. అబ్దుల్ రజాక్, బోయరవి, వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.

## ఫిట్ లేని బస్సులతో భాష్యం బ్లూమ్స్ స్కూల్ పిల్లలకు నరకయాతన

- పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి : ఏఐవైఎఫ్



**కాప్రా, ఫిబ్రవరి 19 (జనంసాక్షి) :** ఫిట్ నెస్ లేని బస్సులను నడుపుతూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న భాష్యం పాఠశాలపై ఆర్టీఏ అధికారులు చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ డిమాండ్ చేశారు. కాప్రా మండలం, సాకేత్ లో గల భాష్యం బ్లూమ్స్ పాఠశాలకు చెందిన బస్సు ఫిట్ నెస్ లేని కారణంగా రోడ్డు మధ్యలో ఆగిపోయింది, దీని కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొన్నారని ఆందో ళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్న కార్పొరేట్ పాఠశాలలు విద్యార్థులకు మౌలిక సదుపాయాలను కల్పించడంలో పూర్తిగా విఫలం చెందారని ధ్వజమెత్తారు. ఫీజులతో పాటు విద్యార్థుల బాధ్యత ను సైతం పాఠశాలల యాజమాన్యాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా అనేక పాఠశాలల బస్సులు తరచూ రోడ్డు ప్రమాదా లకు గురి అవుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. తక్షణమే ఆర్టీఏ అధికారులు స్పందించి పాఠశాలల బస్సులను తనికీ చేయాలని, ఫిట్ నెస్ లేని బస్సులను సీజ్ చేయాలని డిమాండ్ చేసారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105